THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Fifth Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 4th February, 1976

The House met at Half-Past Eight of the Clock

(Mr Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### WATER-REGULATION DIVISIONS IN RIGHT CANAL OF NAGARJUNASAGAR

61—

*6654 Q.—Sri D Krishna Reddy (Narsaraopet) .—Will the Chief Minister be pleased to state.

(a) the number of water-regulation divisions in the right canal of Nagarjunasagar;

(b) whether it is a fact that a decision has been taken to wind up some of those water regulation divisions, and

(c) if so, the reasons there for ?

The Minister for Medium Irrigation (Sri V Krishnamurthy Naidu)·—(a) 5 (five) upto 31-3-1975. 4 (four) from 1-4-1975.

(b) Out of 5 Divisions, 4 Divisions are being continued for Water Regulation Works (Maintenance) and the 5th division has been converted into a Construction Division and opened at Vinukonda under Nagarjunasagar Canals Circle, Karempudi.

(c) As is seen from Answer (b) above, there is no suppression of the 5th Division, but only converted into construction division. Four Divisions are adequate for Water Regulation considering the Irrigation potential so far created

---

* An asterisk before the name indicates Confirmation by the member.

Construction of Vamsadhara Project in Srikakulam Dist

62—

* 6217 (B) Q.—Sri Kothapalli Narsiah (Palakonda).—Will the Chief Minister be pleased to state

(a) Whether it is a fact that Vamsadhara Project in Srikakulam is now under construc ion and its water is to be supplied only to Palasa,

(b) Whether this water supply will be extended to the adjacent Taluks of Sompeta and Ichapuram, where there is need and possibility for such supply, and

c) If not, whether the Government will consider the same at least now?

Sri V Krishnamurthy aidu —(a) Yes Sir The construction of Vamsadhara Project Stage-1 is in progress, The sanctioned project report contemplates supplying water to the lands covered Pathapatnam, Narasannapeta and Tekkali taluks only, i. e. upto Palasa and a part of Srikakulam taluk also, to an extent of 1,48,228 acres.

(b) It is not possible to supply water to the adjacent taluks of Sompeta, Ichapuram in Stage-I with the available yield

(c) The proposals of extending the left main canal upto Ichapuram through the deep cuts to irrigate 15000 acres more was examined But the alignment was given up in view of the deep cuts, long length and heavy cost

శ్రీ పి. శ్రీరామమూర్తి (నాగరికటకం) :—అధ్యక్షా, ప్రస్తుతానికి పలాస వరకు వెడుతుందని సెలవిచ్చారు. కాని స్కీము 77 లో పూర్తి చేస్తామన్న వాగ్దానం ప్రకారం ఆ స్కీములో టెక్కలి, యిచ్ఛాపురం వరకు చేస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:—స్కీము 1977 లో పూర్తి చేస్తామని చెప్పలేదు. 1977లో నీరు వదిలిపెడుతాము A part of the proposed ayacut will be irrigated.

*శ్రీ వి. హెచ్ పరశురామనాయుడు (పార్వతీపురం) :—అధ్యక్షా, అప్టు పలాస అంటే whether it is inclusive of Palasa or exclusive of Palasa?

Sri V. Krishnamurthy Naidu ;—Palasa is part of Tekkali Taluk and Tekkali Taluk is included. Upto that end, it is commanded, పలాస బోర్డరు వరకు వస్తుంది,

Payment of Bills for the Works executed at Nagarjunasagar Project

63—

*7036-Q—Sri Nallapareddi Sreenivasul Reddi (Gudur) :-Will the Chief Minister be pleased to state:

(a Whether the contractors of some works in Nagarjunasagar canals and project have claimed payment of bills for the works executed at the oral instructions of the departmental officers or Engineers at the time of President's rule in Andhra Pradesh;

(b) If so, how much amount is claimed;

(c) The name of person who has given oral instructions to contractors to proceed with the works during the President's rule, and

(d) The decision taken by the Government in this regard?

Sri V. Krishnamurthy Naidu;— (a) No Sir.

(b) (c) (d) Does not aries.

Supply of Power Sprayers by M/s Sri Rama Corporation. Vijayawada.

64—

* 6298-Q.—Sri A. Sreeramulu (Eluru)— Will the Minister for Agriculture be pleased to state:

(a) Whether the Director of Agriculture placed an order on 30-11-1974 for the supply of 513 Power Sprayers-cum-dusters on M/s Sri Rama Corporation, Vijayawada;

(b) Whether he subsequently modified this order, reducing it though the company had despatched all the sprayers to the Deputy and Assistant Directors of Agriculture, as ordered by the Director;

(c) The reasons for this modification;

(d) Whether the Director has placed an order on some other Firm or Firms for the supply of remaining sprayers, and if so, their names; and

(e) The price accepted by the Department for each sprayer supplied by M/s Sri Rama Corparation, Vijayawada and the other Firms?

The Minister for Agriculture (Sri J. Chokka Rao):—The papers are laid on the table of the House

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

(a) Yes Sir. Indent was placed on M/s. Sree Rama Corporation, are Vijayawada on 30-11-74 for the supply of 531 Mist Blowers-cum-Dusters.

(b) Yes The original orders were modified.

(c) The orders were placed originally for purchase of the entire 513 units fitted with Kirloskar KP 35 engine of 1 7 HP. Subsequently the order was revised due to following reasons.

(i) During the year 1974-75 the units with four different types of engines were on Rate Contract viz

(a) JLO-L-35 engine.

(b) Veegal L-45 Engine

(c) Kirloskar KP-35 Engine.

(d) Villiers L-34 Engine.

Of the 4 types of engine, the firm who quoted with JLO Engines did not execute the Agreement for supply on Grou id that they have stopped manufacturing equipment with JLO Engines The price of Rs.120/- per unit fitted with Veegal Engine was very high Hence the choice was limited to the remaining two types of units i.e Kirloskar and Villiers Engines.

(ii) The Department do not have the data regarding performance of Villiars engines on field conditions. Therefore, it was considered desirable to purchase units with Villiers Engines also to enble collectint data of Villiers Engines on field conditions in different regions.

(d) Messers Sree Rama Corporation agreed to take back 213 Miso Blowers. The same number of units i.e 213 with Villiers Engines havo been purchased from Messers Ramsar Farm Michinery Coimbatore, wh were on Rate Contract for this type of Engines during 1974-75.

(e) The following are the prices approved under rate contract and accepted for each mist blower supplied by the two firms.

| Name of the firm. | Type of the engine | Rate Rs. |
|---|---|---|
| 1. M/s Sree Rama Corporation, Vijayawada. | Mist Blowers fitted with Kirloskar KP. 35 engines 1.7 HP. | Rs. 924/- |
| 2. M/s Ramsar Farm Machinery, Coimbatore. | Mist Blower fitted with Villiers L-34 engine 1.2HP | Rs. 840/- |

Scheme of "Minikit" programme of Rice in the State

63—

*6872-Q. Sri M. Narayan Reddy (Bhodan) :—Will the Minister for Agriculture be pleased to state:

(a) what are the main features and benefits under Central Sector Scheme of "minikit" programme of rice,

(b) how many of these schemes have been implemented in our State during the last 3 years ending March, 1975;

(c) what efforts are being made by the Department to educate the farmers to raise rice nurseries in advance of the main Khariff season,

(d) whether the Central Government advised the State Government to change the water supply schedules from different canals to enable farmers to raise nurseries early, and

(e) whether any Special programmes have been formulated for timely supply seedlings by raising community nurseries under tanks and Government farms and whether any instructions have been issued by the Government to the Collectors to the above effect?

Sri J Chokka Rao —The Answer is placed on the table of the House.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

(a) Under the Centrally Sponsored Scheme, minikits of 2 Kgs. seeds of 2 or 3 varities of paddy are given to farmers in different localities for trial with the following objectives.—

1. Wide farmer's contact ,
2. Farmer's participation in varietal choice ,
3. Seed multiplication ,
4. Quick spread of new varities ,
5. Increased production ;

The main features of the minikit programme are;

(i) that the reaction of several farmers would be simultaneously obtained about new varieties tried.

(ii) The risk, a farmer would be exposed in growing a new variety is minimised.

(iii) several farmers would have sizeable quantity of seed by the time the variety is released and has gained popularity in the locality.

(iv) the choice of a variety enjoys the participation by farmer and this would be a great strength in rapidly popularising the new varieties.

(b) The Govt. of India minikit programme was taken up in the State during Kharif 1972, 1973, and 1974 Kharif. The number of kits alloted to the State are as follows —

| Season | No. of kits allotted | Narieties tried |
|---|---|---|
| 1. Kharif'72 | 4,000 | IET 1991' 1ET 1039, RP 5-40 RP 5-46, RP 5-32, RP 193-1 |
| 2. Kharif'73 | 2,500 | RP 79-13, RP 79-23, RP 4-14' RP 4-2, IET 1789, IET 2861 |
| 3. Kharif'74 | 2,500 | IET 29-23, IET 29-14, IET 2254 1ET 2295, IET 2113. IET 1789 |

The following varieties here fared well in minikit trials.

IET 1991, 1ET 1039, RP 193-1

RP 4-14, RP 79-23, RP 5-40

(c) The Department is educating the farmers with regard to raising of paddy nurseries in advance of the main kharif season. Whatever such facilities exist, raising of community nurseries is also encouraged through leafelts, pamphalets, bulletins, group discussions with the farmers and broadcasting through All India Radio. Apart from this the Department is educating the farmers through demontrations.

(d) No instructions from Government of India have been received to change the water supply schedules from different canals to enable farmers to raise nurseries.

(e) A special programme of raising community nurseries was started in the year 1972-73 over an area of 262 acres in the districts of Srikakulam, Visakhapatnam, East Godavari, Krishna, Guntur, Prakasam, Kurnool, Anantapur, Hyderabad, Nizamabad Nalgonda and Warangal.

The object of the scheme is to raise nurseries in advance of opening of the main canals and make them available to farmers for transplatation immediately after canals are opened or tanks received water and thus avoid delays. Nurseries will be located around the supplemental irrigation sources, like wells, tanks or private canals.

During 1972-73, Rs. 500/- per acre towards the cost of inputs like seeds, fertilisers and pesticides and Rs. 250/- per acre of nursery towards the lease amount was paid to the owner of the land which normally would have been put to cultivation for other crops.

During the year 1973-74, it was programmed to cover an area of 550 acres in the district of Guntur, Nalgonda, West Godavari and

Kurnool The total subsidy of Rs 230 per acre (Rs. 30 per acre towards the cost of fertilisers and Rs. 59 per acre towards plant protection measures and Rs 150/- per acre, towards lease amount was paid) One acre of nursery would be sufficient to cover 10 acres of main field Thus 230 acres of nursery could cover 2300 acres of main field During 1974-75 the scheme was also in operation in the districts of Srikakulam, Visakhapatnam, East Godavari, Guntur (Nagarjunasagar project), Kurnool, Nellore and Nalgond (Nagarjunasagar Project he targetted area was 550 acres. The lease per acre was Rs 330/ per acre.

During 1975-76 an amount of Rs 4 lakhs has been provided to this scheme for implementation in the districts of West Godavari, Krishna, Guntur, Kurnool, Nalgonda, Anantapur, Cuddapah,

It is proposed to sell community nurseries on "no profit and no loss basis and to collect the cost of nursery from the beneficiaries The programme is being implemented in the selected districts

Work on Kanpur Canal

66—

*6373- Q Sri Pellakuru Ramachandra Reddy:—Will the Minister for Medium Irrigation be pleased to state,

(a) the present stage of work on the Kanupur canal;

(b) when will it be coompleted ?

Sri Ch. Venkata Rao — (a) The work upto M 11/6 is physically completed and from M. 11/6 to 19/6 is in good progress. The balance work on main canal from M. 19/6 to 23/2 was also partly tackled.

(b) The work is programmed to be completed by June, 1978 subject to the availability of adequate funds.

శ్రీ వెళ్ళకూరు రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఈ కనుపూర్ కెనాల్‌కు మొట్టమొదట ఎస్టిమేట్ చేసింది యెంత ? మొత్తం యెంత ? ఆలస్యమునకు కారణం యేమిటి ?

శ్రీ వి కృష్ణమూర్తినాయుడు :—ఆలస్యానికి కారణం డబ్బు లేకపోవడమే. The revised estimate is Rs. 322 lakhs The original estimate is Rs. 64 lakhs.

శ్రీ జె, వెంగళరావు :—ఒరిజినల్ ఎస్టిమేట్ 64 లక్షలు.

శ్రీ వెళ్ళకూరు రామచంద్రారెడ్డి .—1978 జూన్ ఆఖరుకు పూర్తి అవుతుందని చెప్పారు, దానికి చాలినంత మొత్తం వుందా ?

శ్రీ వి కృష్ణమూర్తినాయుడు :—1978 జూన్ వరకు పూర్తి అవుతుందని సబ్జెక్టు టు ది ఎవేలబులిటి ఆఫ్ ఎడెక్వేట్ ఫండ్సు అని చెప్పాను ఈ సంవత్సరం వచ్చే సంవత్సరం ఫండ్సు యిస్తాము.

శ్రీ జె వెంగళరావు :—1977 జూన్ వరకు వాటరు వస్తుంది.

Selling of Government Lands In Palachuru

67—

6602-Q.— Sri O. Venkata Subbaiah (Venkatgiri)—Will the Minister for Revenue be pleased to state

(a) whether it is a fact that Aluru Mahaseenaiah and Aluru Lakshmi Narsaiah sold Government Lands for Rs 8,40,000 : 84 acres

Rs,8,000 and 40 acres @Rs 4,000 for villagers in S No 335/1 of Palachuru village, Sree Kalahasti taluk, Chittoor district in the month of January 1975 :

(b) if so, whether these lands have been registered . and

(c) if not the action taken by Government thereon ?

The Minister for Revenue (Sri P. Narsa Reddy) :— (a) Neither Sri Aluru Mahaseenaiah nor Aluru Lakshmi Narsaiah had sold any land in S.No. 335 or in S Nos. 361/2 and 361/3 which are newly formed from S,No. 335 of Palachuru village of Sree Kalahasti taluk either in the month of January 1975, or at any time. There is no survey field bearing S.No 335/1

(b) Does, not arise

(c) Does not arise.

శ్రీ ఓ. వెంకటసుబ్బయ్య :—అధ్యక్షా, నిరుసమాన అన్ హామ్లెట్ ఆఫ్ పాలచూరు అని అడిగాను, దాని గురించి చెప్పలేదు. మరోసారి పరిశీలించి చెబుతారా ?

శ్రీ పి. నర్సారెడ్డి :—క్వశ్చన్ యేమంటే—Whether it is a fact tha Aluru Mahaseenaiah and Aluru Narasaiah sold Government lands for Rs. 8,40,00n 84 acres @Rs. 8,004/- and 40 acres @Rs. 4,000/- for villagers in S No 335/1 of Palachuru village, Sri Kalahasti Taluk, Chittoor District in the month of January 1975 ?

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) —వారు చెప్పేది పాలచూరు గాదు, దాని హామ్లెట్, అక్కడ అమ్మారు అని చెబుతున్నారు

శ్రీ పి నర్సారెడ్డి :—ఆ వూరు అంటే యెక్కడ వుందో ఏమో తెలియదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—హామ్లెట్ ఆఫ్ ది విలేజ్ అంటే అసలు విలేజ్ గురించి చెప్పారు.

*శ్రీ పి. నర్సారెడ్డి :—క్వశ్చన్‌లో హ్యామ్లెట్ అని లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—హ్యామ్లెటు అని మరచి పోవడము వల్ల యిది రావచ్చు. క్వశ్చన్ వేసిన తరువాత యెంక్వయిరీ చేసేప్పుడు కలక్టరు పూర్తిగా చేయలేదా ? ఆ ప్రాంతములో భూమిని యిన్ని లక్షలకు అమ్మారని రిపోర్టు చేసినప్పుడు, దాని గురించి రిపోర్టు రాలేదా ? అటువంటి విషయం ఏదయినా మీ దృష్టికి వచ్చిందా ?

*శ్రీ పి. నర్సారెడ్డి —గౌరవ సభ్యులు ఏ గ్రామము గురించి అయితే అడిగారో ఆ గ్రామములో యెంక్వయిరీ చేశారు. ఆ గ్రామములో గాకుండా ఆ తాలూకా అంతటిలో వారి పేర యెక్కడెక్కడ వుందనేది అంతా యెంక్వయిరీ చేయాలంటే యెట్లా సాధ్యం

## 'Thermal Station' at Charla

68—

6410—Q.—Sri Nissankararao Venkataratnam (Guntur-2).—Will the Minister for Power be pleased to state:

(a) whether preliminary investigation has been made regarding a 'Thermal Station' at Charla of Godavari district,

(b) the finding of such invesetigation regarding its feasibility, and

(c) whether attempts are being made to shift it to Khammam district?

Sri Ch. Venkata Rao.—(a) No, sir.

(b) & (c) —Does not arise.

శ్రీ ఎస్. వెంకటరత్నం —అధ్యక్షా, మాకు వచ్చిన యిన్ఫర్మేషను ప్రకారం చెబుతున్నాను. చెర్ల వద్ద కోల్ బెల్టు వుందని, సెంట్రల్ ఎక్స్‌పర్ట్సు వచ్చి తనిఖీ చేసి చెర్ల వద్ద థర్మల్ స్టేషను కొరకు రికమండు చేశారని కోల్ బెల్టు వున్న సంగతి నిజం కాదా ?

శ్రీ జె వెంగళరావు :—చెర్ల ఏ జిల్లాలో వుంది ?

శ్రీ ఎస్. వెంకటరత్నం :—గోదావరి జిల్లాలో వుంది.

శ్రీ జె. వెంగళరావు :—కాదు, ఖమ్మం జిల్లాలో వుంది.

ఎస్. వెంకటరత్నం :—మాకు తెలిసిన యిన్ఫర్మేషను, హైక్వాలిటి కోల్ బెల్టు వుందని సెంట్రల్ యెక్స్‌పర్ట్సు అభిప్రాయం ఇచ్చినట్లు తెలుస్తున్నది, కోల్ బెల్టు లేదా ?

శ్రీ జి. రాజారాం :—కోల్ బెల్టు వున్నమాట వాస్తవమే. ముఖ్య మంత్రిగారు సెలవిచ్చినట్లు అది ఖమ్మంలో ఉంది. అక్కడి నుండి భద్రాచలముకు—

ఎక్కడయితే థర్మల్ అని నిర్ణయించుకుంటున్నామో—దానికి రోప్ వే ద్వారా కోల్ షిఫ్టు చేయడానికి ప్రోగ్రాం ఉంది

శ్రీ ఎస్ వెంకటరత్నం —కోల్ వున్న సంగతి యదార్థం. అక్కడ ఎక్స్‌పర్ట్సు ఎగ్జామిన్ చేశారు, చేసిన తరువాత ఏ రకంగా వాడుకోదలచారు ?

శ్రీ జె వెంగళరావు —సింగరేణి కాలరీసువారు అక్కడ వచ్చే సంవత్సరం మైన్ ఓపెన్ చేయబోతున్నారు, అదంతా లీజ్, సింగరేణి కాలరీసు భాగం

8-40 a.m. శ్రీ ఎస్. వెంకటరత్నం —ఆపరేషన్సు అక్కడ చేయబోతున్నారని తెలుస్తున్నది. ఎప్పుడు చేస్తారు ? చేస్తే దాని కెపాసిటీ యేమిటి ?

శ్రీ జె, వెంగళరావు :—మీ ప్రశ్నకు అడిగిన ఉప ప్రశ్న సంబంధం లేదు,

శ్రీ జి. రాజారాం :—అక్కడ థర్మల్ స్టేషను పెట్టే సమస్య లేదు. భద్రాచలం, ఒంగోలు దగ్గర పెడుతున్నాము, అక్కడ కూడా కోల్ వుంది.

## Progress of Railway Projects

69—

6700-Q.—Sri M. Nagi Reddy (Gurajala) —Will the Minister for Public Works Department be pleased to state:

(a) whether the Railway Board Chairman and South Central Railway General Manager called on Chief Minister on 3-4-75 and reviewed the progress of Railway projects in our state; and

(b) if so, the details of the progress of Railway projects in our state?

Sri Ch. Venkata Rao —(a) Yes, Sir.

(b) The details of the projects discussed and their progress is laid on the Table of the House.

Details of the projects discussed and their progress:

(i) Bibinagar-Nadikude new Railway line and Guntur-Macherla conversion to B.G.

Final location survey for the project, an essential preliminary step before taking up actual construction, was started last year and the same is nearing completion. Meanwhile necessary action has also been taken to commence actual construction work from the current financial year and tenders called for this purpose are under finalisation.

Arrangements have also been made with the Andhra Pradesh Government for land to be handed over, so that the work can be taken up and this matter is being pursued. This being the first year of construction the initial processes like land acquisition award of contracts are bound to be time consuming. From the next year onward

every effort will be made to obtain adequate allotment of funds to push through the work.

(ii) Survey for new lines:

When proposal for a circular railway in the twin cities as mooted by South Central Railway, it was advised by the Railway Board that such a project should be sponsered by the State Government and approved by the Planning Commission before the Railway can take futher steps in the matter. The Government of Andhra Pradesh have also been intimated regarding this

An Engineering-cum-Traffic Survey for a new Railway line connecting Nizamabad with Ramagundam has been taken up and is in progress. This line benefits the area coming under irrigation from Pochampad Project.

శ్రీ వంకా సత్యనారాయణ ;—దీని ప్రకారంగా చూస్తే చాలా మీగర్ అమౌంటు దీనికి ఖర్చు పెడుతున్నట్లు అర్థం అవుతున్నది. ఈ ప్లాన్ ఆఖరికి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టు పూర్తి చేయడానికి తగినశ్రద్ధ మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటుందా ?

శ్రీ సిహెచ్. వెంకట్రావు :—తీసుకుంటూనే వున్నాము. ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్ళినప్పుడల్లాను, రైల్వే మినిస్టరు ఇక్కడకు వచ్చినప్పుడల్లాను వారితో డిస్కస్ చేస్తున్నాము. ఓవర్ ఆల్ కట్సు ఇంపోజు చేయడం వల్ల మనకు డ్రాస్టిక్‌గా తగ్గుతున్నాయి. 6వ తేదీన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరును పిలచి మాట్లాడతారు.

శ్రీ పి పుల్లారెడ్డి (గద్వాల్) —గద్వాల నుంచి రాయచూర్‌ల మధ్య బ్రాడ్ గేజ్ రైల్వే లైను వేయడం గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిందా ?

శ్రీ సిహెచ్. వెంకటరావు :—గౌరవ సభ్యులు మెమోరాండం ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు రైల్వే మంత్రికి వ్రాసారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—నడికూడి—బీబీనగర్ రైల్వే లైనుకు లాండు ఎక్విజిషను ఇంతవరకు యెందుకు పూర్తి కాలేదు ? మైదుకూరు—నెల్లూరు రైల్వే లైను ప్రతిపాదన యే స్టేజిలో ఉంది ?

శ్రీ సిహెచ్. వెంకట్రావు :—లాండు యెక్విజిషను పూర్తి అవుతుంది. వర్క్సుకు ఉన్నవరకు ఎప్పుడు లాండు కావాలంటే అప్పుడు ఇస్తున్నాము. లాండు రిఫారమ్సులో కొంత లాండు ఉంటే తీసుకొని యివ్వాలని ఉంది. స్టేట్ గవర్నమెంటునుంచి ఆలస్యం లేదు. ఫండ్సు డిలే తప్ప యింకొకటి లేదు. మైదుకూరు—నెల్లూరు గురించి 6వ తేదీన డిస్కస్ చేస్తున్నాము. సెంట్రల్ గవర్నమెంటువారు పాసిటీ ఆఫ్ ఫండ్సువల్ల టేకప్ చేయడం లేదు. ముఖ్యమైనటువంటి లైన్సు గురించి డిస్కసు చేసి, పార్లమెంటు సభ్యుల దృష్టికి తీసుకొని వచ్చి రైల్వే మినిస్టరు దృష్టికి తీసుకొని వస్తాము.

శ్రీ ఎ. హనుమంతరావు (కొవ్వూరు) :—టోటల్ ట్రాన్స్‌పోర్టుకు చాలా అవసరమైనటువంటి లైను అని తీర్మానించబడి ఇప్పటి వరకు ఇగ్నోర్ చేయబడుతున్న కొవ్వూరు—కొత్తగూడెం ప్రాజెక్టు సంగతి యేమిటి ?

శ్రీ సిహెచ్. వెంకట్రావు —అది లోగడ సర్వే చేశారు. అది అన్ ఎకనామికల్ అని టరన్ డౌన్ చేశారు.

శ్రీ ఎ. హనుమంతరావు :—కోల్ ట్రాన్స్‌పోర్టుకు చాలా ముఖ్యమైనదని సైట్ ఎక్విజిషను ప్రపోజల్సు కూడా వచ్చిన తరువాత ఆపివేసారు కాబట్టి దానిసంగతి ఆలోచిస్తారా ?

శ్రీ సిహెచ్. వెంకట్రావు —మన స్టేట్‌లో ఉన్న లైన్సు అన్నింటి గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో డిస్కస్ చేస్తాము. దీనిని మళ్లీ టేక్‌అప్ చేయాలని వ్రాస్తాము.

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ) —గుంతకల్లు నుంచి కళ్యాణదుర్గం లైను వేయడానికి ప్రతిపాదన ఇచ్చాము. దానిని గురించి ఆలోచిస్తారా ?

శ్రీ సిహెచ్. వెంకట్రావు —ఇవన్నీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గర పెండింగులో ఉన్నాయి. వచ్చిన ప్రపోజల్సు అన్నింటిని రికమెండ్ చేయడం జరిగింది. వారు టేకప్ చేయడం లేదు ఫండ్సు లేవని చెబుతున్నారు. మళ్లీ వారిని అడుగుతాము.

శ్రీ వంకా సత్యనారాయణ —పాపులేషను బేసిస్ మీద తీసుకున్నా, ఇన్‌కం బేసిస్ మీద తీసుకున్నా ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న రైల్వే లైన్సు పొడవు ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు చాలా వెనుకబడి ఉన్నది. అందుచేత మీరు పెట్టినటువంటి పేపరులో ఏమీ సరుకు లేదు ఫలానా పనికి ఇంత టైము కేటాయించాము, ఆ టైములో అది పూర్తి అవుతుందని ఏమీ లేదు. ఈ కోత కమ్మ ఆంధ్ర ప్రదేశ్ మీద రైల్వే బోర్డువారు వేసారు. అటువంటప్పుడు మన కేసు స్ట్రాంగుగా ఉండానికి మన ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు పెట్టినటువంటి ప్రపోజల్సు ఏమిటి ?

శ్రీ సిహెచ్. వెంకట్రావు :—మనకు బీబీనగర్-నడికూడె స్కీము ఒక్కటే శాంక్షను చేసారు. లాస్ట్ ఇయర్ దానికి 50 లక్షల రు.లు ఇచ్చారు. సర్వే అంతా పూర్తి అయింది. టెండర్సు పిలిచారు. ఈ సంవత్సరం ఎక్కువ గ్రాంటు కావాలని అడుగుతున్నాము న్యూలైన్సు సర్వే గురించి సెంట్రల్ గవర్నమెంటు వారు తగిన ఫండ్సు లేవని టరన్ డౌన్ చేస్తున్నారు. మన స్టేట్ గవర్నమెంటు ప్రధానమంత్రిగారి దృష్టికి కూడా తీసుకొని వెళ్లింది. ఈ నెల 8వ తేదీన పార్లమెంటు సభ్యులను కూడా కలసి ఇవి టేకప్ చేయాలని ఉంది.

శ్రీ జి. సోమశేఖర్ (హిందూపూర్) :—బెంగుళూరు—గుంతకల్ లైను 1976 లో పూర్తి చేస్తామని శ్రీ హనుమంతప్ప గారు రైల్వే మినిస్టరుగా ఉన్నప్పుడు చెప్పారు. అది పూర్తి చేయడానికి ఇప్పుడు ఫండ్సు ఉన్నాయా ?

శ్రీ సి.హెచ్. వెంకట్రావు —1976 లో పూర్తి అవుతుంది. ఈ నెల 6వ తేదీన డిస్కస్ చేస్తాము. అవసరమైతే మళ్లీ గౌరవసభ్యులకు ఆ విషయాలు మనవి చేస్తాను

శ్రీ వి. శ్రీకృష్ణ :—బీబీనగర్-నడికూడి ట్రాఫిక్ చాలా షార్టుకట్ హైదరాబాద్-మద్రాసు ఆ ఏరియాలు కొత్తగా డెవలప్ అవుతున్నాయి. ఆయకట్టు క్రింద చాలా పంటలు పండుతున్నాయి మనం ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీసు గురించి ఆలోచించాలి. మనం ధాన్యం ప్రొక్యూర్ చేసి పంచిస్తున్నాము కొత్తగా ఇండస్ట్రీస్ డెవలప్ అవుతున్న ఏరియాలకు మెషినరీ దిగుమతి చేసుకోవాలి. అటువంటి ప్రాజక్టుకు చాలా తక్కువ అమౌంటు ఇచ్చారు. కాబట్టి రాబోయే బడ్జెటులో అయినా అడిక్వేట్ ఫండ్సు ఇచ్చేట్లుగా చూస్తారా? నడికూడి-బీబీనగర్‌కు పూర్తిగా టెండర్సు పిలిచారా లేదా?

శ్రీ సి.హెచ్. వెంకట్రావు .—మొదలు పెడుతున్నారు. ఈ సంవత్సరం గ్రాంట్సు తక్కువ ఉన్నాయి. వచ్చే సంవత్సరం ఎక్కువ ఇవ్వాలని అడుగుతున్నాము. అన్ని విషయాలు చర్చించడం జరుగుతుంది. మనకు పాసైన స్కీము అది ఒక్కటే. సాధ్యామైనంత త్వరలో అది పూర్తి కావడానికి ఒత్తిడి తెస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్ వెంకట్రావు (గోపాలపురం) —కొవ్వూరు-భద్రాచలం రైల్వే ప్రాజెక్టు ప్రపోజలు ఉంది కదా అక్కడ కోల్ డిపోజిట్సు కాని ఫారెస్టు ప్రొడ్యూస్ కాని కాకినాడ, రాజమండ్రి పోవడానికి చాలా మంచి సెంటరు. రామపాదసాగర్ వస్తే ఇంకా మంచి కూడలి అవుతుంది. కనుక దీనిని గురించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తారా?

శ్రీ సి.హెచ్ వెంకట్రావు .—లోగడ అది అన్ ఎకనమిక్ అన్నారు. అప్పుడు పరిస్థితులు వేరు ఇప్పుడు పరిస్థితులు వేరు కాబట్టి ఇప్పుడు మళ్లీ చెకప్ చేయాలని వ్రాసాము దానిపైన చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—గుంటూరు, తెనాలి. విజయవాడ 16 మైళ్లలో ఉన్నటువంటి ట్రయాంగిల్ బిట్ విజయవాడ, గుంటూరు, తెనాలి కలుపుతూ ఒక రైల్వే లైను వేయాలనే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ సి.హెచ్. వెంకట్రావు :—ప్రస్తుతం అదేమీ లేదు దానిని గురించి కూడా ఆలోచిస్తాము.

*శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :—ఈ సంవత్సరం 50 లక్షలు కేటాయిస్తే సర్వే పూర్తి చేసి టెండర్సు పిలిచారు. కాని యిట్లాగ సంవత్సరానికి 50 లక్షల రూ.లు కేటాయిస్తే ఎన్ని సంవత్సరాలలో ఈ రైల్వే లైను పూర్తి అవుతుంది?

శ్రీ సి.హెచ్. వెంకట్రావు.—ఎక్కువ కావాలని కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

డాక్టర్ వి. చక్రధరరావు (నిజామాబాద్).—నిజామాబాద్ నుంచి రామగుండం ప్రపోజల్స్ వుంటే మళ్ళీ ఖాజీపేట వయా కరీంనగర్, నిజామాబాదు అంటున్నారు. ఏది సరైనది ?

శ్రీ సి హెచ్. వెంకట్రావు:—ఇంకా సర్వే కాలేదు. సర్వే చేస్తున్నారు.

డాక్టర్ వి. చక్రధరరావు —రామగుండం - నిజామాబాదు అని వేరే చెప్పారు

శ్రీ సి హెచ్ వెంకట్రావు:—రామగుండం—నిజామాబాదు అని వారు వ్రాసినదానిలో వుంది. వారు ఏమి చేశారో మనకు తెలియదు.

### Setting up of Women Welfare Corporation in A. P

70—

* 6212-(N)-Q.—Sri Nallapareddi Srinivasulu Reddi:—Will the Minister for Women Welfare be pleased to state:

(a) whether Women Welfare Corporation has been set up in Andhra Pradesh,

(b) if so, the functions of the said Corporation; and the names of the organisers, and

(c) the amount invested in this regard?

The Minister for Women Welfare (Smt. M. Lakshmi Devi):—

(a) Yes, Sir.

(b) The Corporation will under take specific productive and employment oriented programmes for the benefit of all classes of uplift schemes will be in the fields of Agriculture, Animal Hnsbandry, Industries etc.

The Board of Directors consists of the following.—

1. Secretary to Govt. Emp and Social Welfare Department Chairman.
2. Registrar of Co-operative Societies.
3. Director of Industries.
4. Director of Animal Husbandry.
5. Director of Handlooms and Textiles.
6. Deputy Secretary to Government, P. R. Department
7. Deputy Secrerary to Government, Finance and Planning
8. Director of Social Welfare.
9. Chairman, A.P. State Social Welfare Advisory, Board, Hyd
10. Director of Agriculture.

11 Director of Employment and Training.

12 Smt T. Shanta Bai, M. L. A.

13. Smt. D Krishnaveni Sanjivaiah, M. L. A.

14 Smt. N, Vijayalakshmi, M L. A.

15. Dr. (Smt ) Fathimunnisa Begum, M. L. A.

16 Smt. Rani Sundarammanni, M L. A

17. Smt Rukmini Devi, Ex. M L. A.

18. Director, Women & Child Welfare, Managing-Director (Ex-officio)

(c) Rs. 10/- lakhs.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —ఇప్పటివరకు దీని ఎచీవ్‌మెంట్స్ ఏమిటి ? 8-50 a.m.

శ్రీమతి ఎమ్. లక్ష్మిదేవి :—ఇప్పటివరకు జంట నగరాలలో 120 మందికి లోన్ శాంక్షన్ చేయడం జరిగింది. తర్వాత యితర డిస్ట్రిక్ట్సులో కూడా నెల్లూరుకు 18 స్కీములు, ఒంగోలుకు 82 స్కీములు మహబూబ్‌నగర్‌కు 40 స్కీములు శాంక్షన్ చేయడం జరిగింది. మొత్తం 200 స్కీములు శాంక్షన్ చేయడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—సోర్సెస్ ఆఫ్ యిన్‌కం యీ కార్పొరేషన్‌కు ఏమిటో చెప్పలేదు

శ్రీ జె. వెంగళరావు :—ఇన్‌కం గవర్నమెంటు గ్రాంటు అండి సోర్సెస్ ఆఫ్ ఇన్‌కం ఏమిటి ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఇతర బ్యాంకుల విషయం.

శ్రీ జె. వెంగళరావు :—ఇతర కార్పొరేషన్ లాగా యిది కూడా యితర బ్యాంకుస్ నుంచి లోన్స్ తీసుకోవడం జరుగుతోంది ఇది మార్జినల్ మనీ యిస్తుంది

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి ·—ఈ డైరెక్టర్లను తీసుకోవడములో అధికారులే ఎక్కువగా కనబడుతున్నారు. మరి యిందులో సంబంధం లేనటువంటి అధికారులు యెక్కువగా కనబడుతున్నారు. నాన్ అఫీషియల్స్‌కు ప్రాముఖ్యం ఇస్తారా ?

శ్రీమతి ఎమ్ లక్ష్మిదేవి —ప్రతి డిపార్టుమెంటు తాలూకు కొన్ని శాంక్షన్స్ వాళ్ళు తయారుచేసుకుంటారు డిపార్టుమెంట్సుయొక్క అధికారుల సహకారము చాల అవసరము. అందుకోసమే కన్‌సరన్డు డిపార్టుమెంట్స్ అధికారులను మాత్రమే యిందులో వేయడము జరిగింది. నాన్ అఫీషియల్స్‌కు 6 మందికి యిచ్చాము. ఒక చైర్మన్, స్టేట్ సోషల్ వెల్‌ఫేర్ అడ్వయిజరీ మెంబరుకుకూడా యిచ్చాము మొత్తం 7 మంది నాన్ అఫీషియల్స్ ఉన్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇప్పుడు జిల్లాకు 60 వేలు వచ్చాయని తెలియడం తోనే మామూలుగా ఉత్సాహం పొందేటటువంటి చోట ఆఫీసర్స్‌లోనే స్టాఫ్‌లో దాని గురించి నిరుత్సాహం చూపబడుతోంది. ప్రభుత్వం పరిశీలించి క్రొత్త స్కీము చేపట్టడానికి చూస్తున్నారా ? చెకప్ చేస్తున్నారా ? అందులో మహిళా డికేడ్ పెట్టినారు. సంవత్సరం సంవత్సరం కాకుండా ఈ అమౌంట్ ఎన్‌హాన్స్ చేసి జిల్లాలకు కనీసం వారికి ఎడిక్వేట్‌గా పొంది ఉండేటట్లు యేమైనా ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ జె. వెంగళరావు : — అది కూడ ఆలోచనలో ఉంది. అది కాకుండా యీ ఒక్క స్కీము క్రింద మహిళలకూ ప్రొవైడ్ చేయడం కాదు, మిగతా స్కీమ్స్ కూడా ఉన్నాయి. ఇప్పుడు బ్యాక్‌వర్డు క్లాస్ కార్పొరేషన్, షెడ్యూల్డు కాస్టు కార్పొరేషనులో లేడీస్‌కు కూడా వస్తుంది. దీనిని నెక్స్ట్ ప్లాన్‌లో యింక్రీజ్ చేస్తున్నాము.

శ్రీ జి కోటయ్య (చీరాల) .—ఈ మహిళా సంస్థకు యే యే పరిశ్రమలకు డబ్బు యివ్వడానికి నిర్ణయించారు ఆ పరిశ్రమలు యేమిటో ఒకసారి శలవిస్తారా ?

శ్రీ యం. లక్ష్మీదేవి :—అధ్యక్షా, మొత్తం 48 స్కీమ్స్ అప్రూవ్ చేయడం జరిగింది. పాపులేషన్ బేసిస్‌పైని అమౌంట్ అలోకేషన్ జరిగింది. ఆ బేసిస్‌పైన చెకప్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :—ఆయన అడిగిన ప్రశ్న వేరు.

*శ్రీ జి. కోటయ్య ·—అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్న చాలా సూటిగా ఉంది.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి ·—48 స్కీమ్స్ చదవమంటే నేను చదువుతాను

శ్రీ జి కోటయ్య : —ఏ ఏ పరిశ్రమలకు డబ్బు యివ్వడానికి నిర్ణయం చేశారు. ఆ పరిశ్రమని పేర్లు యేమిటి ?

శ్రీమతి యం. లక్ష్మీదేవి —ఇప్పటివరకు యిచ్చినటువంటి పరిశ్రమలు చదువుతున్నాను. Note books and book binding paper bags making appadam making tape weaving dry fish and poultry shops, dairy farming fruit and vegetable products kirana shops, stationery Bangles and cosmetics, cut pieces shops, paper, magazines, novels.

శ్రీ సి వి. కె. రావు (కాకినాడ) :—చాలా పనులు ఆడవాళ్లు చేయదలచుకున్నారు, అన్నమాట. నేను అడిగేది ఒకే ఒక ప్రశ్న. ఈ ఆడవాళ్ళకు ఒక కార్పొరేషన్ యిచ్చి మగవాళ్లను దెబ్బకొడుతూ ఉంటారు కదా. ఆ విషయం గురించి హామీ యిమ్మని అడుగుతున్నాను.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి :—ఆ బాధ గౌరవ సభ్యులకు అవసరం లేదని మనవి చేస్తున్నాను.

Areal Survey for Minerals in Cuddapah Basin

71—

*6512 Q—Sri U. A Suryanarayana Raju (Jami):— Will the Minister for Excise be pleased to state:

(a) is it a fact that Government of Andhra Pradesh have conducted areal survey with the help of foreign Geophysists few year backs in Cuddapah basin, specially in Nallamalai basin,

(b) is it also a fact that huge deposits of zinc, copper and lead were found there, and

(c) if so, what are the estimated quantities of each such mineral and what are the plans of the Government to exploit this National wealth?

The Minister for Excise (Sri V. Purushotham Reddy):—

(a) Yes, Sir.

b) Yes Sir Large deposits of copper and lead were found at Agnigundala inVinukonda taluk, Guntur district which comes in the Nallamalai hill region.

(c) The Ore reserves are estimated as follows in the Agnigundala Copper-Lead deposit.

| | | |
|---|---|---|
| Copper | 6 385 million tonnes | |
| Lead . | 11 919 | -do- |

The Hindustan Copper Limited, a Central Government undertaking has already taken up exploitation of these deposits

The Zangamrajupalle lead (copper and Zinc) deposit in Cuddapah district and at Ummadivaram in Prakasam district were investigated by the Geological Servey of India as a follow up action of the aerial surveys, but the results have not proved encouraging

శ్రీ వి. కృష్ణ:—ఇప్పుడు కాపర్ సర్వే చేస్తున్నారు అనుకుంటే, సర్వే చేసేటటువంటి మన అగ్ని గుండాలలో ఉన్నటువంటి కాపర్ మైన్స్‌వాటర్ పైకి వచ్చిందనే ఉద్దేశ్యంతో ఒక రాంగ్ ప్లేస్ సెలెక్ట్ చేసి, చేశారు. దీనిని ప్రాక్టికల్‌గా ఉపయోగకరంగా ఉండేటట్లు అభివృద్ధి చేయవచ్చు: మంచి వర్సంటేజ్ వచ్చేటటువంటి కాపర్ మైన్స్ లెడ్ మైన్స్ నుంచి షిఫ్ట్ చేసే ప్రయత్నం చేస్తారా? అది క్లోజ్ చేశారని తెలుస్తోంది. అది వాస్తవమా?

శ్రీ వి పురుషోత్తమరెడ్డి:—ఇప్పుడు లెడ్ మీదే చూస్తున్నారు. కాపర్ ఇంకా తీసుకోలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ఇప్పుడు క్లోజ్ చేశారు,

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—క్లోజ్ అనేది కాదు. అది లాభసాటి కాదనే ప్రస్తుతము దానిని ఆపివేశారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఇప్పుడు హిందూస్తాన్ కాపర్ లిమిటెడ్ వాళ్లు ఉత్తర హిందూస్తాన్‌లో ఉండేటటువంటి వాటికి 60 కోట్లు, 70 కోట్లు రూపాయలు పెట్టుబడి పెడితే యింతవరకు ఒక్క నయాపైస కూడా రిటర్న్ రావడం లేదు. ఇప్పుడు దేశంలో ఉన్నటువంటి అగ్ని గుండాలలో సర్వే చేసేదానికి బోర్ వేసినారు. 1,2 బోర్స్ వేసి వాటిలో రాలేదనే నెపముతో మిగిలినవి చేయకుండా యీ కాపర్ మైన్ మూసివేసినారు నీళ్లు లేవనే సమస్య కాదు. అసలు చేయకుండా సపతితల్లి ప్రేమనండి లేక దానికి యే మాత్రం అయినా పెట్టేటటువంటి 100 కోట్ల రూపాయలు కేపరి ప్రాజక్టుకు యింతవరకు నయాపైస రిటర్న్ రాలేదు. ఏవో అగ్ని గుండాలలో లెడ్ కూడా రిటర్న్ ఉంది. ఇంకా 100 టన్నుల ప్లాంట్ చేసినారు ఈ కాపర్ మైన్ మొత్తం మూసివేసినారు మిగతా యింకా వేయవలసినటువంటి బోర్స్ అంచనాలలో కూడా వారు మొత్తం వేయకుండా ఉన్నారు. కాబట్టి యిప్పుడు ఉత్తర హిందూస్తాన్ కాపర్ లిమిటెడ్ చేస్తున్నటువంటి దానిని దృష్టిలో పెట్టుకొని కాపర్‌కు ఉన్న విలువ దృష్ట్యా దానిని మరల పునః ప్రారంభం చేసి యీ మైన్ పని చేయడానికి తగినటువంటి చర్య తీసుకుంటుందా ?

9.00 a. m

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—ఈ మధ్య చందగిరి యాదవ్‌గారు వచ్చినప్పుడు గౌ. సభ్యులు నాగిరెడ్డిగారు, నేను కూడా యీ విషయము వారికి నచ్చచెప్పాము వారు కూడా శ్రద్ధ చూపించారు. కాపర్ విషయంలో యీ 22 వ తారీఖున మన ముఖ్యమంత్రిగారు మైలవరంలో శంకుస్థాపన జరుపబోతున్నారు. కాబట్టి కాపర్ విషయం శ్రద్ధ తీసుకుంటాము

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇప్పుడు టెక్నికల్ ఒపీనియన్ దీనిని ఎవాల్యువేట్ చేసిన తర్వాత అగ్ని గుండాలలో ఉన్నటువంటి కాపర్ పర్సంటేజ్, హయ్యస్ట్ పర్సంటేజ్ యేమైనా తేలిందా? ఆ ఇన్‌ఫర్మేషన్ యేమైనా ఉందా ?

శ్రీ వి పురుషోత్తమరెడ్డి :— లేదు

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఇప్పుడు మొదట జియాలాజికల్ సర్వే చేసినప్పుడు కాపర్‌ను గురించి యెన్ని బోర్స్ టేక్ చేసినారు ? మిగిలినవి అన్నీ ప్రారంభం చేయడం లేదా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—ఆ యిన్‌ఫర్మేషన్ లేదు. కాని మొదలు వారు స్టార్ట్ చేసినది కాపర్ కోసం తరువాత లెడ్ బాగా ఉన్నది కాబట్టి ఆ ప్రాజెక్టు తీసుకోవడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :— కాపర్ కంటెంట్ 15 వరకు ఉన్నదని వారు యిచ్చిన ఎనాలిసిస్‌లో తెలుస్తున్నది. చాల ప్రాఫిటబుల్. టెక్నికల్ రిజల్ట్స్ ఉంటే యింకొకటి వేయవచ్చు. మనది హైక్వాలిటి కాపర్ ఉన్నదని, ఎక్కువ పర్సంటేజ్ ఉన్నదని తేలినట్లయితే గవర్నమెంట్ ప్రయత్నం చేయాలి. ఆ పర్సంటేజ్ ఎంత ఉన్నదనేది తప్పకుండా పరిశీలిస్తారా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—తప్పకుండా పరిశీలిస్తాము.

## Seizure of Chloralhydrate in Hyderabad City

72—

*7050-Y.—Smt. J. Eshwari Bai (Yellareddy):—Will the Minister for Excise be pleased to state:

(a) whether there was any hugehaul of chloralhydrate and seizure of the same in the city on May, 27, 1975;

(b) if so, whether the datails of the same will be placed on the table of the House?

Sri V. Purushothum Reddy:—(a) Yes. Sir it was on 28-5-1975.

(b) A statement containing the particulars is placed on the table of the House.

### STATEMENT

### ANSWER TO L. A. Q. No. 7050—CLAUSE (b)

b) The seizure was effected by by Officers of Directorate of Enforcement (Excise), Andhra Pradesh, Hyderabad The Enforcement wing had a surprise visit to the premises of M/s. Patel Roadways Limited, situated in Diwan Devdi (old Salarjung Museum), Hyderabad on 28-5-1975. A quantity of 800 Kgs of Caloral Hydrate, packed in 40 Wooden cases, has been seized This consignment was booked at the Agra branch of M/s. Patel Roadways (Pvt.) Ltd., to "SEIF". Mysore Trading Corporation. The substance was declared as 'Epsum-salt' and booked showing its value as Rs 2,472/-. The consignor is shown as M/s. Guddi Trading Corporation, Agra. In this connection one Mr. J. A. Disouza, the Manager of Hyderabad Branch of M/s. Patel Roadways Pvt Ltd., who is responsible for all the transactions was arrested. A case has been registered by the Excise Inspector, Flying Squad Hyderabad (North) District in Cr. No. 121, dated 28-5-1975.

శ్రీ ఎస్. వెంకటరత్నం:— ఆగ్రా నుంచి యిక్కడ కన్‌సైన్‌మెంట్ పటేల్ రోడ్‌వేస్ లిమిటెడ్ వారు మైసూరుకు పంపుతున్నట్లు. దానిని పట్టుకున్నట్లు స్టేట్‌మెంటులో చెప్పారు మైసూరు ట్రేడింగు కార్పొరేషను హైదరాబాదులో యున్నదా? డిసోజ మీద కేసు పెట్టినట్లు చెపుతున్నారు. ఆ కేసు ఏ పరిస్థితిలో యున్నది?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి:— ఇంకా యిన్‌వెస్టిగేషన్ స్టేజిలో యున్నది. మైసూరు ట్రేడింగ్ కార్పొరేషన్ మైసూరులో యున్నది. పటేల్‌రోడ్ ట్రాన్స్‌పోర్టేషన్ వారిదగ్గర పట్టుకోవడం జరిగింది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం):— మన స్టేట్‌లో క్లోరల్ హైడ్రేట్ రిక్వయిర్‌మెంట్స్ ఎంత ఉన్నాయి? ఏ టైప్ ఆఫ్ యిండస్ట్రీస్ [illegible]?

శ్రీ వి పురుషోత్తమరెడ్డి — దీనికి దానికి సంబంధం లేదు

శ్రీ సి. వి కె. రావు:— ఈ కేసు ఏ స్టేజ్‌లో యున్నదనేదానికి సరయిన సమాధానం లేదు. లాలూచీ అయిపోయి ఈ కేసును తప్పించాలని ప్రయత్నము ఉన్నట్లు మాకు రిపోర్ట్సు అందినాయి. దీనిపైన ఎంత త్వరగా యాక్షన్ తీసుకుంటారో చెపుతారా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి:— మేము పట్టుకున్నాము. యిన్‌వెస్టిగేషన్ స్టేజ్‌లో యున్నది.

శ్రీ ఎస్. వెంకటరత్నం —నిజామాబాదుకు సంబంధించి క్లోరల్ హైడ్రేట్ చాల విపరీతంగా వాడుతున్నారు. మైసూరు ట్రేడింగ్ కార్పొరేషన్ హైదరాబాదు తీసుకువచ్చి యిక్కడ ప్రైవేటుగా అమ్ముకోడానికి ఏర్పాట్లు చేశారా ? ఇక్కడ ఏమైనా కన్‌స్యూమ్ చేయడానికి తీసుకువచ్చారా ? విచారణ జరిపించారా ? మైసూరు పోవలసిన స్టాక్ యిక్కడ ఎందుకు ఆగింది ? ఈ విషయాం మీద దర్యాప్తు జరిగిందా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి:— ఇక్కడ ఎందుకు తీసుకువచ్చారనేది దర్యాప్తు జరుపుతున్నాము

Sri A. Sreeramulu.— Sir, the case was registered in May 1975 Eight long months have gone The word : 'investigation' is very omnibus What is the exact investigation and how much time is it likely to take to complete the investigation

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి.— త్వరలోనే అని మనవిచేశాను.

Sri A. Sreeramulu:— Sending a sampe to the laboratory, I don't think is a part of investigation Does it take 8 months to get the sample tested · Don't they have immediate laboratory facilities? I also wanted to know how much time the department is likey to take. The Minister said 'Twaralo' This has to be defined, Sir. Otherwise, it may be even 10 years.

Mr. Speakea:— It can never be defined.

Sri A Sreeramulu:— Is it months or years ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి: — మాసాలు.

శ్రీ వంక సత్యనారాయణ:— ఎప్పుడో గత మే నెలలో పట్టుకొంటే యిప్పుడు ఫిబ్రవరిలో ఉన్నాము. అది ఎనాలిసిస్ లేకపోవడం వల్ల యిన్‌వెస్టిగేషన్ ముందుకు పోలేదని శెలవిచ్చారు, అసలు యిన్‌వెస్టిగేషన్‌కు ఎనాలిసిస్‌కు సంబంధం ఏమి యున్నది ? మనం పట్టుకొన్న వ్యక్తులను ఎరెస్టు చేశాము. వారి ద్వారా వచ్చిన యిన్‌ఫర్మేషన్ ఏమిటి ? ఇది ఎ.సి.బి. కి యిచ్చామా ? కేవలం పోలీసు డిపార్టుమెంటు చేస్తున్నదా ? కేసు యింత డిలే అయింది అంటే Delay is death for these cases. ప్రభుత్వంవారు ఈ విషయంలో స్పెసిఫిక్‌గా చెప్

రోజులు, 15 రోజులు, రెండు నెలలో పూర్తి చేస్తామని ఎస్యూరెన్స్ యిచ్చి చేయగలరా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి:— డిసోజాను ఎరెస్టు చేశారు. వ్యక్తులు ఎవరు, దీని వెనక ఏమి రాకెట్ యున్నది, యిదంతా యిన్వెస్టిగేషన్ చేయాలి. అది డిపార్టుమెంటు ద్వారా చేస్తున్నాము. ఎక్సైజ్ ద్వారా ఎన్ఫోర్స్‌మెంటు పెట్టాము. వారు చాలా పకడ్‌బందీగా జరుపుతున్నారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం:— ఎనాలిసిస్‌కు పంపించాము అన్నారు అది ఈ స్టేట్‌మెంటులో కనబడడంలేదు It says "A quantity of 800 Kgs. of Chloral Hydrate, packed in Wooden cases, has been seized". And this man is found to be in possession of that contraband property. దీనిమీద చార్జిషీట్ పెట్టలేదు. అతనిని పట్టుకొన్నారు. కేసు పట్టుకొన్నదానితోనే వారి యింటరెస్టు పోయినట్లు ఉన్నది.

Mr. Speaker:— Charge sheet will be filed later, after the enquiry

## Development of Markets in the State

73—

* 7089-Q —Sri M. Nagi Reddi:—Will the Minister for Marketing be pleased to State:

(a) whether the State Government have prepared a scheme for the development of Markets ;

(b) if so, the probable expenditure for the same,

(c) whether any assistance will be given by the World Bank for this scheme, and

(d) if so, the details of the assistance?

The Minister for Marketting (Sri P.Mahendranath):—(a) Yes, Sir.

(b) Rs. 35 00 Crores.

(c) The Government of India have since informed the State Government that the World Bank have indicated that until they gain sufficient experience with two projects of this nature presently under implementation in Bihar and Karnataka, they (World Bank) would be reluctant to embark on financing any new projects.

d) Does not arise.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—కోటి రూపాయల చిల్లర ఖర్చు ఉంటుంది అన్నారు ఇప్పుడు ఆదాయం ఎంత ? ఈ డబ్బు ఏ రూపంలో ఖర్చుపెడుతున్నారు ?

శ్రీ పి. మహేంద్రనాధ్.— ఇందులో రూ. 75 లక్షలు కేంద్ర ప్రభుత్వ ఆర్థికసహాయం వస్తుంది. మిగతా మన మార్కెటు నిధులతో ఈ కార్యక్రమాన్ని

చేయడుతున్నాము, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎమినిటీస్ వగైరా కలిగించడానికి ఏర్పాటు చేస్తున్నాము

శ్రీ జి. సోమశేఖర్:— ఈ మార్కెటులు అభివృద్ధి చేయడం విషయంలో 50 పర్సంట్ అక్కడ ఉన్నటువంటి వ్యాపారస్థులు కోర్టులకు పోతున్నారు. దాని వల్ల మార్కెట్ వ్యాపారాలు నిలిచిపోతున్నాయి. ఏదైనా ఆర్డినెన్సు ద్వారా నయినా వారు కోర్టుకు పోకుండా ఉండేటట్లు ఆలోచిస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాధ్:—ప్రభుత్వానికి అటువంటి ప్రతిపాదన లేదు.

శ్రీ సి వి. కె. రావు:— రూ. 78 లక్షలు సెంట్రల్ గవర్నమెంటు మార్కెట్స్ అభివృద్ధికి శాంక్షన్ చేసినది అంటున్నారు. ఇప్పటివరకు నేను చూచిన కొన్ని మార్కెట్స్ కండెమ్డ్ స్టేట్‌లో ఉన్నాయి. స్లమ్ ఏరియాస్ క్రింద ఉన్నాయి. ఇది ఈ సంవత్సరం శాంక్షన్ చేసినదా ? లేకపోతే గత సంవత్సరంలో ఏమైనా శాంక్షన్ చేస్తే ఎంతమటుకు ఖర్చుపెట్టారు ? ఈ మార్కెట్సును మంత్రిగారు పరిశీలించారా ? పరిశీలించి ఎటువంటి చర్యలు తీసుకొన్నారో చెప్పగలరా ?

శ్రీ పి. మహేంద్రనాద్ :—ఈ ప్రశ్నలో మార్కెట్ల అభివృధికి ఏదైనా
9. 10. a.m. పథకం ఉందా అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం 77 లక్షల రూపాయలకు ఒక పథకం సిద్ధంచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపారని దానికి సమాధానం చెప్పాను. గత సంవత్సరం ఖమ్మం మార్కెటుకు ఐదు లక్షలు ఖర్చుచేసారు. ఈ సంవత్సరం ఎమ్మిగనూరు మార్కెటు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు తెలిసింది. మంత్రిగారు మార్కెట్లు ఏమైనా చూసారా అంటే సగానికి పైగా మార్కెట్లను నేను చూసాను. హార్యానా, పంజాబులలో మాదిరి వాటిని అభివృద్ధి చేయాలనే అభిప్రాయం ఉంది. రాష్ట్రస్థాయిలో ఉండే మార్కెటింగ్ ఎడ్వైజరీ బోర్డును స్టాట్యూటరీ బోర్డుగా మార్చి మార్కెట్ల నిధులను ఉపయోగించుకుని కేంద్ర సహాయాన్ని తీసుకుని వెంటనే మార్కెట్లను అభివృధి చేయాలని అనుకుంటున్నాం. ఇప్పుడు 77 చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి.

*శ్రీ పి. హెచ్ పరశురామ నాయుడు :—రాష్ట్రంలో 211 తాలూకాలు ఉన్నాయి. ప్రతి తాలూకాకు ఒక మార్కెటింగ్ కమిటీని ఏర్పాటుచేయడం ప్రభుత్వం పాలసీగా ఉంది ప్రస్తుతం పెట్టేఖర్చుతో మార్కెటింగ్ యార్డ్సు కొట్టి స్థలాల్లోకూడా ఎస్టాబ్లిష్ చేయడానికి వీలుకాని పరిస్థితి. మార్కెటింగ్ యార్డ్సు, మార్కెటింగ్ శాఖలు. గోడౌన్స్ లేనందువల్ల వ్యవసాయదారుల పంటలకు ధరలు లేకుండా నష్టపోతున్నారు. దీనికి టాప్ ప్రయారిటీ ఇచ్చి ఇంకా ఎక్కువగా డబ్బు ఎలాట్ చేసి రెండు మూడు సంవత్సరాలు ఫేజ్‌డు ప్రోగ్రాం తీసుకొని మార్కెటింగ్ యార్డ్సు, మార్కెటింగ్ గోడౌన్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఇందుకొరకే ఇప్పుడున్న ఎడ్వైజరీ బోర్డును స్టాట్యూటరీ బోర్డుగా చేయాలని అనుకుంటున్నాం. అందువల్ల అది లోకల్ బాడీ

క్రింద నిర్వహించబడి బ్యాంకులనుండి సదుపాయాలు పొంది మార్కెట్లు అభివృద్ధి చేసుకోడానికి అవకాశం ఉంటుంది. వచ్చే ఆరు మాసాల లోపల అన్ని మార్కెట్ల కేంద్రాలకు స్థల సేకరణ కార్యక్రమం చేయాలని ఆలోచిస్తున్నాం.

శ్రీ వై. వెంకట్రావు (వేమూరు) :— రైతులు ప్రొడ్యూస్ తెచ్చిన తరువాత అక్షన్ జరగకపోతే దాచుకోడానికి గోడౌన్సు సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల టాప్ ప్రయారటీ గోడౌన్సు నిర్మాణానికి ఇస్తారా? అందుకై ఎంత డబ్బు కేటాయించారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— మనకు అందుబాటులో ఉన్న నిధులలో గోడౌన్స్‌కు ప్రాముఖ్యం ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎస్. వెంకట్రావు :— మార్కెటింగ్ యార్డ్సు అభివృద్ధి చేయడం చాలా ముఖ్యమైన విషయం. ఇందులో సైట్ సెలక్షన్ పెద్ద హర్డిలుగా ఉంది. నేను కొవ్వూరు మార్కెటింగ్ కమిటీకి గత తొమ్మిది నెలలుగా చైర్మనుగా ఉన్నాను. సైట్ సెలక్ట్ చేసి పంపడం జరిగింది. హైదరాబాదు, ఎలూరు, గుంటూరు నుంచి మనుషులు వచ్చి కలవడం అనేది జరగడం లేదు. కనుక ఈ పాలసీ రద్దు చేసి ఎడిఎమ్‌కి అధికారం ఇచ్చే అవకాశం ఉందా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇటీవల సెమినారులో వారు సిఫార్సు చేసారు. డిప్యూటీ డైరక్టర్సుకు కాని అసిస్టెంటు డైరక్టర్కు కాని లాండ్ ఎక్విజిషన్ పవర్సు డెలిగేట్ చేయాలనే ఆలోచన ఉంది. అయితే ఇంకా ఫైనలైజ్ కాలేదు.

శ్రీ పి. శ్రీరామమూర్తి :— ప్రస్తుతం మార్కెటింగ్ కమిటీలను మూడు నాలుగు తాలూకాలకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసారు. 25-30 మైళ్ళనుంచి రైతు తన పంటను తెచ్చి మార్కెటింగ్ యార్డులో అమ్మాలంటే చాలా కష్టం. వారినుంచి లైసెన్సు ఫీజులు వసూలు చేస్తున్నారు. రైతులు తక్కువ ధరలకు అమ్ముకొని నష్టపోతున్నారు. గోడౌను సౌకర్యాలు, మార్కెటింగ్ సౌకర్యాలు అభివృద్ధి అయ్యేవరకు పది మైళ్ళవరకే లైసెన్సు ఫీజు వసూలు చేయాలి. రెండు మూడు తాలూకాల రావడం కష్టం కనుక సౌకర్యాలు ఏర్పాటు చేసేవరకు వారినుంచి ఫీజు వసూలు చేయకుండా చూస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— 1978 లోగా అన్ని మార్కెట్లను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకోవడం జరిగింది. ఇక ముందు రెండు మూడు తాలుకాలు ఒక మార్కెటు ఉన్న బైఫర్కేటు, ట్రైఫర్కేట్ చేసి ప్రతి తాలూకాకు ఒక రేటు పెట్టాలని నిర్ణయం చేయడం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ :— మార్కెటింగ్ కమిటీలు ఏ సర్వీసు చేయకుండానే లైసెన్సు ఫీజు వసూలు చేస్తున్నారు. అది నాచురల్ జస్టిస్‌కు విరుద్ధం. మార్కెటింగ్ కమిటీలు ప్రపోజల్సు పంపితే నెలల తరబడి హైదరాబాద్ నుంచి డిస్పోజల్సు కావడంలేదు. మంత్రిగారు మూడు సంవత్సరాలలో మొత్తం కంప్లీటు చేయాలని స్కీము పెట్టామంటున్నారు. ప్రతి మార్కెటింగ్ కమిటీలోను 10 లక్షల నుంచి 20 లక్షల వరకు నిలవ వుంది. ఈ మూడు సంవత్సరాల

కాలంలో ఆ డబ్బును కోఆపరేటివ్ బాంకులలో ఉంచినట్లయితే రైతులకు ఋణాలు దొరుకుతాయి. మూడు సంవత్సరాలలో ప్రోగ్రాం క్రింద మార్కెటింగ్ యార్డులు, స్టోరేజి సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ఒక ప్లాను సభ్యుల ముందు పెడతారా. అదీ తయారైనదా. ఈలోపే ఆ డబ్బును కోఆపరేటివ్ బాంకులో దాచడానికి అభ్యంతరము ఏమిటి?

శ్రీ పి. మహేంద్రనాథ్:—ఇదివరకే కేబినెట్‌లో తీర్మానం చేయడం జరిగింది. మార్కెట్లకు సంబంధించిన 30 శాతం నిధులను కోపరేటివ్ బాంకులలో పెట్టాలని నిర్ణయం చేయడం జరిగింది. అందుకు అభ్యంతరం ఏమీ లేదు. ఆదేశాలు ఇవ్వడంకూడా జరిగింది. రాష్ట్రస్థాయిలో కొన్ని పనులు సకాలంలో జరగడంలేదు అన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్‌ను పెంచాం. ప్రతి జిల్లాకు ఒక అసిస్టెంటు ఇంజనీరును వేయాలనే కోరినాం. ప్రభుత్వం ఆలోచనలో ఉంది డిప్యూటీ డైరక్టర్లను వేసాం. ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను ప్రాంతాల వారీగా వేయడానికి నిర్ణయం చేయడం జరిగింది. ఇకముందు కార్యక్రమాలు నిర్వహించడంలో ఎలాంటి ఆలస్యం వుండదని చెబుతున్నాను.

శ్రీ బి. బసప్ప:—చాలా ప్రాంతాలలో మార్కెటింగ్ కమిటీలు ఫంక్షన్ చేయడంలేదు. డబ్బు మాత్రం రవాణా చేసేవారి నుంచి వసూలు చేయడం జరుగుతోంది రైతులకు మాత్రం ఏమీ లాభం చేకూరడం లేదు. వెంటనే రైతులకు మేలు చేయడమో, వారినుంచి వసూలు చెయకుండా మానడమో చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్:—మార్కెటింగ్ ఫీజు రైతులనుంచి వసూలు చేయడం లేదు. కొనుగోలుదారులనుంచి మాత్రమే వసూలు చేస్తున్నారు.

శ్రీ సి. వి. కె. రావు:—ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎమెనిటీస్ క్రియేట్ చేయడానికి కొంత డబ్బు ఖర్చు చేస్తున్నాం అన్నారు. ఎంతవరకు క్రియేట్ చేస్తారో వివరాలు ఇవ్వగలరా?

శ్రీ పి. మహేంద్రనాథ్:—రాష్ట్రంలో 877 మార్కెటు కేంద్రాలు ఉన్నాయి. వారు ఏ కేంద్రం గురించి అడుగుతున్నారో చెబితే నేను ఏమైనా చెప్పగలుగుతాను చాలాచోట్ల స్థలాలు సేకరించాము గోడౌన్స్, ఆక్షన్ ప్లాటుఫారమ్స్ కడుతున్నారు.

శ్రీ సి. వి. కె. రావు:—వకన్న తిరిగి ప్రశ్న అడిగారు కనుక ఆదోని మార్కెటు విషయం చెప్పండి.

శ్రీ పి. మహేంద్రనాథ్:—అక్కడ గోడౌన్స్ కట్టాం. ఆక్షన్ ప్లాట్ ఫారం కట్టాం. ఆఫీసు బిల్డింగ్ ఉంది, ఆంధ్ర ప్రాంతంలో ఉన్న మంచి రెగ్యులేటెడ్ మార్కెట్లలో ఆదోని ఒకటి.

*శ్రీ జి. కోటయ్య:— ఈ మార్కెట్లు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటు చేయడానికా? అందులో బ్లాక్ మార్కెటుకూడా కలిసిందా?

శ్రీ పి. మహేంద్రనాథ్.—బ్లాక్ మార్కెటు జరుగకుండా ఉండడానికే వైట్ మార్కెటు ప్రవేశపెట్టడం జరిగింది.

శ్రీ పి పుల్లారెడ్డి —రాష్ట్రంలోని అన్ని మార్కెట్లలోను టెండరు సిస్టం ప్రవేశపెట్టాలనే ప్రతిపాదన ప్రభుత్వం ఎదుట ఉందా?

శ్రీ పి. మహేంద్రనాథ్:—వారి స్వస్థానమైన గద్వాలలో విజయవంతంగా నిర్వహిస్తున్నాం. ఆదోనిలోకూడా జరుగుతోంది.

శ్రీ ఎమ్ నాగిరెడ్డి —అక్కడ లక్షల రూపాయల డబ్బులున్నాయి, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులలో ఆ డబ్బు ఉంచితే రైతులకు అప్పులు ఇవ్వవచ్చు తరువాత కన్‌స్ట్రక్షన్ టైంలో తీసుకోవచ్చును. ప్రభుత్వం జీవో ఇవ్వని కారణంగా వారి ఆధ్వర్యంలోనే ఉంటున్నది డబ్బు అంతా. నరసరావుపేట మార్కెటింగ్ కమిటీవారు నాలుగు మైళ్ళకు ఎర్రి జెండాలు పెట్టి మార్కెటింగ్ కమిటీకి వచ్చి అమ్ముకోడానికి పూర్వమే డబ్బులు వసూలుచేసే కార్యక్రమం చేస్తున్నారు. నరసరావుపేట మార్కెటింగ్ కమిటీ గురించి ఇటువంటి కంప్లయింట్స్ వచ్చాయా? వస్తే ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ పి మహేంద్రనాథ్:—అధ్యక్షా, ఇప్పుడు ఇక్కడ మార్కెట్ 9—20 a.m.
అభివృద్ధి చేస్తున్నాము ఇంకా వ్యాపారం అంతా మార్కెట్ కేంద్రానికి తరలింప లేదు. అందువల్ల మార్కెట్ యార్డుకు అవతల ఏమైన వ్యాపారం జరిగితే జరిగి ఉండవచ్చును.

శ్రీ వంకా సత్యన్నారాయణ,—30% సెంట్రల్ బ్యాంకు వారు డబ్బు నిర్ణయించారని చెప్పారు. నిర్ణయం అయితే జరిగిందిగాని ఇప్పటికి గవర్నమెంటువారు జి. ఓ. ఇష్యూ చేయక పోవడం చేత సెంట్రల్ బ్యాంకులో డబ్బేలేదు. అది వాస్తవం కాదా?

శ్రీ పి. మహేంద్రనాథ్:—జి ఓ. ఇష్యూ అయింది. జి. ఓ. ను అన్ని కమిటీస్‌కి కూడా పంపించారు. కాని ప్రభుత్వ ఎక్స్‌చెకర్‌లో మాత్రమే నిలువ చేయాలని ఏక్టులో ఉంది. దీనిని సవరిస్తేగాని సాధ్యంకాదని ఒకమాట అంటున్నారు. అదికూడా చూస్తున్నాము. అవసరమైతే మార్కెటింగు డిపార్టుమెంటు నుండి వెంటనే ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి తీర్మానాన్ని అమలులో వచ్చేట్లు చూస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ:— మార్కెటు యార్డులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడు చేయాలని స్కీముయొక్క ముఖ్యమైన లక్ష్యం. అలాంటప్పుడు ప్రతి మార్కెటు యార్డుకి కావలసినటువంటి ఏరియా ఒకేసారి ఎక్వైర్ చేసి no profit no loss basis మీద అక్కడ ఉండే కమీషన్ వ్యాపారస్తులకు డిస్ట్రిబ్యూటు చేయటం రీజన్‌బుల్ వ్యవహారం. ఒకటి ఏమిటంటే ఈ భూమిని కొంతమాత్రం కొన్న తరువాత ఆ కొన్నదాంట్లో ఆక్షన్‌కి పెట్టినప్పుడు దాని ప్రక్కనే పొలము ఉన్న ఆయన 1500 రూపాయలది 7000 రూపాయలకు పాటపాడి దాని ప్రక్కదానికి వేల్యుయేషన్ తెచ్చుకోడానికి చేస్తున్నారు. ఇలాంటి స్పెక్యులేషన్‌కి స్కోపు ఇస్తూంది కాబట్టి వెంటనే మొత్తం కావలసిన ఏరియాను ఒకేసారి ఎక్వైర్ చేసి no profit no loss basis మీద ఇవ్వడానికి సిద్ధమవుతుందా? రెండవది ఈ మార్కెటింగు యార్డులో ఉండేటటువంటి ఇదివరకు రిజిస్టర్డు వ్యాపారస్తులనే తీసుకువచ్చి వాళ్లకు ఎలాటుమెంటు కనుక చేసినట్లయితే బిజినెసు మామూలుగా చేసుకుంటారు. దీంట్లో కొత్తగా రిజిష్టరు చేసుకొని రావచ్చునని క్లాజు పెట్టారు కాబట్టి స్పెక్యులేటర్సుకు

కూడా ప్రవేశం ఇస్తున్నారు. నామినల్‌గా మాత్రం కమీషను వ్యాపారిగా రిజిస్ట్రేషన్ చేసుకొని స్పెక్యులేషను జేస్తారు కాబట్టి ఈ రెండూ ఎవాయిడు జేయటానికి తగిన శ్రద్ధ తీసికొని ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ప్రొవైడు జేయటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ పి మహేంద్రనాథ్ — వెంటనే తగు శ్రద్ధ తీసుకుంటామండి

శ్రీ ఎన్ వెంకటరత్నం·—మా ప్రశ్న అది కాదు. పల్లెటూరు నుంచి సరకు మార్కెట్ యార్డుకు వచ్చేసి అక్కడ అమ్మకం జరిగినట్లయితే అక్కడ సెస్సు వసూలు చేయడం ధర్మమే కాని ఇప్పుడు ఏమి జరుగుతోంది అంటే ఊరు చివరలోనే ఇది పెట్టి అక్కడ వచ్చే సరకు ప్రతి దానికి కూడా సెస్సు వసూలు చేస్తున్నారు అది కమిటీకి వచ్చినా రాకపోయినా సరే అట్లా ప్రయివేటుగా అమ్ముకునే వారిదగ్గరనుంచి కూడా సెస్సు వసూలు చేస్తున్నారు మరి అటువంటి విధానం చట్టంలో లేదు కాని ఇప్పుడు ప్రతిచోట జరుగుతోంది. ఒక్క నర్స రావుపేట కమిటీయే కాదు. ఆ విషయంలో ప్రభుత్వం ఏమైనా పరిశీలన చేస్తుందా?

9 శ్రీ పి మహేంద్రనాథ్:— అధ్యక్షా, ఇప్పుడే నేను మనవి చేశాను 178 లోగా యావత్తు మార్కెట్ కేంద్రాలకు స్థలాలు నేకరించి వ్యాపారం. అంతా ఈ మార్కెట్ కేంద్రాలకి తరలించాలని ప్రభుత్వ నిర్ణయం జరిగింది. ఈ లోపల అవుట్ సైడుది మార్కెట్ యార్డు ఎవరైతే లైసెన్సు హోల్డర్సు వ్యాపారం చేస్తున్నారో వారితో మాత్రమే ఈ ఫీ కలెక్టు చేయడం జరుగుతుంది దానిని 800 తక్కువ వ్యాపారం చేసేవారికి అసలు ఈ ఫీ కలెక్షన్ వర్తించదు. దానికి మినహాయింపు ఉన్నది.

శ్రీ జి వి రత్తయ్య (తాడికొండ)·—అధ్యక్షా, ఇప్పుడు మన రిజర్వు బ్యాంక్ బిల్ మార్కెటింగు స్కీము ఒకటి ఉంది. మన ప్రభుత్వం కనుక దానికి అండర్ టేకింగు ఇచ్చి కమొడిటీవైజ్‌గా కనుక బిల్లు మన గవర్నమెంటు అండర్ టేకింగ్ ఇస్తే మనం ఇమీడియట్‌గానే జేయడానికి వీలుంటుంది. వ్యాపారస్థులు కనుక మనకి మార్కెట్ యార్డుకి ఉన్నటువంటి బ్యాంకు గ్యారంటీ ఇస్తే అవసతి ఏర్పడుతోంది. చురుకుగా వ్యాపారం జరగడానికి ఫెసిలిటీ ఏర్పడుతుంది అట్లాంటిది ఏమైనా మంత్రిగారు ఆలోచించుచున్నారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ —అందుకొరకేనండి ఇటీవల మంత్రివర్గం వారు ఈ ఫండ్సు కోఆపరేటివ్ బ్యాంకులో పెట్టినట్లయితే దానిని ఉపయోగం చేసుకోవచ్చునని ఒక నిర్ణయం తీసుకున్నారు.

### Establishment of a Boat Building Yard in Srikakulam District

74—

*6711–Q. Sarvasri B Hariyappadu and V. Narsimha Rao ·—Will the Minister for Fisheries be pleased to state :

(a) whether any proposal is under consideration of the Government to establish a boat building yard in Srikakulam district which is a coastal region to manfacture suitable boats for fishermen,

(b) if so, whether the Government are proposing to establish the same at Kalingapatnam ; and

(c) the number of fishermen who recived training in operating mechanised boats, the number of them to whom mechanised boats, were given and the number of machanised boats given?

The Minister for fisheries ( Sri D Muniswamy ) :—(a) No, sir.

(b) Does not arise

(c) The number of fishermen boys trained at the Fisheries Training Instute, Kakinada, in 24 batches up to June 1975 was 543 and out of them, 191 trained Fishermen were given mechanised boats on hire purchase basis with a subsidy of 50% on the cost of engine and 12 1/2% on the coast of the hull.

శ్రీ. సి. వి. కె. రావు — ఇప్పుడు కాకినాడలో ఒక బోటు యార్డు ఉన్నది. దాని కెపాసిటీ కూడ ఇన్‌క్రీస్ చేయడానికి ప్రభుత్వం కార్పొరేషన్‌కి అవసరంగా సహాయం చేయడానికి పూనుకుంటుందా? ప్రభుత్వం దగ్గర డబ్బు లేకపోతే ప్రపంచ బ్యాంకునుండి, ఇతర ఆర్థిక సంస్థలనుండి డబ్బును సేకరించి దానిని అభివృద్ధి చేయడానికి పూనుకున్నట్లయితే ఈ మెకనైజ్డ్ బోట్స్ సదుపాయం రాష్ట్రంలో ఫిషర్‌మన్ అందరికి కూడా కలుగజేయడనికి వీలు అవుతుంది. అందుచేత ఎటువంటి చర్య తీసుకో దలచారో మంత్రిగారు వివరిస్తారా?

Sri D Munuswamy .— On 1-10-74 the entire boat building yard has been given to the Fisheries Corporation. Just now the hon Member has asked whether Government is taking care with regard to the expansion of this and provide mechanised boats to the fishermen community This is also under the consideration of the Government Very recently we contacted the financial institutions to give the necessary financial help to the boat building yard for its further development.

Sri Ch Parasuram Naidu —In answer to (a) the Hon'ble Minister was pleased to say "No" I request him to state whether even now the Government will consider establishing a boat building yard in Kalingapatnam where and around which there are fishermen living on the profession very much and it is necessary to give them some facility and amenity for carrying on their activity.

Sri D Munuswamy.— I said for (a) "No" because now we are not having financial resourcss We are having a boat building yard at Kakinada and even to develop is in all respects we are trying our best to get financial help from financial inistitutions When we are sound enough financially we will definitely think over that.

శ్రీ పి శ్రీరామమూర్తి —(సి)లో ఎంతమందికి బెస్తవారికి మరపడవలు నడిపే ట్రైనింగు ఇవ్వడం జరిగింది వారికి ఎన్ని పడవలు ఇచ్చారో చెప్పారు. అయితే శ్రీకాకుళం జిల్లాలో 150 మైళ్లు పీకోస్టు ఉన్నది. అక్కడ బెస్తవాళ్లకి మాక్సిమమ్ ట్రయినింగు ఇచ్చి కోపరేటివ్ సొసైటీస్ అయినా ఫారం చేసి మర బోట్లు సప్లయి చేయవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీధ ఉంది. కనీసం దానినైనా ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి. మునుస్వామి,—అధ్యక్షా, ఈ మధ్యనే ఈ బోట్సు ఎలాట్ చేయడంలో కూడా We have given priority to fishermen cooperative societies and specially from Srikakulam district every time we are selecting 3 candidates from the fishermen community for training in the institute.

శ్రీ డి శ్రీరామమూర్తి,—ట్రయినింగు ఇచ్చేటటువంటి వారికి బోట్సు కూడా సప్లయిచేయమని రిక్వెస్టు చేస్తున్నాము. దీనిని గురించివారు చెప్పలేదు అధ్యక్షా.

శ్రీ డి. మునుస్వామి:—అధ్యక్షా నేను ఇచ్చిన ఆన్సర్ సి లో ఇంతవరకు 191 ఫిషర్‌మన్ స్టూడెంట్స్‌కి ఇచ్చామని చెప్పాను దాంట్లో శ్రీకాకుళం జిల్లా వాళ్ళు-కూడా ఉన్నారు.

శ్రీ పి.సన్యాసిరావు:-ప్రధానంగా మంత్రిగారు ఈ ఫిషింగును యాంత్రికం చేయాలని దానితో కొంత మందికి ఇచ్చారు. అసలు రాష్ట్రం మొత్తం మీద ఫీషర్ మెన్ ఎంతమంది? మిగతా ప్రజలకు కర్రబోట్లు కావాలి. మేరకు ప్రభుత్వం సప్లయి చేస్తుంది. అందరు డబ్బు ఇచ్చి కనుక్కోలేరు. ఒక్కొక్క బోటు 2 లక్షల రూపాయలు. అందుచేత సామాన్యమైన ఫిషర్ మన్ కొనలేడు. పెద్దవారు యాంత్రిక బోట్లు నడుపు కుండేట్లు మీచేప్పుడు సామాన్యులకు చిన్న బోట్లతో నడిపించడానికి ప్రభుత్వానికి ఏమైన స్కీము ఉందా? అది లేనప్పుడు ఈ కుటుంబాల యొక్క పరిస్థితి ఏ విధంగా బాగుపడటానికి అవకాశం ఉంటుందనేది ప్రభుత్వం ఎప్పుడైనా ఆలోచించిందా

* డి. మునిస్వామి — ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటిస్ ప్రతి జిల్లాలో ఉన్నాయి. ఈసొసైటిస్‌కు మేము హెల్పు ఇస్తున్నాము. సెంట్రల్ బ్యాంకు వారు కూ లోన్స్ ఇస్తున్నారు. దీనివల్ల వారికి ఉండే చిక్కులు తొలగడానికి వీలుంది.

శ్రీ పి. సన్యాసిరావు :— రెండులక్షల విలువగల బోట్లు ఇస్తున్నారు. మామూలు ఫిషర్‌మన్ తన ఫామిలీ వాళ్లు కనీసం ఉన్న కర్ర బోట్లు 5 హార్స్‌పవర్ 2 హార్స్‌పవర్ మెషిన్ తగ్గించి తొందరలో అతను పట్టగలిగేట్లు అతనికి శ్రమ తగ్గేటట్లు, తక్కువలో పెట్టుబడి పెట్టి చేయడానికి వీలు అయ్యేట్లు చూడ్డానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచించిందా?

Sri D. Muniswamy:—We are definitely going to consider this issue, sir.

### STARTING OF MILK POWDER FACTORY IN NELLORE DISTRICT

75—

* 6334 Q.—Sri Pellakuru Ramachandra Reddy :—Will the Minister for Animal Husbandry be pleased to state

(a) whether there is any proposal with the Government to start a milk powder factory in Nellore District : and

(b) if so, when will it be started ?

The Minister for Animal Husbandry (Sri S. Venkatrama Reddy :—(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి:— నెల్లూరు జిల్లాలో ఎన్ని పాలు సేకరించబడుతున్నవి? మిగులుతున్నవా? వాటిని ఏమిచేస్తున్నారు?

శ్రీ యస్. వెంకట్రామారెడ్డి:— 8,000 లీటర్లు నెల్లూరు జిల్లాలో ప్రొక్యూర్ చేస్తున్నాము. 6,000 లీటర్లు అక్కడే ఖర్చు అవుతున్నవి. 2,000

లీటర్లు విజయవాడకు తీసుకువస్తున్నాము. కానీ ఇంకా పెంచాలని ప్రయత్నము చేస్తున్నాము. 12,000 లీటర్ల కెపాసిటీకి పెంచాలని ప్రయత్నము నిన్న కూడా 7.710 లీటర్లు ప్రొక్యూరు చేశారు.

శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి —హైదరాబాదులో పాలపొడి ఫ్యాక్టరీ వుంది. విజయవాడలో ఫ్యాక్టరీ వుంది గుంటూరులో పాలపొడి ఫ్యాక్టరీ పెట్టాలని అన్నారు. నెల్లూరు జిల్లా కూడా పాడిపంటలకు ప్రసిద్ధమైనపుడు అక్కడకూడా పాలపొడి ఫాక్టరీని ఎందుకు స్థాపించకూడదు?

శ్రీ యస్. వెంకట్రామారెడ్డి — తమకు కూడ తెలుసు. కావలిలో ఒక యూనిట్ ని శాంక్షన్ చేశారు 12 000 లీటర్ల కెపాసిటి వుంది. దానిని 20,000 లీటర్ల కెపాసిటీకి పెంచాలని ప్రయత్నము చేస్తున్నాము. పోయిన సంవత్సరం 3 లక్షలు యిచ్చాము. ఈ ప్లానులో 4 లక్షలు పెట్టాము. సర్వత్రా ప్రయత్నము చేస్తున్నాం! కాని పాలు లేవనే అనుమానములో ఆలోచన చేయడము లేదు. అటువంటి పరిస్థితి వచ్చిననాడు తప్పనిసరిగా పెట్టాలనే ప్రయత్నము. గుంటూరు గురించి సభ్యులు చెప్పారు. అపరేషను ఫ్లడ్ క్రింద సంగంజాగర్లమూడిలో మొదలు పెట్టారు. అది కేంద్ర ప్రభుత్వానిది. ఇది డెయిరీ డవలప్ మెంటు శాంక్షన్ చేసినది. 9. 30 am.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### COMMISSIONING OF LOWER SILERU ETC. POWER PROJECT

75—A

S No Q —7727-G-Sri N. Sreenivasul Reddy :—Will the Minister for Power and B C W be pleased to state

(a) when the Power Projects at Lower Sileru, Srisailam, Nagarjunasagar, Kottagudem and other two units will be commissioned to produce electricity ; and

(b) the expenditure incurred so far for the said projects and the amount yet to be required for their completion ?

The Minister for Power (Sri G Rajaram) —(a) The following is the programme for commissioning the Power Projects

1. Lower Sileru (4 X 100 MW)
   First Unit : February 1976.
   Second Unit · Four or five months later.
   3rd and 4th Unit. 1977–78
2. Nagarjunasagar Hydro Electric
   Scheme (1 X 110 MW): April–June 1977
3. Kothagudem Stage IV
   (2 X 110 MW)
   First Unit September 1976
   Second Unit: March 1977
4. Srisailam Project:

| | |
|---|---|
| 1st Unit | 8/78 |
| 2nd Unit | These units will be commissioned at |
| 3rd Unit | 6 months intervals thereatter. |
| 4th Unit | |

(The above programme can be achieved only if adequate funds are made available)

| (b) | | Amount Spent so far (Rs. in crores) | Amount required for completion (Rs in crores) |
|---|---|---|---|
| 1. | Lower Sileru Project | 71 69 | 23 81 |
| 2 | Nagarjunasagar Projeet | 1 25 | 14 35 |
| 3. | Kothagudem Stage IV | 26 41 | 50 79 |
| 4. | Srisailam Project | 62 30 | 112 70 |

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి -అధ్యక్షా, ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి విదేశాల సహాయాన్ని అర్థించారా ? అర్థించి వుంటే యేయే దేశాలను ఏ రూపంలో అర్థించారు కేంద్ర ప్రభుత్వము ద్వారా ఉత్తరప్రత్యుత్తరములు జరుపుతున్నారా లేక వేరుగానే జరుపుతున్నారా ?

శ్రీ జి రాజారాం —మనము నేరుగా కరస్పాండెన్స్ చేయడానికి వీలులేదు. శ్రీశైలం ప్రాజెక్టు కొరకు కేంద్రప్రభుత్వం ద్వారా సౌధీ అరేబియాను డబ్బు సహాయం కొరకు అర్థించిన మాట వాస్తవము. వారి బ్యాంక్ ఏజెన్సీగా వున్న జర్మను ఎక్స్‌పర్ట్సు వచ్చి చూసి వెళ్ళారు. అది ఇంకా ఫైనలైజేషను ప్రాసెస్‌లో ఉంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి -సౌదీ అరేబియానే అర్థించారా? లేక ఇతర దేశాలను కూడ అడిగారా ? ఏ యే దేశాలను అడిగారు ?

శ్రీ జి. రాజారాం -ఇంతవరకు ఒక్క శ్రీశైలం ప్రాజెక్టు కొరకు సౌదీ అరేబియానే అర్థించడం జరిగింది. మిగతా దేశాలను ఇర్రిగేషను ప్రాజెక్టుకోసం అడిగాము.

శ్రీ యన్. వెంకటరత్నము -శ్రీశైలం ప్రాజెక్టులో 110 మె వాట్ల చొప్పున 4 యూనిట్సు చెప్పారు. మొత్తము 7 యూనిట్లా, లేక 11 యూనిట్లా, 11 యూనిట్లను ఎక్స్‌పాండ్ చేయడానికి ప్రపోజల్ వున్నట్లు వుంది. ఎప్పుడవుతాయి ?

శ్రీ జి. రాజారాం:-అల్టిమేట్ గోల్ 110 మె.వాట్లా ఒక్కొక్క యూనిట్.

శ్రీ సి.వి.కె. రావు: —మంత్రిగారు 1976, 77,78,79 అని 4 సం.ల ప్రోగ్రాం యిచ్చారు. అంటే 1979 వరకు దేకుతాం. దీనికి అర్థిక సహాయం కావాలి కదా. దీన్నిగురించి ఎటువంటి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు 1979 వరకు ఈ గవర్నమెంటు వుంటుందా? వుండకపోతే తరువాత వచ్చేవారికి అర్థిక యిబ్బందులు లేకుండా ఎటువంటి చర్యలు సూచిస్తున్నారు ?

శ్రీ జి. రాజారాం: — 1979 వరకు ఈ గవర్నమెంట్ వుంటుంది. మేము కూడ వుంటామని మనవిచేస్తున్నాము. ప్లాన్ ప్రకారం పోతున్నాము. ఏ సం. రంలో ఎంత ఖర్చు పెట్టాలనేది చెప్పాను. 1978-79 నాటికి శ్రీశైలంయొక్క 4 యూనిట్లు పూర్తి అవుతాయని మనవిచేస్తున్నాను.

Sri A Sriramulu :–Sir, this is supposed to be the programme of commissioning all these projects Is this a tentative programme or final because we have read in the Papers that the Lower Sileru would be commissioned by August 1975. Later we were told it would be commissioned in December or January Now we are told that it would be commissioned in February 1976 There does not seem to be any consistency with regard to the proclamations of our Power Minister Therefore, we would like to know whether this is provisional or final ?

Sri G Rajaram —So for as the Government is concerned, it is the desire of the Government to commission these projects as per schedule But some time some obstacles or some obstructions come in the way. We cannot help For instance, the Lower Sileru Unit which was supposed to be commissioned in the month of August-September 1976 itself could not be done because there was such a heavy rain in that area. Normally the rainfall is only 49 to 50 inches· But this year it is 115 inches So, no work is carried out in this phase. Therefore, some delay has occured but it is the intent of the Government that we stick up to this programme firmly.

శ్రీ ఎన్ వెంకటరత్నం —ఈథర్మల్ స్టేషన్సుకు సంబంధించి కాని, హైడ్రో స్టేషన్సుకు సంబంధించి కాని త్రెమన్డస్ పని జరుగుతున్నది అందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి మనం తెచ్చుకొనే మెషినరి మన దేశంలోనే తయారవుతున్నాయా, లేక ఇతర దేశాల నుండి వస్తున్నాయా? ఏ ఏదేశాల నుండి ఏ ఏ యూనిట్సుకు తెచ్చుకుంటున్నాము.

శ్రీ జి. రాజారాం.– ఇప్పుడు కమిషన్ కాబోతున్న లోయర్ సీలేరుకు. they are from the U S S R and the rest are being manufactured in India now

శ్రీ ఎన్. వెంకటరత్నం:– కొత్తగూడెంలో...

శ్రీ జి.రాజారాం:—అన్నీ భారతదేశంలో తయారైనవే. ఒక్క లోయర్ సీలేరుకు మాత్రమే తెప్పిస్తున్నాము.

Sri A Sriramulu:—Very recently the Chairman of the Electricity Board went to Japan Is it in the connection with some of these projects, What exactly was the purpose of his Commission to Japan?

శ్రీ జి. రాజారాం – లోయర్ సీలేరు కమీషన్ చేయడానికి హైటెన్షను ట్రాన్స్ ఫార్మర్స్ అవసరం ఉన్నాయి. అవి జపానుకు ఆర్డరు చేశాము. జపాను వారి ఖ ్చ మీదనే వెళ్లి చూసివచ్చారు.ఎప్రూవ్ అయింది. వచ్చాయి.

## MATTERS UNDER RULE 341

### re. (1) Inadequate godown facilities at MIRIYALAGUDA AND HUZOORNAGAR AREAS

*శ్రీ బి రామశర్మ :—అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ లో వున్న బాయిల్డ్ రైస్ మిల్స్ లో మిరియాలగూడా రైస్ మిల్ ఒకటి. ఈ రైస్ మిల్లులో 15 వేల

టన్నులు మాత్రమే నిల్వచేయగల గోదాము సౌకర్యం వున్నది. అక్కడ 80 వేల టన్నుల ధాన్యాన్ని ఎఫ్ సి ఐ. వారు సేకరించి ఆ గోదాములలో నిల్వచేసే వీలు లేక బయట వుంచడంవల్ల వర్షాలకు తడిసి, ఎండకు ఎండి ధాన్యం అంతా పాడై పోయింది. ఇందువల్ల వచ్చిన నష్టాన్ని ఎఫ్ సి. ఐ వారు కొనుగోలు దారుపై వేస్తున్నారు. అంత పెద్ద మిల్లుకు సరిపడినంత గోడౌన్స్ ఏర్పాటు చేయకపోవడంలో ప్రభుత్వం ఎంత నిర్లక్ష్య వైఖరితో వున్నదో తెలుస్తున్నది. ఇందువల్ల ప్రజలకు, రైతులకు ప్రభుత్వం పట్ల ఎలాంటి అభిప్రాయం కలుగుతుందో గ్రహించాలి. ఈ రకంగా ఏర్పడిన తరుగువల్ల వినిమయదారుకు సప్లయి చేసే రేటులో క్వింటాలుకు 40, 50 రూపాయల తేడా వస్తున్నది. హుజూర్ నగర్ లో బయట వుంచిన ధాన్యం ఎలా వున్నదో ఆంధ్రజ్యోతి పత్రికలో ఫోటోలతో సహా ప్రచురించబడింది. ఈరకంగా ధాన్యం పాడై పోతూ నష్టం వస్తుంటే అధికారులు ఏమి చర్య తీసుకొంటున్నారో తెలియడం లేదు. ఈ ధాన్యం నష్టపడకుండా వుండటానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నదో మంత్రిగారు ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

9-40 a.m. Sri Challa Subbarayudu :—Sir, this year the procurement in Nalgonda District is heavier than during previous years. So far, the collections are 25,000 tonnes of rice under Mill levy and 24,000 tonnes of rice under Producers' Levy. The capacity of the godowns at Miriyalaguda is as follows:

a) Godowns .. 5,765 Matric Tonnes
b) Silos .. 5,600 ,,

There are no godowns at Huzoornagar.

The stock position at Miriyalaguda and Huzoornagar are as Below:

| Miriyalaguda | | Rice in tonnes | Paddy in tonnes |
|---|---|---|---|
| ,, | Inside godowns | 6,704 | .. |
| ,, | Inside Silos | . | 4,096 |
| ,, | In open | 2,400 | 8,725 |
| | Total | 9,104 | 12,821 |
| Huzoornagar in open | | Nil | 403 |

Due to heavy procurement and acute shortage of covered accommodation, the paddy stocks have to be stored in the open on wooden crates and covered with ploythene covers taking all precautions. Such storage has become invitable due to heavy procurement. As a measure of facility to the millers and ryots even mill levy is being recieved in the shape of paddy which has occupied more space than the rice necessitating open storage. Miriyalaguda aud Huzoornagar have also been declared as paddy purchase centres for Producer's levy and price support operations, as a facility to the ryots of the area.

This year there are no damages to stocks and storage is being done scientifically whether inside godowns or in open. Last year (1974–75) about 13,000 tonnes MT. were stored in open space at these centres. Out of this quantity 74 tonnes of paddy was affected by rain and after salvaging and reconditioning of these stocks a quantity of only 9 tonnes was rendered as unfit for human consumption The stock which become unfit was offered to the State Government as a Poultry feed

The open stocks have been kept over wooden crates covered with polythene covers and for further safety husk bags/Tarpaulins are placed on top layers, with appropriate dome formation to avoid entry of rain water All precautions are being taken to avoid damages by weather conditions The stocks are also treated with chemicals to control infestation.

To cope with the increased paddy production in the area, the Food Corporation of India has undertaken construction of a 10,000 tonne godown and 15,000 tonne plinths at Miriyalaguda and Suryapet. Collectors have been advised to secure private godowns.

The open storage has necessitated by the following reasons:

1 Heavy Procurement.

2 Sluggishness in movement of rice on Central Pool account to places outside the State because of reluctance on the part of deficit States to receive stocks.

3 Storage of about 1,50,000 tonnes of Wheat under Central Pool in various godowns in the State.

శ్రీ యం. నాగిరెడ్డి :—మంత్రిగారు తమ స్టేటుమెంటులో వర్షానికి తడిసిన మాట వాస్తవమే కాని 9 టన్నులు మాత్రమే హ్యూమన్ కన్జమ్షన్‌కు వీలు లేకుండా పోయిందని చెప్పారు. ఒకసారి వర్షానికి తడిసిన తరువాత మనుష్యులు వాడినా చెడిపోయిన బియ్యం వాడినట్లే. లెక్క 9 టన్నులు మాత్రమే చెడిపోయాయన్నది వాస్తవం కాదు మిగిలిన బియ్యం ఏ ఫెయిర్ ప్రైయిస్ షాప్‌కో ఇస్తే కొనుక్కున్న వాళ్ళు ఎలాగో తింటారు. తడిసిన వాటిని అమ్మటం అనేది మంచిది కాదు. అందుకు ఇకముందు తీసుకొనే గట్టి చర్య ఏమిటి?

శ్రీ సి హెచ్ సుబ్బారాయుడు :—దీనికి గోడౌన్ ఫెసిలిటీస్ ఎక్కువ చేస్తే తప్ప వేరే సొల్యూషన్ లేదు. ఈ సంవత్సరం చాలా ఎక్కువగా ప్రొక్యూర్‌మెంట్ జరిగింది. పర్చేజింగ్ సెంటర్స్ ఓపెన్ చేయవలసివుంది. Kerala, Maharashtra and West Bengal are refusing to take on account of Shortage of godowns. F. C I is not in a position to move the stocks from here. ఈ సంవత్సరం 5 లక్షల టన్నులు ప్రొక్యూర్ అయినది. లాస్ట్ ఇయర్ it was nearly 3 lakhs tons. We cannot but store in open places and we are taking necessary precautionary measures to avoid any damage.

శ్రీ వంకా సత్యనారాయణ :—మేము ఎస్టిమేట్స్ కమిటీతో వెళ్ళినప్పుడు స్వయంగా చూశాము ముందుగా మాకు చూపటానికి నిరాకరించారు, తరువాత

ఎలాగో వెళ్ళాము. టన్నుల కొలది పాడైపోయిన బియ్యం బైట పారబోశారు. ప్రభుత్వానికి ఇలాంటి రిపోర్టు ఎలావచ్చిందో కాని పశుగ్రాసానికి కూడా పనికి రాకుండా బయట పారబోశారు. మంత్రిగారు మరల చెకప్ చేయించండి. కనీసం వంద టన్నులు పారబోసి వుంది. తగల పెడుతున్నారు. మెంబర్స్ అందరం ఏకగ్రీవంగా ఫీల్ అయ్యాము మంత్రిగారు సర్ప్రైయిజ్ చెక్ చేయండి.

శ్రీ సి హెచ్ సుబ్బారాయుడు —చెక్ చేయటానికి ఆక్షేపణ లేదు ఈ స్టేటులోనే కాదు, ఇతర స్టేట్స్‌లో కూడా ఓపన్ ప్లేస్‌లో స్టాక్ చేయడం జరుగుతూవుంది This has become a normal feature on account of the shortage of godowns- If there is any negligence, we will look into it.

శ్రీ సి. దాస్ (సత్యవీడు) :—ప్రొక్యూర్ మెంటు చేసి నిలవచేసేదానికి గోడవున్లు-లేకపోతే ప్రొక్యూర్ మెంటు ఎందుకు చేయాలి ప్రొక్యూరు చేసి. ది సక్రమంగా చేయలేనపుడు ప్రొక్యూర్ మెంటు ఆపుచేయడము మంచిదికదా ? వంకా సత్యనారాయణ చెప్పినట్లు మిరియాలగూడా ఫుడ్ కార్పొరేషన్ గొడౌన్ చూసినపుడు అక్కడ చాలా ఘోరంగా ఉంది రైతులదగ్గర గోలపెట్టినా వసూలు చేసినటువంటి ధాన్యం వృధా చేయడము న్యాయము కాదు అందువల్ల ప్రొక్యూర్ మెంటును ఆపుచేస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు .—ప్రొక్యూర్ మెంటు నిలిపే సమస్య లేదు. క్రొత్తగా పర్చేజింగ్ సెంటర్లు ఓపెన్ చేయమని రైతులు గోల పెట్టడమువల్ల ఓపెన్ చేసిన సెంటర్స్‌ను యిపుడు నిలుపుదల చేయడము సాధ్యము కాదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మంత్రిగారు చాలా వాల్యువబుల్ సమాచారం యిచ్చారు. మన రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా యీ ధాన్యం గిడ్డంగులు లేక పాడవుతోంది అన్నారు. రైతుల వద్దనుంచి జబర్‌దస్తీగా వసూలు చేసిన ధాన్యము యిలా పాడవుతుంటే ప్రజలు ఏమనుకుంటారు. వారికి మీమీద ఉన్న సెంటిమెంటు దెబ్బతింటుందికదా ? అక్కడ ఓపెన్ స్పేస్‌లో పెట్టి క్రాప్ పాడుచేయడము ఇతర రాష్ట్రాలలో చేస్తున్నారు కాబట్టి యిక్కడా అట్లాగే జరుగుతోంది అని చెప్పడము ప్రజలు చాలా సీరియస్‌గా తీసుకుంటారు మంత్రులు యిటువంటి సమాధానాలు చెప్పకుండా చూస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—క్రాపు పాడుచేస్తామని చెప్పలేదు. కాకపోతే ఓపెన్ స్పేస్‌లో స్టాకు చేయడము జరిగిందని యిట్లా యితర రాష్ట్రాలలో కూడా చేస్తున్నారని చెప్పాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి —అధ్యక్షా గవర్నమెంటు డబ్బు కాదు యిది ఇది పేదప్రజలు, వ్యవసాయ కూలీలు, కార్మికులు కష్టపడి సంపాదించుకొని మీకు యిచ్చిన డబ్బు. వందలకొలది ధాన్యము బస్తాలు ప్రొక్యూర్ చేసి కళ్లాలలో పోసి గోడవులు లేక ఎండకు, వానకు తడిసేట్లు చేసి పాడు చేయడము ప్రజలు సొమ్మును వృధా చేయడము మంచి పద్ధతి కాదని నేను డిమాండు చేసి అడుగుతున్నాను. వాటిని సరైన పద్ధతిలో పెడతారా?

శ్రీ జె వెంగళరావు — మనుషులను సరయిన పద్ధతులలో పెట్టగలము గాని బియ్యాన్ని సరయిన పద్ధతిలో ఎట్లా పెడతామండి

శ్రీ ఎం నాగిరెడ్డి —అధ్యక్షా మంత్రిగారు రైతు అయితే వారికి రైతుల 9-50 a m·
కష్ట సుఖాలు తెలుస్తాయి

ఒక గౌరవ సభ్యుడు — మంత్రిగారయితే

శ్రీ ఎం నాగిరెడ్డి.— కేంద్ర ప్రభుత్వము మన రాష్ట్రమును ధాన్యము అడుగుతున్నపుడు మీరు కేంద్ర ప్రభుత్వము డైరెక్షన్ తో మీరు లేవి వేసి ధాన్యము ప్రొక్యూరు చేస్తున్నపుడు మన ధాన్యము పాడవకుండా మీరు భారత ప్రభుత్వము వారితో సంప్రదించి కావలసిన గిడ్డంగులు కట్టించుటకు ఏర్పాట్లు చేయవచ్చునుకదా? కేంద్రప్రభుత్వము అలా చేయని పక్షములో మనం యీ పాడయే సరుకు మేరకు లేవీని అపు చేయవచ్చునుకదా? యీ వచ్చిన నష్టము జాతీయ నష్టముగా రాష్ట్రానికి కూడా నష్టము అని భావించి వెంటనే చర్యలు తీసుకుంటారా?

శ్రీ జె వెంగళరావు — ఇది ఎవరినీ నష్టపరచడము కాదండి. మన రాష్ట్రములో ధాన్యము నిలవచేయడానికి గిడ్డంగుల కెపాసిటీ 5 లక్షల టన్నుల వరకూ మాత్రమే ఉంది, కాని ధాన్యం 9 లక్ష టన్నుల వరకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు ప్రోక్యూర్ చేస్తున్నారు ఈ సంవత్సరము సీజన్‌లో 8 లక్షలు ప్రొక్యూర్‌మెంటు టార్గెటు అయితే 5 లక్షల టన్నులు ప్రొక్యూర్ అయింది క్రిందటి సంవత్సరము స్టాకు 75,00 టన్నులు మనదగ్గర నిల్వ వుంది. సెంట్రల్ పూల్ లో రవాణాలకు యిబ్బంది రావడమువల్ల ఇతర రాష్ట్రాలలో డిమాండు తగ్గింది ఇపుడు యీ గోడవునుల కెపాసిటీ గురించి సెంట్రల్ గవర్నమెంటుకు వేర్ హవుసింగ్ కార్పొరేషనుకు వ్రాసాము కనీసము 10 లక్షలు, 15 లక్షలు కెపాసిటీ ఉన్న గోడవునులు కట్టాలని వ్రాయడము జరిగింది. మీరు ఎంత ఆందోళనగా ఉన్నారో మేము కూడా అంతకంటె ఎక్కువ ఆందోళనతో ఉన్నాము; ఈధాన్యాన్ని యిలా వృధా చేయడము నేషనల్ లాసుగా భావించుమని కేంద్రప్రభుత్వము వారితో చెప్పడము జరుగుతోందని మనవిచేస్తున్నాను

శ్రీ సి. దాస్ మీరు ఎంత ఆందోళనతో చెబుతున్నారో మేముకూడా అంతే ఆందోళనతో ఉన్నామంటున్నారు. కేంద్రప్రభుత్వమువారు అడిగినపుడు ఏ స్టేట్‌లో డెఫిసిట్ ఉందో ఆస్టేట్‌కు ధాన్యాన్ని సప్లయి చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వమువారు యీ విషయములో పదేపదే వత్తిడి చేస్తున్నపుడు మన దగ్గర ఉన్న బియ్యము పంపిస్తున్నారు. బాగానే వుంది. అటువంటపుడు కేంద్రప్రభుత్వము వారిని వత్తిడి చేసి మనదగ్గర బియ్యము పంపించాలని అడిగినపుడు దానికి తగినటువంటి గిడ్డంగులను కట్టే ఏర్పాటు చేస్తారా?

మిస్టర్ స్పీకర్.—అది పేరా 8 లో దానికి సమాధానం ఉంది.

శ్రీ జె. వెంగళరావు: — వంకా సత్యనారాయణగారికన్నా, నాగిరెడ్డిగారికన్నా చాలా ఫోర్సిబుల్‌గా భారత ప్రభుత్వము వారితో మేము చెబుతున్నాము.

శ్రీ శ్రీకృష్ణ — మనం అంత ఫోర్సుగా చెప్పినా ఒక బలమయిన ఆర్గ్యుమెంటు ఉంది. మీకు గొడవునులు ఉన్న మేరకు ప్రొక్యూర్ చేస్తాము అంతకు మించి ప్రొక్యూర్ చేయము నేషనల్ వేస్ట్ చేయము అని భారత ప్రభుత్వము వారితో కరస్పాండెన్స్ చేసి యీ పేదరైతులదగ్గరనుండి తీసుకోకుండా లెవీ లేకుండా రద్దు చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు — ఈసంవత్సరము ఎమర్జెన్సీ ప్లాన్ క్రింద కొంత డబ్బు ఖర్చు పెడుతున్నారు. ఇపుడు కనుక ప్రొక్యూర్ మెంటు చేయకపోతె మార్కెటు పడి పోతుంది కనక ఇప్పటికే రైతులదగ్గర ధాన్యము పుష్కలంగా ఉంది మార్కెటు రేటు పడిపోకుండా యీ లెవినీ ఆపుచేయవద్దని రైతులు కోరడము మూలంగానే మేము యిట్లా చేస్తాము ప్రొక్యూర్ మెంటు తీసివేసి రైతుకు యింకా నష్టము కలిగించమంటారా?

శ్రీ వి శ్రీకృష్ణ — మార్కెటులో రైతు అమ్ముకోడానికి సిద్ధంగా ఉన్నారు అంటున్నారు రైతులు మీకు అమ్మడానికి ఎగబడి వస్తున్నపుడు చిన్నరైతులనుండి యీ లెవీని నిలుపుదల చేయడానికి ప్రయత్నము చేస్తారా? మీరు ఈ చిన్న రైతులమీద లెవీని ఎందుకు వేస్తున్నట్లు? కాంట్రడిక్షన్ ఇది ఒకటే.

శ్రీ జె.వెంగళరావు.— కాంట్రడిక్షన్ ఏమీలేదు ఇపుడు సిష్టము బాగా ఉందని మానేస్తే యిబ్బంది వచ్చినపుడు మీరే అడుగుతారు. భారతదేశములో ఇది ఒక్కటే సిష్టము.in the whole of the country, our system is the best system దీనివల్ల యీ గోడవన్ సిష్టమ్ యిబ్బంది వచ్చింది ఈ విషయములో ఎమర్జన్సీ క్రింద ఎక్కువ డబ్బు తీసుకొని వాటిని కట్టించే ఏర్పాట్లు చేస్తున్నాము

re: 2 Increase of power Tariff.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి.— అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ ఎడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్ రైతులమీద, పరిశ్రమల మీద వేస్తూ వారిని వెంటనే కట్టమని నోటీసులు జారీచేశారు. అంతేకాకుండా ఏ ఒక్కొక్క హార్స్ పవర్ కి నెలకు 8 రూపాయల ఖచ్చితముగా కరెంటు కాల్చిన కాల్చక పోయినా కట్టితీరాలి అంటున్నారు. ఈ ఎసంబ్లీతో కొంతమంది మంత్రులు యీ మినిమమ్ గ్యారంటీ ఉన్నవాటికి వైవ్ చేస్తామని చెప్పారు, 1974–75 లో ఉన్నటువంటి వాటిని వైవ్ చేస్తామని చెప్పి గతమూడు సంవత్సరములు మినిమమ్ గ్యారంటీ అన్నది ఉన్నప్పటికి వారికి వైవ్ చేయకుండా కరెంటు సప్లయి చేయమని రైతులను యీ బిల్లులు కట్టమని ఇనిసిస్ట్ చేయడము జరుగుతుంది. చాలా బాధాకరమైన పరిస్థితులలో రైతులు ఉన్నారు. వారు పండించిన పంటకు వచ్చిన సొమ్ము యీ బిల్లులు కట్టుకోవడానికి కూడా సరిపోదు. 1974 నుంచికూడా ఎరియర్స్ తో కట్టమనడము మరీ దారుణంగా ఉంది. ఈ విషయములో విద్యుచ్ఛక్తి వాడకముదారుల మహాసభలు ప్రారంభించాలని కోరుతూ యీ మహాసభలలో అందరూ పాల్గొనమని కోరుతున్నాను

విద్యుచ్ఛక్తి బోర్డుకు నష్టం లేకుండా పోయింది, చరిత్రలో ఘన విజయం సాధించిందనే ఘనత ఆ బోర్డుకు దక్కింది. కాని రైతులు కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. డబ్బు వున్నవారు వెళ్లి తెచ్చుకున్నారు. డబ్బు లేని వారు

ఘోరమైనటువంటి పరిస్థితిలో వున్నారు వెంటనే రాజారాం గారు జోక్యం కలిగించుకొని యీపరిస్థితి నివారణకు పరిష్కారమార్గం అన్వేషించాలి, వెంటనే నిర్దిష్టమైన ప్రకటన చేస్తే బాగుంటుంది, రైతులకు సంతోషం కలుగజేసే విధంగా ప్రకటన చేయాలని కోరుతున్నాను 10-00 a.m.

Sri G Rajaram —The Andhra Pradesh State Electricity Board is charged with the statutory obligations under the Electricity Supply Act. 1948 of promoting the coordinated development of generation supply and distribution of elctricity in an efficient and an economic manner with particular 'emphasis on such development in areas not yet served or inadequately served The Electricity Board is at the same time enjoined to avoid losses The cost of production, transmission and distribution of electricity has been rising steadily, due to various factors like increased cost of coal, electrical equipment, transmission line materials, labour charges etc, Cnsequently, the revenues derived even by the application of the existing tariffs are not sufficient to meet the growing expenses of the Board and the board is required to adjust its charges so as to carry on its operations without loss. The Electricity Board therefore has no other option except to enhance the electricity tariffs from 20-10-1975 in order to meet the steadily increasing costs of the Board in respect of fuel, labour, interest charges and wages to its employees.

2 With regards to collection of Additional Security (Consumption) Deposits from consumers, the consumers of electricity are required to keep deposit equivalent to three months current consumption charges with the Board as electricity is supplied on credit Where the existing deposits fall short of this requirements additional deposits are collected. Individual cases of hardship are considered by the Andhra Pradesh State Electricity Board and extension of time for payment of additional consumption deposit are sanctioned in genuine cases.

3 With regards to other charges of Rs, 3/- per H.P. per month levied, the fixed charges of Rs. 3/- H P. per month are payable by the agricultural consumers in addition to energy charges These fixed charges are meant to cover partly the fixed charges (depreciation interest, General Reserve and operation and maintenance charges) which the Andhra Pradesh State Electricity Board has to meet on the investment made whether energy is utilised or not by the agricultural consumer So far about 17983 consumers have obtained stay orders against collection of fixed charges from the High Court of Andhra Pradesh and the Andhra Pradesh State Electricity Board is contesting the same.

Mr. Speaker :—When 17983 consumers have went to High Court and obtained stay orders means prima facie that the levy requires

serious examination and you are driving everybody to court. It is a serious matter and requires serious examination You may issue demands but stay collections. This is a matter which requires through examination.

శ్రీ జి. రాజారాం — అధ్యక్షా, మీరు సూచించారు. ప్రక్క రాష్ట్రాలలో ఎంత వేశారనేది ....

Mr Speaker —You can levy. But when 17,983 people have gone to High Court, it issued stay orders considering that this matter needs serious investigation When that is so, what you are doing is not only levying Rs. 3 per H P. per month but also driving everybody to High Court, that is why I am saying that the Government should seriously try to avoid such things.

శ్రీ జి. రాజారాం — అధ్యక్షా, మన రాష్ట్రములో రెండు లక్షల 79 వేల అగ్రికల్చర్ కంజ్యూమర్స్ వున్నారు. అందులో 17 వేల మంది కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. రాష్ట్రవిద్యుచ్ఛక్తి యొక్క అనుభవం ఏమంటే గతములో, వారు ఎన్నో సందర్భాలలో కోర్టులకు వెళ్లి స్టేలు తెచ్చుకున్నారు. కాని యింత వరకు ఒక కేసులో కూడా ఏ కంజ్యూమరు కూడా సక్సెస్ కాలేదని నా మనవి ఇది కూడా అలాగే కాబోతున్నది.

శ్రీ వంకా సత్యనారాయణ.— ఆన్ ఎ పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. ఒక కేసులో కూడా కంజ్యూమర్ గెలవ లేదు అన్నారు. కాని గర్విడి కేసులో రెండు కోట్లవరకు వుంటే ఏమైంది?

శ్రీ జి. రాజారాం. — వారు గెలువలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి — ఆన్ ఎ పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. ఈ విషయంలో కోర్టు జడ్జిమెంటు రైతులకు వ్యతిరేకంగా వస్తుందని చెబుతున్నారు, సబ్‌జ్యూడిస్ మేటరు, దీని మీద కామెంట్ వేయడానికి అవకాశం వుందా? కనీసం వూహించడానికి అయినా అవకాశం వుందా ?

Mr. Speaker : —You can request the High Court to dispose of the cases quickly.

శ్రీ జి. రాజారాం. — అధ్యక్షా యథార్థం మనవి చేశాను. మేము అయితే కోర్టులను తొందరగా పరిష్కారం చేయుమని చెబుతున్నాము, ఎఫిడవిట్స్ కౌంటర్ ఎఫిడవిట్స్ వేయడం జరిగింది. ఇందులో ఏ కేసులో అయినా గాని It is a matter of principle. That is not a matter of individual grievances ఒక యిండివిడ్యువల్ నేను చేయలేదు. చేశాను అంటే ఏదైనా ఆ యిండివిడ్యువల్‌కు వర్తిస్తుంది, కాని యిక్కడ ఒక ప్రిన్సిపుల్ మీద పోయారు. ఒక కేసులో మంచిది కాదని కోర్టు తీర్పు యిస్తే వసూలు చేసిన ఎడ్‌జస్ట్ చేస్తామని మనవి చేస్తున్నాను. ఇండివిడ్యువల్ కేసు మీద తీర్పు యిస్తే ఆ అడిగినవారికే వర్తింప చేయడం వుంటుంది, కాని యిక్కడ గాబట్టి యీ ప్రిన్సిపుల్ మీద ఒకవేళ రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థకు వ్యతిరేకంగా, [illegible] అది కోర్టు తీర్పు యిస్తే అందరికి వర్తింప చేస్తాము, రిట్ ఫు

పోయినా పోకపోయినా. ఇక మూడు రూపాయల గురించి చెప్పారు, రైతుకు సౌకర్యాలు కల్పించినాము, వాయిదా వేసి ఒకేసారి కట్టుమన్నప్పుడు యిబ్బందులు పడ్డారు. 1974 లో ఎ ఎం జి గురించి వాస్తవముగా విచారిస్తామన్నాము వేవ్ చేయాలా లేదా అనేది విచారిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది విచారించాము విద్యుచ్ఛక్తి సరఫరా లేని కారణంగా షార్ట్ ఫాల్ అయిందనిగాదు, లేక బావిలో నీరు లేక అని గాదు అన్ని చూడడం జరిగింది. చూచిన తరువాత రెండు లక్షల 79 వేల కంజ్యూమర్స్‌లో 8 వేల మంది ఎ.ఎం జి కంటే షార్ట్ ఫాల్ కావడం జరిగింది That shows there is no shortage of supply of electricity or no scarcity of water It was only on individual factors Out of nearly 2 lakhs and odd consummers, a few like 3,000 and odd fall short of A M G అందుకని ఆనాడు వాయిదా వేశాము ఇప్పుడు కలక్ట్ చేయమన్నాము. పోతే దీని గురించి రెండు మూడు రోజులలో కోర్టు తీర్పు రావచ్చు, వ్యతిరేకంగా వస్తే ఎడ్జస్ట్ చేస్తాము

Mr. Speaker.—Instaed of driving the people to Court what I say is on one simple matter, you can decide,

శ్రీ ఎన్ అమరనాధరెడ్డి (వాయిల్‌పాడు) :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. విద్యుచ్ఛక్తి రేట్ల విషయంలో సభ్యులందరు ఒకే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు అన్ని రాష్ట్రాలలోని రైతుల కన్నా మన రాష్ట్రంలోని రైతులు ఎక్కువ బాధపడుతున్నారు ఇప్పుడు మనం దీనిని గురించి 5 నిమిషాలు డిస్కస్ చేసాము. ఇది కామన్ ప్రాబ్లమ్ కాబట్టి రెండు గంటలు డిస్కషన్ పెడితే ఎంతో ఉపయోగపడుతుంది. ఎలక్ట్రిసిటీ బోర్డు చేసిన జిఒనే పట్టుకొని ప్రజాభిప్రాయాన్ని ఎందుకు మన్నించడం లేదు ? 10-10 a.m.

మిస్టర్ స్పీకర్ —అది పాయింట్ ఆఫ్ ఆర్డరు కాదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి ·—మీకు ఏ రూపంలో అభినందనలు తెలుపాలో అర్ధం కాని పరిస్థితిగా ఉంది సభ్యులందరూ మీకు కృతజ్ఞులు ఆ ప్రదేశ్‌లోని 5 కోట్ల ప్రజానీకం మీకు రుణపడి ఉంటారని మనవి చేస్తున్నాను మా స్నేహితులు శ్రీ రాజారాంగారు రైతులలో ఉన్న తీవ్రమైనటువంటి ఆందోళనను గ్రహించకపోతే వారు ప్రజలకు దూరం అవుతారేమోనని, నా మిత్రునికి చెడ్డ జరుగుతుందేమోనని నేను భయపడుతున్నాను. స్పీకరుగారు ఇచ్చిన ఆదేశాన్ని అయినా పాలించి ఎలక్ట్రిసిటీ బోర్డు పొరపాటు చేసినా ప్రభుత్వం పొరపాటు చేయకుండా చక్కదిద్దుకొని వెంటనే ఆదేశాలు ఇవ్వకపోతే తీవ్రమైన అసంతృప్తి రైతులలో పెరుగుతుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ —బోర్డు చేసినది రైటు అని కాని తప్పు అని కాని నేను చెప్పలేదు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—మీరు మంచి సలహా ఇచ్చారు. 2 లక్షల కన్‌స్యూమర్సులో 8 వేల మంది చిల్లర మాత్రమే మినిమం గ్యారంటీ కన్నా తక్కువ వాడుకున్నారు, అందువల్ల వారికి కూడా ఈమినిమం గ్యారంటీ

ఇన్‌సిస్టు చేస్తున్నాము అని అంటున్నారు ఒక వెయ్యిమంది కాని రెండు వేలమంది కాని......

శ్రీ జి. రాజారాం :—వీరికి విద్యుత్ సప్లయి చేయక పోవడం కాదు వారు చాలా కారణాలవల్ల వాడక పోవచ్చు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఈ వేదిక మీద మంత్రిగారు అనేక సార్లు మినిమం గ్యారంటీని వెయివ్ చేస్తామని, ఇన్‌సిస్టు చేయమని చెప్పడం జరిగింది.

శ్రీ జి. రాజారాం :—నేను అలాగ అనలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ప్రొసీడింగ్సు చూడండి. ఇప్పుడు మినిమం గ్యారంటీ వసూలు చేస్తున్నారు ఒక్కసారిగా 3 సంవత్సరాలది కట్టమని అనడంవల్ల 5 హెచ్ పి మోటారు ఉన్న రైతు కొన్ని వేల రు. లు కట్టవలసిన పరిస్థితిలో ఉన్నాడు. కట్టలేకపోతే డిస్‌కనెక్షను వచ్చేస్తుందని నూటికి 50 మంది రైతులకు డిస్‌కనెక్షన్సు ఉన్నాయి. ఎడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్సు 3 నెలలకు సంబంధించి అవసరంగా ఇప్పుడు కట్టమంటున్నారు ఇప్పుడు రైతుకు వచ్చే ఆదాయం లేదు కట్టమనడమే కాకుండా నెలకు 3 రు.లు హెచ్. పి కి కట్టమంటున్నారు. ఒక నెలలోపల కట్టకపోతే డిస్‌కనెక్టు చేస్తాము అంటున్నారు. అప్పుడే ఆ నెల కూడా అయిపోవచ్చింది రైతులు ఘోరమైన పరిస్థితిలో ఉన్నారని మంత్రిగారికి తెలియక పోవచ్చును. ఇప్పుడు శ్రీ రాజారాంగారు చెప్పినది సమంజసంగా ఉంది అంటే ఈ సబ్జక్టును ఉపసంహరించుకోనడానికి సిద్ధంగా ఉన్నాము. ఒకసారి పునఃపరిశీలన చేయమని కోరుతున్నాను స్పీకరుగారి మేలు మరువము, అలాగే మీ మేలు కూడా మరువము

శ్రీ వి. శ్రీకృష్ణ :—సభ్యుల ఆవేదన మీకు తెలిసింది. అధ్యక్షా, ఇందులో అన్ని వైపులనుంచి యునానిమిటీ ఉంది చాలామంది గౌరవసభ్యులు చెప్పినట్లు దీనికి ప్రత్యేకమైనటువంటి చర్చ పెడితే అనేక సూచనలు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ ఎలక్ట్రిసిటీ బోర్డుయొక్క లాసెస్‌ను ఎట్లాగ తొలగించడానికి వీలుంటుందో సభ్యులు సూచిస్తారు. ఆ లాసెస్‌కు గవర్నమెంటే బాధ్యత వహించాలి. కాబట్టి 2 గంటలు డిస్‌కషన్ పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

**Mr. Speaker** :—Central Government itself is considering.

శ్రీ వి. శ్రీకృష్ణ :—రెండు గంటల డిస్‌కషన్‌కు మీరు పర్మిట్ చేస్తే సభ్యులందరూ పాల్గొంటారు

మిస్టర్ స్పీకర్ :—ఐ విల్ కన్సిడర్.

శ్రీ పి గోవర్ధనరెడ్డి (మునుగోడు) :—రెండు సంవత్సరాల క్రితం ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు జి పి. ఇష్యూ చేసింది ఒక డేట్ పెట్టి ఆ డేట్‌కు 5, 6 సంవత్సరాలు పూర్తి చేస్తే వారి మినిమం గ్యారంటీ వెయివ్ చేస్తామని అన్నారు.

చాలామంది రైతులు అప్లికేషన్సు పెట్టుకున్నారు. అటువంటప్పుడు మళ్లీ ఎందుకు కలెక్టు చేస్తున్నారు? అవి వెయివ్ చేయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. రాజారాం.—గౌరవ సభ్యులు ఆ బి. పి ని ఎందుకు సరిగా అర్థం చేసుకోలేదో తెలియదు. మన రాష్ట్రంలో ఒకటి జరిగింది. 12 1/2 % రెమ్యూనరేషన్ రిటరన్ వచ్చేవరకు ఆ స్కీము రెమ్యూనరేటివ్ కాదని ప్రాజెక్టుయొక్క సిద్ధాంతం. అది అనేక గ్రామాలలో రాకపోవచ్చు ఆ గ్రామాలలోని గ్రామస్థు లందరూ దీనిని రెమ్యూనరేటివ్ చేయాలనే పద్ధతిలో వారికి 3 హెచ్. పి అవసరం అయితే 5 హెచ్. పి వ్రాయించారు 5 హెచ్. పి అవసరం అయితే 10 హెచ్ పి వ్రాయించారు. గ్రామాలలో తెలిసినవారు సరిగా వ్రాయించుకున్నారు తెలియనివారు ఎక్కువ వ్రాయించుకున్నారు

శ్రీ పి గోవర్ధన రెడ్డి:—ఆఫీసర్సు వ్రాయించారు.

Mr. Speaker :-It is both ways

Sri P. Goverdhan Reddy ;-Even that they have not yet forwarded.

శ్రీ జి. రాజారాం:—ఒక అగ్రిమెంటు చేసారు. అగ్రిమెంటుకు మాకు సంబంధం లేదని సభ్యులు చెబితే ఈ దేశంలో ఏ అగ్రిమెంటు నిలుస్తుంది ? 10 సంవత్సరాలు చేసారు నేను ఈ బాధలను చూసి ఒక నిర్ణయం చేసాను. 10 సంవత్సరాలు ఎక్కువగా ఉంది కాబట్టి ఏ అగ్రిమెంటు అయితే 5 సంవత్సరాలకు మించిపోయిందో వారిదగ్గర యాక్చువల్ కనెక్టింగు లోడ్‌కు మినిమం ఛార్జి చేయమని అన్నాను 7 5 హెచ్ పి కి ఇదివరలో ఇచ్చి ఉండవచ్చు. ఇప్పుడు వారు అంత హెచ్ పి లేదని అప్లికేషను పెడితే ఆ తేదీనుంచి 7.5 హె పి తీసివేసి కనెక్టెడ్ లోడ్ ఛార్జి చేయమని చెప్పాము. ఎ. ఎమ్ జి. వెయివ్ చేయమని ఎక్కడా చెప్పలేదు అప్లికేషను ఇచ్చినవారు ఆ తేదీనుంచి వర్తింపచేయలేదని అంటే నేను బోర్డును శిక్షిస్తాను. I will see that it is waived from the date of application.

శ్రీ పి. పాలవెల్లి (చోడవరం)·—ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితి చూసి తమకు సలహా మేరకు ఒక సూచన చేస్తారు దానిని ఆమోదించడం మంచిది. I request him heartily to accept the advice given by the hon Speaker with full of wisdom and experience.

శ్రీ జి. సోమశేఖర్ :—అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ 2 లక్షల 10-20 a m.
చిల్లర కన్‌స్యూమర్స్‌లో 8 వేల చిల్లర మాత్రమే వాడలేదని చెబుతున్నారు. అది పొరపాటు, ఎలక్ట్రిసిటీ బోర్డు యిచ్చిన తప్పుడు సలహాలవల్ల అలాగ జరిగింది ఇదే అసెంబ్లీలో ఒకసారి అనంతపురం జిల్లా గురించి మాట్లాడాను, అప్పుడు ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్‌గారు నన్ను పిలిచారు. అప్పుడు అనంతపురం ఎస్. ఇ. ఇ ఇ వారందరూ లాగ్‌బుక్ తీసుకొని వచ్చారు. అందులో 1, 2 గంటలు వాడినట్లు రికార్డయివుంది. అది తప్పు అది నమ్ముతూ వుంటే రైతుల పరిస్థితి ఏమిటి ? వారి పవర్సును గవర్నమెంటు తీసుకుంటే తప్ప రైతాంగానికి

న్యాయం జరుగదని మనవిచేస్తున్నాను. కాబట్టి యిప్పటికైనా మీరిచ్చిన సలహా ప్రకారం మళ్ళీ పునఃపరిశీలన చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి రాజారాం —నేను కొన్ని విషయాలు మనవిచేస్తాను. ఇప్పుడు గ్రామ పంచాయతీలో ఒక బల్బు కాలిపోతే 50 పైసలు కలెక్టు చేయాలని బోర్డు నిర్ణయం చేసింది ఇది మంచిది కాదు. ప్రతి బల్బుకు 50 పైసలు కలెక్టు చేస్తే ఆ భారం ఆ గ్రామ పంచాయతీమీద పడుతుందని నేను దానిని తొలగించి వేశాను.

(ఇంటరుప్షన్సు)

Mr. Speaker :– We will have a discussion separately.

## PAPERS LAID ON THE TABLE

There is one doctor in Gandhi hospital and he was transferred by our Minister for Health, he was adament that he won't go from there, then he was transferred to another place, he said he will not budge from the Gandhi hospital Sir, our Minister for Municipal Administration who is a person with guts I admire him we are very close friends. What he did was he went to the Chief Minister and growled and shouted there as to how this person could be removed. The Minister for Health was called and again was heated exchange of words with the Minister for Health and finally the doctor was posted at the same place and who was disturbed—a Muslim from Osmania Hospital was disturbed — we are orphans in the eyes of the Government, so we were disturbed. There is a convention that a Muslim physician and a Muslim surgeon should be always posted and they have got posting all the time in the Osmania Hospital ; a person who had not completed 3 years was disturbed and he was removed like a fly from the milk. So under these circumstances what are we to do. Similarly, our Minister with guts, the Minister for Municipal Administration ordered a very able Chief Engineer who is an authority on water works to give charge to a certain person against whom were more than no decision in writ-and there was some investigation also going on and to take charge as a member Secretary of Pollution Board. There is no Pollution Board,— nothing whatsoever ; simply there is an order that he should hand over charge. These so called heroes of Telangana , on whose investigation so many lives were sacrificed and these Muslim Ministers - do you agree or not that they do not deserve the seats in the cabinet but they should be hanged in public I would like to tell you that they exploited the Muslims. In the name of Muslims they become Ministers. If weeding out poor people is necessary why not weed out all those who have accumulated wealth as Ministers or in any other capacity You would agree ; I realise your difficulty and know that you cannot tell openly ; many of us would agree that they deserve hanging ; if not now, some time in future they would be hanged.

Then, about Urdu Academy — was it a charity ; or was it kindness bestowed on the Muslims ? Most of the persons who were made Members of the Urdu Academy do not know what "Alif" is like and yet they were made members of the Urdu Academy.

One lakh of rupees, which is nothing, was given for their expenses. What is the purpose of Urdu Academy—to preserve Urdu literature which is already in existence. We are not preserving that. How can this Urdu Academy solve, all the vital need providing jobs, to urdu people as the Education Minister's recent statement is that only those who speak whose media is Telugu would be given appointment in Government service Then what is the purpose of this Urdu Academy ?Is this an eye-wash or are you trying to prove to Smt. Indira Gandhi that you are doing something for the minority, something for Urdu Language ? It is nothing Sir. She have her own source of information would know how this exploitation is being done

The last point is about the land-reforms They spent enormous money We sat here for days together to pass that Bill But now what is happening ? In the beginning they said that lakhs of acres of land would be available Then it came down to 4 lakhs acres Now, it has become 53,000 acres You may add some more to it and in any case it will not be more than 1 lakh acres--with such enormous cost Is it correct for the Government to do that. The Chief Minister, personally and latest openly and told in the House also that injustice has been done to the muslims in that Act and he would correct it. Verbally he says so much. Some people say that he is a practical person and he says less and does more But, I think, Sir, that as far as this orphan community, the Muslim community is concerned, the damage done by this Chief Minister would have no parrelld think, in the past or in future

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి (ఆల్లగడ్డ) —అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని అభినందిస్తూ మన ముఖ్యమంత్రిగారు గోదావరి నదీ జలాల వివాదాన్ని నేర్పుతో పరిష్కరించినందుకు వారిని అభినందిస్తూ కృష్ణా జలాలను కూడా పరిష్కరించి ఎంతోకాలము నుండి కరువు కాటకాలతో బాధపడుతున్న రాయలసీమకు న్యాయం గా రావలసిన కృష్ణా జలాలను యిప్పించి రాయలసీమలో వ్యవసాయోత్పత్తి జరగడానికి సహాయపడవలసిందిగా కోరుతున్నాను. కృష్ణా నదీ జలాల వాటా గురించి రాయలసీమకు సంబంధించినంతవరకు ఒక ఒడంబడిక వుంది. దాని ప్రకారం రాయలసీమకు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను. గవర్నరు గారి ప్రసంగములో శ్రీశైలం ప్రాజెక్టు యితర దేశాలనుండి ఎయిడ్ తీసుకువచ్చి త్వరితగతిని పూర్తి చేయాలని అన్నారు. మొట్టమొదట అరబ్ ఆయిల్ ప్రొడ్యూసింగ్ కంట్రీస్ శ్రీశైలం ప్రాజక్టుకు కొంత అప్పు యిస్తారనే ఆశ వుండినది. ఇప్పుడు ఆ ఆశ పోయినట్లు కనబడుతున్నది. ఏమైనప్పటికి ముఖ్యమంత్రిగారు 77 నాటికి శ్రీశైలం ఫస్టు యూనిట్ పూర్తి చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టు కోవాలని చెబుతున్నాను. ఫారిన్ కంట్రీస్ సహాయం యివ్వకపోతే సెంటరునుండి స్పెషల్ గ్రాంటు తీసుకువచ్చి 77 నాటికి పూర్తి చేయాలని మనవి చేస్తున్నాను. అలా చేయకపోతే, శ్రీశైలం ప్రాజక్టు పూర్తి చేస్తాము. నాగార్జునసాగరు ప్రాజక్టు

పూర్తి చేస్తాము అనేమాటలు రైతాంగానికి చెబుతూ వుంటే ప్రజలను మభ్యపెట్టినట్లు అవుతుంది. మా తాతలు నేతులు త్రాగారు మా మూతులు వాసన చూడండి అన్నట్లు అవుతుంది. 80 నాటికి శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి చేయాలని
11-40 a.m. మీద్వారా మనవి చేస్తున్నాను. రాజమల్లుగారు వైద్య సదుపాయాలు రూరల్ ఏరియాస్‌లో సామాన్య ప్రజలయొక్క వాకిట తీసుకువస్తామని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలు అయినప్పటికి తాలూకా హెడ్ క్వార్టర్సులో లేడీ డాక్టర్సు లేరు, పడకల వసతి లేదు ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సులో కనీసము 25 బెడెడ్ వార్డు పెట్టి లేడీ డాక్టరును ఎపాయింటు చేయాలి ఇంటర్నేషనల్ యియర్‌లో కూడా రూరల్ ఏరియాస్‌లో తాలూకా కేంద్రాలలో లేడీస్‌కు వైద్య సౌకర్యాలు లేవంటే చాలా శోచనీయమైనటువంటి పరిస్థితి. ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సులో ఒక లేడి డాక్టరును పోస్టు చేయాలని కోరుతున్నాను. షెడ్యూల్డ్ కాస్ట్సుకు బేక్‌వర్డు క్లాసెస్ వారికి కార్పోరేషన్సు ఏర్పాటు చేయడం జరిగింది. అంతేగాకుండా యీ కార్పోరేషన్సు 4 కోట్ల రూపాయలు విలువచేసే పథకాలను రూపొందించాయని గవర్నరుగారి ప్రసంగములో వుంది అంగట్లో అన్నీ వున్నవి అల్లుని నోట్లో శని వుంది అన్నట్లుగా వుంది పేద ప్రజలు ఒక్కొక్క అప్లికేషను అర్ధ రూపాయ చొప్పున తీసుకువచ్చి రెడ్లు, కరణాల చుట్టూ తిరిగి అప్లికేషన్సు పూర్తి చేయించుకొని తహసిల్దారు నుండి బి డి ఓ కు బి డి ఓ నుండి జిల్లా హెడ్ క్వార్టర్సుకు వస్తే బ్యాంకుకు పోతుంది. బ్యాంకులో యిది ఎడాప్టు కాలేదని, సెక్యూరిటీ లేదని చెబుతారు. యిది కేవలం పేద ప్రజలను మోసం చేయడం. ఏ రాజకీయవాది మాట్లాడినా షెడ్యూల్డ్ క్యాస్టుసు, బేక్‌వర్డు క్లాసెస్‌ను ఏదో వుద్ధరిస్తున్నామని చెప్పడం, ప్రజలను మభ్యపెడుతున్నాము. మోసం చేస్తున్నామని అనిపిస్తున్నది నిర్దుష్టమైన పద్ధతి ఏర్పాటుచేస్తే తప్ప లాభము లేదు. ఇకపోతే ఇండ్ల స్థలాలకొరకు మన ప్రభుత్వమువారు పది కోట్ల రూపాయలు కేటాయించామన్నారు, యిప్పటికి మూడు లక్షల చిల్లర పంచామన్నారు, దీనికి ప్రత్యేకమైనటువంటి సంస్థ వుండాలి. రెడ్లు, కరణాలు, తహసిల్దారు యిష్ట ప్రకారము జరిగిపోతున్నది ఇచ్చినవాడికి ఒక్కొక్కరికి నాలుగు స్థలాలు యివ్వడం జరుగుతున్నది, లేనివాడికి అసలు లేనేలేదు, కొడుకుపేర, భార్య పేర, కోడలు పేర స్థలాలు తీసుకుంటువ్నారు. అలాంటిది అరికట్టి నిజమైనటువంటి పేదవాడికి న్యాయం చేయాలని మనవి చేస్తున్నాను. సన్నకారు రైతుల, పేద మధ్యతరగతి కుటుంబాలను బాగుచేయాలి, ఎలక్ట్రిసిటి మినిమం చార్జెస్ యిప్పుడు 7 రూ లు అన్నారు. అది గాకుండా అదనంగా హెచ్ పి కి మూడు రూపాయలు, ఒక్కొక్క పంపు సెట్‌కు 5 రూపాయలు ప్రతివాడు ఎక్స్ట్రా కట్టవలసి వస్తున్నది. ఇది సన్నకారు రైతులను అభివృద్ధి చేయడమా? ఈ మధ్యన అగ్రికల్చర్ మినిష్టరుగారు పంటల భీమా యిప్పుడు ఆలోచించడం లేదు అన్నారు, భూసంస్కరణలు అమలు జరుపాలని నిర్ణయించుకున్నప్పుడు మరి పంటలకు భీమా లేకుండా వుంటే; రక్షణ లేకపోతే భూసంస్కరణలు ఫెయిలు అవుతాయి. ఈనాడు పేదవారు బంజరు భూములు సాగుచేసుకోలేని పరిస్థితిలో వున్నారు, వారికి ధన సహాయం చేయాలనే [illegible]ము గాని ఆలోచన గాని ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను.

భూసంస్కరణలను సక్రమంగా అమలు జరిపి, బంజరు భూములను పంచి ధనరూపంగా వారికి సహాయం చేసి సక్రమంగా వాటిని వినియోగించకపోతే దేశములో ఆహార కొరత వస్తుందని. అలా చేయకపోతే భూ సంస్కరణలు ఫెయిలు అవుతాయని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్ నరసింహ రామయ్య (హసన్‌పర్తి) —అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి అభినందనలు తెలియజేస్తూ ఈ సందర్భంలో కొన్ని సలహాలు ఇవ్వ దలచుకున్నాను. ఈరోజు మన దేశంలో రైతే రాజ్యానికి వెన్నెముక అనే నినాదం ఉన్నప్పుడు రైతు పరిస్థితి ఎంతో దిగజారిపోయింది రెండు మాసాల క్రితం ఎండుమిర్చి క్వింటాలు ధర 1500 రు లు ఉండేది ఇప్పుడు 300 రు.లు ఉంది. రైతు జీవనం చాలా దుర్భరం అయిపోతున్నది. అందుచేత ప్రభుత్వం రైతు పరిస్థితిని గమనించి రైతు శ్రేయస్సు కోసం కృషిచేయాలని మనవి చేస్తున్నాను హరిజనుల, గిరిజనుల, ఇతర వీకర్ సెక్షన్సు ఇళ్ల స్థలాల గురించి ప్రభుత్వం చాలా చురుగ్గా పనిచేస్తున్నది అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను ఈ స్థలాల పంపకం సందర్భంలో పటేల్, పట్వారీలు ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇళ్ళ స్థలాలు కేటాయించేటప్పుడు ఇళ్లకు యోగ్యమైన భూములు వదిలిపెట్టి ఎక్కడో, ఏదో కష్టం లేని రైతు సర్వే నంబరు భూమిని చూపిస్తున్నారు. వీటివల్ల హరిజనుల మధ్య రైతుల మధ్య తేడాలు, తగవులు పెరిగే దానికి అవకాశం ఉందని తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను మన ప్రభుత్వం హరిజనులకు అనేకమైన సదుపాయాలు కలుగజేస్తున్న సంగతి అందరికీ తెలిసినదే బంజరు భూములు పంచుతున్నారు. పట్టా సర్టిఫికేట్ ఇస్తున్నారు కాగితాలమీద భూమి ఉంటున్నది కాని వారికి సరైన పొజిషను ఇవ్వడం లేదు. రెవిన్యూ అధికారులు సరైన పొజిషను ఇవ్వకుండా హరిజనులను అనేక ఇబ్బందులు పెట్టే అవకాశం ఉంది కనుక రెవిన్యూ అధికారులకు సరైన ఇన్‌స్ట్రక్షన్సు పంపించాలని కోరుతున్నాను. మన ప్రధానమంత్రిగారు 20 సూత్రాల పథకం ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషం. పేద జనాలకు, సన్నకారు రైతులకు వరప్రసాదం. ప్రజల కూడా చాలా లాభదాయకంగా ఉంటుందని అనుకొంటున్నారు. అందుచేత ఈ 20 సూత్రాల పథకం ఇంప్లిమెంటేషనులో ప్రభుత్వం గట్టిగా కృషిచేయాలని కోరుతున్నాను. మనకున్నటువంటి నదీజలాల తగాదాలను చక్కగా పరిష్కరించినందుకు మన ముఖ్యమంత్రిగార్ని మనస్పూర్తిగా అభినందిస్తున్నారు. ఈ అసల్‌దారీ సిస్టం రావడంతో గ్రామాలలో పటేల్ పట్వారీలతో ఇబ్బందులు వస్తున్నాయి. 10, 20 సంవత్సరాలనుంచి పనిచేస్తున్నవారిని తొలగించి ఇతరులకు ఇవ్వాలని వరఖాస్తులు వస్తున్నాయి. వాటిని చూడాలని కోరుతున్నాను. కోఆపరేటివ్ సొసైటీలలో కొంతమంది వేలకు వేలు కాజేసిన సంఘటనలున్నాయి. అటువంటి వ్యక్తులు ఏపార్టీకి చెందినవారైనా వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను భూసంస్కరణలు గట్టిగా అమలు జరుపుతున్నందుకు చాలా సంతోషం. పెట్టుబడిదారులు తక్కువ లెక్కలు చూపుతూ భూసంస్కరణలనుంచి తప్పించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం అటువంటివారిమీద చర్య తీసు

కోవాలని కోరుతున్నాను ట్రిబ్యునల్సులో అఫిషియల్సునే కాకుండా నాన్ అఫిషియల్సును కూడా వేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

11.50 a.m. శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా మహాశయా, మన గవర్నరుగారి యొక్క ఉపన్యాసంలో ఒక విషయం సెలవిచ్చారు (The declaration of Emergency followed by the announcement of the 20 point Economic Programme by the Prime Minister has brought about a new awakening amongst the people of India ఇది చాలా కరక్టు స్టేట్ మెంటు. వాస్తవం కూడా. అయితే మిగిలిన విషయాలలో ముఖ్యంగా గోదావరి వాటర్ డిస్ప్యూట్ విషయంలో మన ముఖ్యమంత్రిగారు ఇనీషియేటివ్ తీసుకొని సాల్వ్ చేయడంతో మన రాష్ట్రం ముందుకు పోవడానికి వీలుకలిగింది. చాలా కాలంనుంచి పోలీసు డిపార్టుమెంటులో కరప్షనుతో ఉన్నటువంటి రిజా తైసెన్సింగు విధానంను మన ముఖ్యమంత్రిగారు రద్దు చేసారు ఇట్లాగే ముఖ్య విషయాలలో మన స్టేట్ గవర్నమెంటు ముందుకు వెళ్ళింది. అందులో అతిశయోక్తి ఏమీ లేదు. మనం ఆ సత్యాన్ని గుర్తించాలి అయితే ఈ సందర్భంలో ఒక విషయం మాత్రం మన ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను ప్రజానీకంలో వచ్చినటువంటి ఎంథూజియాజం ఇంకా పెరుగుతున్నదా లేక తగ్గు తున్నదా అన్నప్పుడు ఒక మాట చెప్పాలి. మొదట్లో వచ్చినటువంటి ఎంథూజియాజమ్ ముందుకు పోవడానికి బదులు అలాగే ఉందని మనవిచేస్తున్నాను. ఎమర్జన్సీకి ముందున్న సిట్యుయేషనును మీట్ కావడానికి, డెమోక్రసిని దెబ్బ కొట్టడం కోసం ప్రయత్నించిన శక్తులపైన కరక్టు స్టెప్పు తీసుకున్నమాట నిజమే. కాని అంతా పూర్తి అయిపోయింది చాలా ముందుకు వెళ్ళి పోతున్నామని అంచనా వేసుకుంటే మాత్రం ముందుకు పోవడానికి అడ్డు వస్తుంది. ఎమర్జన్సీ వచ్చిన తరువాత ఆఫీసు లన్నీ ఇంచుమించు ఎలర్టుగా పని చేసినాయి. కాని ఇప్పుడు అది గ్రాడ్యువల్ గా నన్నగిల్లి పోతున్నది 20 పాయింట్సు ప్రోగ్రాంలో చెప్పినటువంటి విధంగా వీకర్ సెక్షన్సుకు రిజల్ట్సు తొందరగా రావాలి. మెజారిటీకి సంబంధించిన విషయం సాల్వు చేయలేదని మనవిచేస్తున్నాను. ఇప్పుడంతా 20 పాయింట్సు ప్రోగ్రాంను బలపరుస్తూ ఉన్నారు వ్యతిరేకంగా చెప్పినవారెవరూ లేరు ముఖ్యమంత్రిగారు ఒక విషయం దృష్టిలో పెట్టుకోవలసి ఉంది ఈ ఎమర్జన్సీకి ముందు ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం కాని, ప్రత్యేక తెలంగాణా ఉద్యమం కాని తీసుకొని వచ్చింది ఏ ఫోర్సెసో దృష్టిలో పెట్టుకోవాలి. ఈ 20 పాయింట్సు ప్రోగ్రాంను బలపరుస్తూ ఆచరణలో అమలు జరగకుండా చూసేటటువంటి ఫోర్సెస్ ను దృష్టిలో పెట్టుకోవాలి. అందుచేత ఈ అడ్డును ఎలాగ తొలగించుకోవాలో జాగ్రత్తగా చూసుకోవాలి. ఏ కార్యక్రమంలో అయినా ప్రజలయొక్క ఇన్ వాల్వుమెంటు ఉండాలి లేకపోతే ముందుకు పోలేమని ఇందిరాగాంధీగారన్నారు మన కాజ రామనాధం గారు మాట్లాడుతూ భూసంస్కరణల విషయంలో చాలా ముందుకు వెళ్ళిపోతున్నామని అన్నారు. నిజమే. అయితే ఇంప్లిమెంటేషనులో చాలా కత్తి పదును పడుతున్నదని చెప్పడానికి విచారిస్తున్నాను

అనేకమంది రాంగ్ డిక్లరేషన్స్ ఇచ్చారు. రాంగ్ డిక్లరేషన్ యిచ్చినవాళ్లను ప్రాసిక్యూట్ చేసే అధికారం గవర్నమెంటుకు ఉంది. నేను ముఖ్యమంత్రిగారికి ఒక సింపిల్ కేసు చెబుతున్నాను. రాష్ట్రం మొత్తంమీద పెద్ద పెద్ద వాళ్ళు దొంగ డిక్లరేషన్స్ యిచ్చారు దొంగ సర్టిఫికేట్స్ యిచ్చారు భార్యను విడిచిపెట్టేశారు. దొంగ దత్తత చేసుకొన్నారు ఈ మెటీరియల్ అంతా మీ దగ్గర ఉండగా ఒక కేసు యీవేళ పేపరులో చూశాను. బీహారులో లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో లీడర్ దొంగ డిక్లరేషన్ యిచ్చినందుకు ఆయనను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేశారు. మనము యేదైనా ఒక కేసు చూశామా అంటేదానిని మనం కాగడావేసి వెతికినా మనము ఒక కేసు పట్టుకోలేని పరిస్థితి ఉంది. ఈ డైరెక్షన్‌లో పీపుల్‌లో ఉత్సాహం ఉన్నది. దీనిని ముందుకు తీసుకుపోవాలి. లాండ్ రిఫారమ్స్ చట్టం గవర్నమెంటు అమలు జరిపి తీరుతుంది అనేటటువంటిది నిలబెట్టుకోవాలంటే ప్రాక్టికల్‌గా యే స్టెప్స్ తీసుకున్నాము అన్నప్పుడు మనము ఆ విషయంలో ఫెయిల్ అయినామని చెప్పక తప్పదు. అందులో ముఖ్యంగా అసలు గందరగోళంలో యీ 20 సూత్రాల ప్రోగ్రాము సేబొటేజ్ చేయడానికి ఇట్లాగే మనము యెన్నుకొనే అసెంబ్లీని రద్దుచేయడానికి చేసే ప్రయత్నమా? లేకపోతే ప్రోగ్రెసివ్‌ను అడ్డగొట్టే శక్తులు యీ నాడు యీ 20 సూత్రాల ప్రోగ్రాము అమలుజరిపే సందర్భంలో ప్రాక్టికల్ యాస్పెక్ట్‌లో మనము తీసుకు వస్తున్న రిఫారమ్స్‌ను సేబొటేజ్ చేయడము కోసమా? వారు ఎవరైనా కాని యీనాడు మాది పెద్ద పార్టీ, మీది చిన్న పార్టీ, మాదే పెద్ద పార్టీ అని...

శ్రీ జె వెంగళరావు:—మనమంతా పెద్ద పార్టీ కదా.

శ్రీ వంకా సత్యనారాయణ:—మనమంతా పెద్ద పార్టీ అంటూ 20 పాయింట్స్ ప్రోగ్రామ్ సేబొటేజ్ కోసమా? ఎప్పుడూ మేము ఒప్పుకోము. ఎందుకోసమంటే యిక్కడ ముఖ్యంగా యీ లాండ్ రిఫారమ్స్ వచ్చేప్పటికి అందరు మంత్రులు ముఖ్యమంత్రిగారికి డిక్లరేషన్ యిచ్చారు. అవి సరిగా చూశారా? అవి సక్రమంగా ఉన్నాయా? డి. సి. సి. ప్రసిడెంట్లు అందరూ యిచ్చారా? సక్రమంగా ఉన్నాయా? మీరు చూసుకోవాలి, మేము చూసు కోవాలి ఆ విధంగా మా పార్టీలో డిక్లరేషన్ యిచ్చి భూములు దాచివేస్తే వాళ్లను మేము మా పార్టీనుంచి సస్పెండు చేస్తాము. మీరేమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నారా? యేమైనా చేశారా? పేపర్లో చదివాను. కొన్ని ఇందిరాగాంధీగారి దృష్టికి కూడా వచ్చినాయి. అవి ముఖ్యమంత్రిగారికి కూడా పంపించారు. అందువల్ల యీ లాండ్ రిఫారమ్స్ విషయంలో యీ 20 సూత్రాల ప్రోగ్రాములో చాలా ముఖ్యమైనది దీనిని ఖచ్చితంగా అమలు జరపడములో ముఖ్యమంత్రిగారు ఎందుచేతనో ఊగిసలాడుతున్నారు ఆయన మనస్సులో చేద్దాము అనుకొంటే చేయగలడు. ఎందుచేతనో కొంచెము ఆసులేటు అవుతున్నాడు. అందుచేత ఫరమ్ డెసిషన్ తీసుకుంటే మన రాష్ట్రం ముందుకు పోతుంది. మీ పార్టీ కానివ్వండి, మా పార్టీ కానివ్వండి రాంగ్ డిక్లరేషన్ యిచ్చిన వాళ్ళను సేంపిల్‌కి తీసివేయండి, కొంతమంది పార్టీలోని వాళ్ళు

రాంగ్ డిక్లరేషన్ యిస్తే 20 సూత్రాల ప్రోగ్రామ్ బ్రహ్మాండంగా ఉందనిచెబితే ప్రజలు యేమి అర్థం చేసుకుంటారు? ప్రజలు ఎట్లా నమ్ముతారు? వారు యీనాడు మన ప్రభుత్వమును నిలబెట్టడము కోసం మన ప్రక్కన ఉంటారు. రేపు ప్రొద్దున ఎమర్జన్సీ బాగా ఉన్నట్లు కనబడుతుంది కోడిగుడ్డు వాటంగా కనబడుతుంది ఎమర్జన్సీ వెళ్ళిపోయిన తర్వాత మరల మనము యేదైనా ఎలక్షన్ ఫేస్ చేసినప్పుడు ముఖ్యంగా డెమాక్రసీని దెబ్బకొట్టడము కోసము ప్రోగ్రామ్‌కు వ్యతిరేకంగా రియాక్షనరీ ఫోర్సెస్ చూస్తున్నాయి. లాండ్ రిఫారమ్స్ విషయంలో కేవలం యిది ఉద్దేశ్యం మాత్రం కాదు. ముఖ్యంగా యిప్పుడు సెంట్రల్ గవర్నమెంటు యొక్క యూనివర్సిటీ అడ్మిషన్ మీద చెబుతాను.

"We have still not been able to generate enough political will to mobilise public opinion to sustain land reform measures"

12-00 non అని అన్నారు అగ్రికల్చరల్ మినిస్ట్రీ యాక్సెప్ట్ చేసిన ఫాక్ట్ మీద చెబుతాను ఓవర్ ఎంతూజియాజీమ్ వల్ల అంతా అయిపోయింది అనుకుంటే తప్ప మిమ్ములను ఒకటి మాత్రం ప్రశ్నిస్తున్నాను. ముఖ్య మంత్రిగారు యెందుకో తటపటా యిస్తున్నారు. ఈ అసంబ్లీ ఏకగ్రీవంగా సుగర్ ఫ్యాక్టరీస్‌ను జాతీయంచేయమని సెంట్రల్ గవర్నమెంటుకు రికమెండు చేశాము. నేను తణుకు పెట్టుబడివారికి వ్యతిరేకంగా మాట్లాడుతూ ఉంటే ఎందుకు వారిని బలపరుస్తున్నారో నాకు తెలియదు. ఈ అసంబ్లీ పాస్ చేసిన తీర్మానము మన రాష్ట్రంలో అధికారం వచ్చిన తర్వాత యీ ఫ్యాక్టరీ దగ్గర యేరియాలో రైతులందరూ కూడా మీకు షేర్స్ కడతామన్నప్పుడు మీరెందుకు దీనిని జాతీయం చేయరు? ఈ జాతీయం చేయడం అనేది మీ నేషనల్ కాంగ్రెసు చేసిన తీర్మానమే. అందుచేత యీ సుగర్ ఫ్యాక్టరీస్‌ను జాతీయం చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. చాలా మాల్ అడ్మినిస్ట్రేషన్ జరుగుతోంది. అట్లాగే యీ చెరకు రైతులందరికి నేను రైతు బాంధవుడనంటారు—మన చొక్కారావుగారు వారందరికీ. క్రషర్ మీద 100 రూపాయలు పెట్టామని, యజమాని యిష్టం లేకపోతే క్రషర్‌కు వీలులేదని జి. ఓ. యిస్యూ చేశారు. పర్మిషన్ యెందుకు తీసుకోవాలి. ఆయన మొత్తం చెరకు అంతా క్రష చేస్తామని గ్యారంటీ మీరు యిస్తారా? మీరు గ్యారంటీ యివ్వకుండా రైతు పెట్టుకోమని డైరక్షన్ యిస్తే మీ రైతు బాంధవ్యం యేమి ఉంది? తాత్కాలికంగా పాస్ చేశాము అంటున్నారు అసలు యెందుకు పాస్ చేయాలి? అట్లాగే అగ్రికల్చరల్ లేబర్ విషయం వచ్చేప్పటికి యిళ్ళ స్థలాలుకోసం ఆర్డినెన్స్ ద్వారా పర్మిషన్ యివ్వవచ్చు. కోర్టుకు పోకూడదని అందులో లేదు. చాలామంది కోర్టుకు పోయి స్టే తెస్తున్నారు. ఈ రకంగా కోర్టుకు పోనీయకుండా ఉండేటటువంటి కండిషన్స్ యెందుకు పెట్ట లేదు? ఈ రకంగా చాలామంది కోర్టుకు పోయి యీ స్థలాలు రాకుండా హౌవుస్ సైట్స్ పోగొట్టుకున్నారు. హరిజనేతరులలో చాలామంది లాండ్‌లెస్ పూర్ ఉన్నారు వాళ్ళందరూ అన్ సెటిల్ గ్రామములలో ఉన్నారు. పంచాయతీ ఖబ్జా ఉన్నాయి యివ్వడానికి లులేదని హైకోర్టు ఒక జడ్జిమెంటు యిస్తే దానిని ఆధారము చేసుకొని ఆ పట్టాలన్నీ పోయాయి. దానిని సాల్వ్ చేయడం కోసము ఎఫక్టివ్ స్టెప్స్ తీసుకొని

తీరాలి. రెవెన్యూ డిపార్టుమెంటు సమస్య వచ్చినప్పుడు ముఖ్యంగా లిబరల్ గా చూడండి పంటలు పోయిన చోట పన్నులు విషయంలో లిబరల్ గా అని టెరల్ ఆర్డర్స్ పంపించారు ఈ ఆర్డర్సు ప్రకారం లిబరల్ గా మాస్తామని వెస్టరన్ జిల్లాలో 8 పల్లం తాలూకాలకు మీరు లెవీ లేకుండా చేయాలంటే బస్తాకు 5 రూపాయలు కావాలని యీ రకంగా ఎమర్జన్సీలో రెవెన్యూ డిపార్టుమెంటు క్రింద వాళ్లు లంచగొండి విధానానికి యేమీ భయపడకుండా రైతుల దగ్గర నుంచి వసూలు చేస్తున్నారు. సి.ఐ.డి. వాళ్లు యేమి చేస్తునారు ఈ ఎమర్జన్సీలో యింత ఓపెన్ గా లంచగొండితనం జరుగుతుంటే ప్రజలు యేమీ అర్థం చేసుకుంటారు. నా ఉద్దేశ్యమేమిటంటే యెక్కడయితే పంటలు పోయినాయో అక్కడ పన్నులు రెండవపంటలో ఇస్తామని వాయిదా అడిగితే మీరు వాయిదా ఇవ్వండి. వారికి హార్డుషిప్ వచ్చినప్పుడు మనము కన్సిషన్ కోసం చూడాలి. దీనికి ముఖ్యమంత్రి గారు ఏమి చెబుతారు? ఒక ప్రక్క రైతుల విషయం మాట్లాడుతున్నామని గోల పెడతారు. 8 రూ. లు హార్స్ పవర్. 10 హార్స్ పవర్ ఉంటే 80 రూ.లు కట్టాలి. ఈ విధంగా ఉంది అభివృద్ధి 10 రూ. లు పెంచారు. ఎలక్ట్రిసిటీ విషయంలో టారిఫ్ కూడా పెంచారు ఒక ప్రక్క గ్రోమోర్ ఫుడ్ కేంపైన్ ఉంది. సెంట్రల్ గవర్నమెంటు ఆబ్లిగేషన్ తో మీట్ కావాలి. హరిజనుల విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాదలిచాను ఒక హరిజనుని దగ్గర 10 వేల రూపాయలు తీసుకొని ఆ భూమి యివ్వకుండా ఆ భూమిని స్వాధీనం చేసుకొని ఆ భూమిలో పండిన పంటను దక్కకుండా, ఆ హరిజనుడు పోలీసు కంప్లయింట్ ఇస్తే చీకటి పడిన తరువాత మొత్తం హరిజన పేటలో ధాన్యం పట్టుకుపోతే వాళ్లు provoke అయినప్పుడు పోలీసు కాల్పులు జరిపారు. అందులో ఒక హరిజనుడు చచ్చిపోయినాడు. ఇది West Godavari District లో దిరుసుమర్రు గ్రామంలో జరిగింది. ఇది చాలా సీరియసు విషయం. మీరు యెంక్వయిరీ చేయించండి. ఆ గ్రామము స్వయముగా వెళ్ళాను మాట్లాడాను. అక్కడ హెరాసుమెంటు యెట్లా జరుగుతోందంటే హరిజనులు మూడు సంవత్సరములు నుంచి ధాన్యం పంట పండించుకుంటూ ఉంటే ఆ 28 యెకరములును ఆర్డరు లేకుండానే భూస్వామికి free పట్టా యిచ్చేసామని, 10 రోజులు ఆగండి పంట దక్కుతుందని ముఖ్యమంత్రిగారికి చెప్పాను, అక్కడ ఉన్న గవర్నమెంటు ఉద్యోగులకు చెప్పడం జరిగింది. ఆ హరిజనులు 20 పాయింట్స్ ప్రోగ్రామ్ను బలపరచడం కోసం ఆ పంచాయతీ ఉత్సవాలలో ఊరంతా ఊరేగింపు చేసుకుంటూ ఉంటే, యీలోగా పోలీసులు వచ్చి ఊర్లో ధాన్యం అంతా తీసి వేశారు. ధాన్యం అంతా వెళ్ళి పోయింది, ఈ ధాన్యం అంతా ప్రభుత్వం స్వాధీనంలో ఉంది. అంటే ప్రభుత్వ యంత్రాంగంలో ఉండే ఆఫీసర్లు ప్రభుత్వం అనుసరిస్తున్న పాలసీకి అనుగుణంగా బిహేవ్ చేయకపోతే యెటువంటి దుష్పరిణామాలు వస్తూ ఉంటాయో ఒకసారి దృష్టిలో పెట్టుకోమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎమర్జెన్సీలో మనం మాక్జిమమ్ హెల్ప్ ఈ వర్గాలకు చేయాలని అనుకుంటున్నామో అది అందడం లేదు. అందుకు కారణం బ్యురాక్రసి. మంత్రి వర్గానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. క్రింద రెవెన్యూ ఇనస్పెక్టరు వ్రాసిన తాసిల్దారు సపోర్టు చేస్తారు. తాసిల్దారు వ్రాసినది కలెక్టరు సపోర్టు చేస్తూ ఉంటారు. నేను మంత్రివర్యులకు 12-00 noon

దగ్గరకు వెళ్ళినప్పుడు వారు కూడ క్రింద రిపోర్టు యాక్సెప్టు చేయడం కాదు అని మనవి చేస్తున్నాను. దానిని పరిశీలన చేసి చర్య తీసుకోకపోతే ఫైనల్‌గా పరిపాలన చేస్తుందిగాని ప్రజాస్వామ్యం కాదు. న్యాయసమ్మతమైన ఇష్యూస్ ప్రభుత్వ దృష్టికి వస్తే క్రింది ఆఫీసరులు యేమి వ్రాస్తే దానికి స్టిక్ ఆన్ అయ్యే విధానం మారకపోతే బ్యూరాక్రసి నిలిచిపోయి డెమొక్రటిక్ యెలిమెంట్సు దెబ్బ తింటాయని మనవి చేస్తున్నాను. భూసంస్కరణలు అమలు జరపడంలో అధికారంలో వున్న మీ పార్టీవారు తప్పు డిక్లరేషన్ ఇచ్చినట్లయితే—మా పార్టీ అని కాకుండా, యెవరు తప్పు డిక్లరేషన్ యిచ్చినా వారిని ప్రాసిక్యూషన్ చేయడం ప్రారంభించండి. జిల్లాలలో యింతవరకు లాండ్ దొరకదు ఇదివరకే బినామి అయిపోయినాయని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంగళరావు:—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పే తీర్మానం ప్రతిపాదించిన దానిమీద గౌరవ సభ్యులు చాల మంది మాట్లాడారు. నేను గత సంవత్సరం ఫిబ్రవరి మూడవ తారీఖునాడు దీనిమీద జవాబు చెప్పాను. మళ్ళీ యీరోజు ఫిబ్రవరి నాలుగవ తారీఖునాడు ఈ చర్చకు రిప్లయి యిస్తున్నాను గత సంవత్సరం నా వుపన్యాసం ఏమి చెప్పాను అని రాత్రి నా ఉపన్యాసం చదివాను నేను యేమి చెప్పాను గవర్నమెంటు యేమి చేసినది అని బాలన్స్ షీట్ డ్రా చేయాలనే ఉద్దేశ్యంతో గత సంవత్సరం యిచ్చిన సమాధానం చదివాను ఆ ఉపన్యాసం చదివిన తర్వాత గత సంవత్సరం ప్రభుత్వం చేసిన వాగ్దానం కంటే యెక్కువ చేసినదనీ చెప్పడానికి నాకు సంతోషంగా యున్నది. ఇక్కడ మాట్లాడినటువంటి గౌరవ సభ్యులుకూడ గవర్నమెంటు యేమి చేయలేదని చెప్పలేదు కొంతమంది తప్ప. చేశారు గాని యింకా చేయాలని చెప్పారు. నిజంగానే యింకా చేయాలి. చేసినది తక్కువ చేయవలసింది ఇంకా ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం యేమరుపాటుగా లేదని మనవి చేస్తున్నాను, చేయవలసింది చాల యున్నది. ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తున్నదని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం నుంచి ఈ సంవత్సరంలో దేశంలో పెద్ద మార్పులు మనం చూశాము. అత్యవసర పరిస్థితి ప్రకటించడం, దేశంలో వున్న ప్రజాస్వామ్యాన్ని రక్షించి మన దేశాన్ని పటిష్టం చేయడానికి ప్రధాన మంత్రి తీసుకొన్న చర్య మన దేశాన్ని మనలను కాపాడింది అని ధైర్యంగా చెపుతున్నాను. రంగదాసుగారు, కొంతమంది చెప్పారు. ప్రజాస్వామ్యం పాడయిపోంది, వ్యక్తి స్వాతంత్ర్యం పాడయి పోయిందని చెప్పారు. ఒక్కటి మనవి చేస్తాను. ప్రధాన మంత్రి అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా సముచితమైన చర్య తీసుకోకపోతే ప్రజా స్వామ్యం ఉండేది కాదు. మనం ఉండే వాళ్ళం కాదు, ప్రతిపక్షం లేదు నేను ధైర్యంగా చెప్పగలిగాను అని ఒకరిద్దరు అనుకోవచ్చు. కాని మనకు తెలియక పోవచ్చు. ఇప్పుడున్న పరిస్థితులు, దేశంలో రాజకీయ విషయాలు. కొంతమంది వ్యక్తులు, యిప్పుడున్న ప్రజాస్వామ్య విధానాన్ని విదేశీ శక్తుల సహాయంతో, సి. ఐ. ఏ ఏజెంట్స్ సహాయంతో ప్రభుత్వాన్ని కూలగొట్టి బంగ్లాదేశ్‌లో తీసుకొవచ్చిన పరిస్థితి తీసుకురావాలనే కుట్రకు పథకం వేసే శక్తులు [illegible] ఉన్నాయి. ఒక మాట అడుగుతున్నాను. ఎవరైయినా

విమర్శించినటువంటి వారికి చట్టబద్ధంగా, సక్రమంగా ప్రవర్తించిన వారికి ఎక్కడ యిబ్బంది కలుగుతుందని అడుగుతున్నాను మన రాష్ట్రంలోనే ప్రశ్న వస్తుంది. ఎవరైనా యిట్లాంటి కుట్ర యిటువంటి శక్తులతో చేతులు కలిపే వారి ప్రమేయానికి వెళ్ళాము కాని అవకతవకలు మాట్లాడిన వారి జోలికి పోలేదు. ప్రజాస్వామ్యానికి ఎక్కడ ఇబ్బంది కలిగించింది, ఎవరికి ఇబ్బంది కలిగింది. రంగదాసు గారు కొంతమంది వ్యక్తులు చెప్పారు. ఎక్కడ వ్యక్తి స్వాతంత్ర్యం భంగం అయింది. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి యిష్టం వచ్చినట్లు బ్లాక్ మార్కెట్ చేసి యిష్టం వచ్చినట్లుగా వ్రాతలు వ్రాసే వారికి ఇబ్బంది వచ్చినది. అట్లాంటి లైసెన్సులు రద్దు అయినాయి. యిష్టం వచ్చినట్లుగా మాట్లాడి వ్రాసేవారికి ఒక లిమిట్ పెట్టడానికి పనికి వచ్చినది ఒక సారి ఆలోచించండి. అన్ని రంగాలలో క్రమశిక్షణ వచ్చినది. భగవంతుడు ఇచ్చిన వరప్రసాదం యిది ఇది లేకపోయినట్లు మనం ఎక్కడికి పోయేవాళ్ళమో ? ముఖ్యంగా విద్యార్థుల పరిస్థితి ఎట్లా వచ్చినది ? యూనివర్సిటీల పరిస్థితి ఎట్లా వచ్చినది. మన కాలేజిలలో విద్యార్థులు ఎక్కడికి పోతున్నామో ఆలోచించలేని పరిస్థితులలో ఈ ఎమర్జెన్సీ రావడం వల్ల అన్నిరంగాలలో క్రమశిక్షణ కలుగుతోంది. ఇండస్ట్రీస్ బాగా ఉన్నాయి. సర్వీసెస్ చాల జాగ్రత్తగావని చేస్తున్నారు. ఇది చాల మేలు చేసినది. నిజాం గవర్నమెంటులో ఉన్న వ్యక్తి స్వాతంత్ర్యం లేదు అన్నారు, నేను కూడ నిజాం గవర్నమెంటులో పౌరుడిగా ఉన్నాను కాబట్టి చెప్పుతున్నాను. ఇది వరకు ఉన్నటువంటి లైసెన్సు మాత్రం రద్దు అయింది. బాగా క్రమశిక్షణ కలగడానికి పనికి వచ్చినది ఇందిరాగాంధి కనుక ఈ పని చేశారు గాని యింకొకరి వల్ల అయ్యేది కాదు. ఇంకొకరు ఈసాహసంచేసి ఉండేవారు కాదు. బంగ్లాదేశంలో ఏ గతి పట్టిందో గవర్నమెంటుకు యివ్వాళ మనకు కూడ అదేగతి పట్టి ఫాసిస్టు శక్తులకు ఆలవాలంగా ఉండేది అది తప్పించడానికి ప్రధానమంత్రి చేశారు ఎవరైనా సంకుచితంగా చూస్తే పొరపాటు చేసినవాళ్ళం అవుతాము. ఉత్పత్తి బాగా పెరిగింది. ఒక మంచి దశలోకి రావడానికి మనం ముందుకు వెళ్లుతున్నాము దేశంతోపాటు మన రాష్ట్రంలో కూడ 'వివిధ' అంశాలపట్ల ఆర్డినెన్సులు పాస్‌చేసి 20 సూత్రాల కార్యక్రమం అమలు చేయడానికి పట్టుదలతో వెడుతున్నాము. అంతమాత్రంచేత అయిపోయిందని అనుకోవడం లేదు. బాగా అమలు చేయాలి. లోపాలు ఉంటే సరిచేసుకొని ఈ ఆర్థిక కార్యక్రమాన్ని తు.చ. తప్పకుండా అమలు చేసిననాడే మన ప్రధానమంత్రి తలపెట్టినవన్నీ చేసిన వాళ్ళం అవుతాము మా పార్టీ మీ పార్టీ అని కాదు. దీనిని అమలు చేయనప్పుడు, దీనికి వ్యతిరేకంగా ఉన్నప్పుడు మా పార్టీలో ఉండడానికి వీలు లేదు దయచేసి శెలవు తీసుకోమని చెప్పుతున్నాను. ఇది అమలు చేయనటువంటిపార్టీలో ముఖ్యమంత్రి కాదు, పి. సి. సి. ప్రెసిడెంట్ కాదు, ఎవరైనా ఉండడానికి వీలు లేదు. తు. చ తప్పకుండా దీనిని అమలు జరిపినప్పుడే యిక్కడ కూర్చోడానికి అవకాశం ఉంటుంది. వ్యక్తిగత అభిప్రాయాలు అడ్డం రావు. మా మీ పార్టీ సంగతి కాదు కాని మా పార్టీలో అట్లా ఎవరైనా ఉంటే దయచేయాల్సిందే. శ్రీకృష్ణగారు మాట్లాడుతూ పి.సి.సి. ప్రెసిడెంటుగారు ఏదో అన్నారని చెప్పారు.

అది ఆయన వ్యక్తిగతంగా అట్లా అనలేదు, తప్పు. పొరపాటు అభిప్రాయం ఉంటే తీసివేసుకోవలసిందని మనవి చేస్తున్నాను.

12-10 p.m. శ్రీ వి. శ్రీకృష్ణ :—ముఖ్యమంత్రి కావాలంటే సమాచారం పత్రికలనుంచి రాష్ట్ర కమిటీ సర్క్యులర్ల నుంచి ఇస్తాము.

శ్రీ జె. వెంగళరావు :—పార్టీ పాలసీకి ప్రత్యేకంగా ఎవరూ ఉండటానికి లేదు. ఎట్లా మిస్ అండర్ స్టాండింగ్ వచ్చిందో తెలియదు.

శ్రీ సి. వి. కె. రావు :- ఎవరు మంచివారో ఎవరు చెడ్డవారో చెప్పటానికి మేము సహాయం చేసేటప్పుడు ఎందుకు సలహా తీసుకోకూడదు?

శ్రీ జె. వెంగళరావు :—వారు చాలా అనుభవంకలిగిన వారు. రావుగారి సలహా తీసుకోకపోతే ఎట్లా? కొంప మునుగుతుంది. క్రమశిక్షణ మాత్రమే కాకుండా ధరలను అదుపులో పెట్టడం కూడా ఎమర్జెన్సీలో చేయగలిగాము. బ్లాక్ మార్కెటింగ్, హోర్డింగ్, స్మగ్లింగ్ యిటువంటివి అరికట్టడానికి బాగా పనికివచ్చింది. ఈనాడు రాష్ట్రంలోనే కాక దేశం మొత్తం మీద ధరలను ఎంత అదుపులో పెట్టగలిగామో తెలుస్తుంది అంతా బాగా జరుగుతోంది.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఎట్ ది కాస్ట్ ఆఫ్ రైట్స్.

శ్రీ జె. వెంగళరావు :—వారు రెండు రకాలుగా మాట్లాడగలరు. అది వారికి కుదురుతుంది.

శ్రీ సి. వి. కె. రావు :—అట్లా దెబ్బలు కొట్టవచ్చునా?

శ్రీ జె. వెంగళరావు :—రైతులకు ధర వస్తే కూలి వాడు చచ్చాడు చచ్చాడు అంటారు కూలివానికి ధర తగ్గితే రైతు నాశనమైనాడంటారు. వారు రెండు రకాలు గాను మాట్లాడవచ్చును. అది కూడా వచ్చినప్పుడు చెబుతాను.

శ్రీ టి. ఎల్లారెడ్డి (ఇందుర్తి) :—కూలివానికి ఎక్కడ తగ్గాయి?

శ్రీ జె. వెంగళరావు :—మినిమం వేజెస్ పెట్టాం కదా దానికి తగ్గితే ఎట్లా ఒప్పుకుంటాము. 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు చేయటానికి వీలుగా రాష్ట్ర స్థాయిలోను జిల్లా స్థాయిలోను రివ్యూ కమిటీలు చేసిన సంగతి తమకు తెలుసు. కమిటీల ఫంక్షనింగ్ విషయంలో సభ్యులు కొన్ని అభిప్రాయాలు చెప్పారు వాటిని బ్రాడ్ బేస్డుగా చేయాలని అన్నారు. తప్పకుండా ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఎక్కువ మంది ప్రజాప్రతినిధులను ఇన్‌వాల్వ్ చేయటానికి నేను కూడా ఆలోచిస్తున్నాను. శ్రీ రాములు గారు మాట్లాడుతూ ఈ కమిటీలలో ఎస్. పి. లెందుకు అన్నారు. హరిజనులపై ఎక్కడయినా అత్యాచారాలు జరిగినా, పోలీసులు ఎక్కడయినా పిచ్చిపిచ్చిగా శూపాల్యముల తరపున ప్రవర్తించినా, ప్రశ్నించటానికి వీలుగా ఎస్. పి. ని పెట్టాము. అక్కడికక్కడే అడగడానికి వీలుంటుందని పెట్టాం. హెరాస్‌మెంటు విషయంలో పోలీసులు ఎక్కడయినా హైహాండెడ్‌గా చేస్తే అడగటానికి పెట్టాం. అక్కరలేదంటే ఐదు నిముషాలలో [illegible]

శ్రీ బి. ఎల్లారెడ్డి :—ప్రతి కమిటీ సమావేశంలోను ఇటువంటి విషయాలు చర్చించడానికి అవకాశం ఉండాలి. అవకాశం యివ్వడం లేదు.

శ్రీ జె. వెంగళరావు :—ఈ కార్యక్రమం అమలు చేయడానికి చేతనైనంత వరకు చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకంటె బాగా చేస్తున్నామని నేను చెప్పలేను. అది సభ్యులు నిర్ణయించవలసి ఉంటుంది ప్రజాప్రతినిధులలోను ప్రభుత్వ యంత్రాంగంలోను కూడా ఒక ఊపు రావాలనే ఉద్దేశంతో నవంబరులో పంచాయతీరాజ్ సెలబ్రేషన్స్ అనే పేరు పెట్టి చేసాము. నేను ఒక్కమాట మనవి చేయదలచాను. కొంతమంది ఆఫీసర్లవద్ద లోపం ఉంటే ఉండవచ్చు. కాని మొత్తం మీద అఫీషియల్ మెషినరీ బాగా కదిలిందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. వారు కూడా దీనిని ఒక ఛాలెంజింగు టాస్క్‌గా తీసుకుని నా జిల్లా ముందు ఉండాలనే పద్ధతిలో చేసారు. మనలో కొంతమంది చెడ్డవారుండవచ్చు. అట్లాగే వారిలోను ఉండవచ్చు. కాని మెషినరీ కదిలించి కొన్ని సంవత్సరాలుగా సాధించలేని కార్యక్రమం సాధించామని చెబుతున్నాను ముఖ్యంగా ఆర్థిక కార్యక్రమాలు—భూములు పంచే కార్యక్రమాలు, ఇండ్లస్థలాలు పంచే కార్యక్రమాలు ఈ 19 రోజులలో బాగా సాగింది. ఆ కార్యక్రమం ఇంకా నడుస్తుంది నడువవలసిందే కూడా. కొన్ని సంవత్సరాలు నడిస్తే తప్ప మన సమస్యలు పరిష్కారం కావు. 19 రోజులతోనే తృప్తిపడ్డాం అనుకోవద్దు. ఒక ఊపు రావడానికి పెట్టాం అది. చాలామంది గౌరవ సభ్యులు అందులో పాల్గొన్నారు కూడా వ్యవసాయ రంగం గురించి గౌరవ సభ్యులు చాలామంది మాట్లాడారు. గవర్నరుగారి ప్రసంగంలో ప్రస్తావన లేదని చెప్పారు. మొత్తం మీద ఉత్పత్తి బాగా ఉంది. నిరుడు కంటె తగ్గలేదు. అధిక వర్షాల వల్ల అక్కడక్కడ రైతులకు కొంత ఇబ్బంది కలిగిన మాట నిజం. కొన్ని ప్రాంతాలలో వ్యాపార పంటలు దెబ్బతిన్నాయి. కొన్ని పల్లపు ప్రాంతాలలో మిగతా పంటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వానికి తెలుసు. అటువంటి సందర్భాలలో లీనియంట్ వ్యూ తీసుకున్నాం ఒకప్రక్క రైతులు నష్టపడ్డారు, పన్నులు వసూలు చేయవద్దు, బకాయిలు మాఫీ చేయాలి, రిమిషన్ ఇవ్వాలి అంటూ ప్రాజెక్టులు కట్టాలి నాగార్జునసాగరు వద్ద ఫర్టిలైజరు పరిశ్రమ పెట్టాలి అంటే ఎక్కడ జరుగుతుంది? ఎక్కడ తెస్తాం? రైతులకు ఎక్కడైనా ఇబ్బందికలిగితే లీనియంట్‌గా వ్యవహరిస్తాం. కలెక్టర్లకు ఓరల్‌గా కాకుండా కాన్ఫిడెన్షియల్‌గా వ్రాయడం జరిగింది. ఆ కాపీ సభవారికి ఇవ్వలేను కాని ఆటువంటి విషయాలలో లీనియంట్‌గా వెళ్లాలి. రాయలసీమలోను మహబూబునగర్ వంటి మిగతా చోట్ల వ్యాపార పంటలు దెబ్బతిన్న సందర్భంలో రిమిషన్ ఇవ్వాలని చెప్పాం. ఎక్కడైనా కష్టం ఉన్నప్పుడు రైతులను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన లేదు. ధరలు పడిపోయాయి అంటున్నారు. నిజమే, ఇది దేశం మొత్తంమీద ఒకేసారి జరుగుతోంది. ఇదే మన ప్లానింగులో ఉన్న లోపం. పెరిగితే పెరుగుతూ పోవడం, పడితే పడిపోవడం. రెండు మాసాల క్రితం మిరపకాయలు, ఉల్లిపాయలు, కూరగాయల ధరలు ఎట్లా ఉన్నాయి? ఈ రోజున ఎట్లా ఉన్నాయి? ఈనాడు బియ్యం ధర ఎంత?

బార్డరు దాటి స్మగ్లింగ్ చేసి తీసుకువెళ్ళినా కొనేవాడు లేదు. మద్రాసు, కేరళ రాష్ట్రం వారు కూడా బియ్యం తీసుకు వెళ్ళే పరిస్థితి లేదు. మహారాష్ట్రలో కూడా ఉత్పత్తులు రావడంవల్ల ధరలు పడిపోయిన మాట నిజం. రైతులకు కొంత ఇబ్బంది కూడా కలిగింది. కూలి చేసుకునేవారికి సౌకర్యంగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగులకు సౌకర్యంగా ఉంది రైతుకు కొంత ఇబ్బంది ఉన్న మాట నిజమే అందరిని ఒకేసారి కాపాడలేం. ఇది మన రాష్ట్రానికే సంబంధించిన విషయం కాదు. దేశం మొత్తానికి సంబంధించినది ధరలు ఫిక్స్ చేసేటప్పుడు అగ్రికల్చరల్ ప్రైస్ కమిషను వారికి మన అభిప్రాయం చెప్పాం. రైతులకు పెట్టుబడి అవుతున్నది. వ్యవసాయ కూలీలకు మినిమం వేజెస్ పెట్టాం. పవర్ టారిఫ్. ఫర్టిలైజరు ధరలు పెరిగాయి ట్రాక్టరు ధర, డీసెలు అయిలు ధర పెరిగాయి వీటన్నింటి బట్టి క్వి.టాలు రు. 96 లు ఇవ్వాలని చెప్పిన మాట నిజం. అఖిల భారత పరిస్థితుల దృష్ట్యా కన్స్యూమర్ దృష్ట్యా ఇంటర్నేషనల్ మార్కెటు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయం చేసారు ఆ విషయంలో మనం చేయగలిగింది లేదు మేము అందరం రైతులమే. వ్యవసాయమే వృత్తిగా గలవారమే. ఎవరో కొంతమంది సాక్రిఫైస్ కావాలి అందరికి ఒకేసారి చేకూర్చలేం సపోర్టు ప్రైస్ లేకపోతే ఇంకా పడిపోతాయి. పొగాకు పరిస్థితి చూడండి. క్రితం సంవత్సరం, ఈ సంవత్సరం ప్రత్తి పండించిన వారి పరిస్థితి ఏమిటి? ఐతే సాధ్యమైనంతవరకు రైతులపై వేసిన పెనాల్టీలను తీసివేసాము. ఒక్క గుంటూరు జిల్లాలోనే నాగార్జునసాగరు కెనాలు క్రింద 150 లక్షలు రద్దు చేసాం. రైతులు బకాయి ఉంటే లాండ్ రివెన్యూ ఇంటరెస్టు తీసివేసాం. అప్పులపై పీనల్ ఇంటరెస్టు తీసివేసాం. రైతుల పట్ల కఠినంగా ఉండానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఉన్న ధర ఎక్కువ చేయడానికి అవకాశం కలుగలేదు. ఎక్కడ రైతులకు ఇబ్బంది కలిగిందో అక్కడ సానుభూతితో చేస్తున్నాం అని మనవి చేస్తున్నాను లెవీ విషయం చెప్పారు ఎక్కడపండిందో అక్కడ తీసుకుంటున్నాం. పండని చోట లిబరల్‌గానే ఉంటున్నాం. గత సంవత్సరం ఈ రోజులలో మూడు లక్షల టన్నులు ప్రొక్యూరైతే ఈ సంవత్సరం 5 లక్షల టన్నులైనది. ఈ సంవత్సరం పది లక్షల టన్నులు వచ్చేట్లు ఉంది. గొడౌన్సు కనపడడం లేదు. వారికి హార్డ్‌షిప్ కలిగించి వ్యవహారం చేయాలనే ఉద్దేశం లేదు.
12-20 p.m. రంగదాసుదారు ఒక మాట చెప్పారు. ఈ మారిటోరియం మీరు ప్రకటించారుకదా ఈ మారిటోరియం ప్రకటిస్తే ఇప్పుడు అప్పు ఇచ్చేవారు ఎవరు ఉన్నారు. అని. నిజంగానే లేరు. వారు చెప్పింది నిజమే, దానికోసం ఒక ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసిన తరువాతే చేశాము. శ్రీకృష్ణగారు మరి మారిటోరియమ్ ప్రకటించిన తరువాత ఇతర స్టేట్ గవర్నమెంట్లు రిలీఫ్ ఇస్తున్నారు. మీరు ఎందుకు ఇవ్వరు అని అడిగారు. అది కూడా ఇవ్వాలనుకుంటున్నాము. ఈ మారిటోరియమ్ ప్రకటించి ఇంకా సంవత్సరకాలం ఉంది కనుక ఈ లోపునే ఎమెండుమెంటు డ్రాఫ్టు బిల్లు రెడీగా ఉంది. 2,500 రూపాయల లోపు ఆదాయం వచ్చే రైతులందరికి రిలీఫ్ ఇవ్వాలని ప్రభుత్వం దృష్టిలో ఉంది. ఆల్టర్‌నేటివ్‌గా ఈ రాష్ట్రం చరిత్రలో ఏ సంవత్సరములో లేనంత క్రెడిట్ ఈ సంవత్సరం ఇవ్వగలిగాము. 80 కోట్ల

రూపాయలు రైతులకు రుణాలక్రింద కోపరేటివ్స్ ద్వారా ఇచ్చాము కమ్మర్షియల్ బ్యాంక్స్ షెడ్యూల్ బ్యాంక్స్ కాక. లాండు మార్టుగేజి బ్యాంకుల ద్వారా. మీకు తెలుసు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్ స్కీమ్ ఉన్న ఒక్కొక్క జిల్లాలో ఏ సంవత్సరం జరగనంత, కోటి కోటి ఏభయి లక్షల రూపాయలదాకా సన్నకారు రైతులందరికి రుణాలు ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్ర చరిత్రలో జరిగినటువంటి క్రెడిట్ కన్నా 4 రెట్ల క్రెడిట్లు అన్నిటిలోను ఈ సంవత్సరం ఇవ్వడం జరిగింది నాకు తెలుసు ఇంతమాత్రం సరిపోదు. ఇంకా కావలసి ఉన్నది. బ్యాంకలకు దూరముగా ఉన్నటువంటి మారుమూల గ్రామాలకు అందలేదని మీరు చెప్పారు నేను ఒప్పుకుంటున్నాను ఒక్కోసారి ఇలా వస్తుంది. బాగా స్ట్రెన్ దెన్ చేయాలి దానికోసం మనం రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో రూరల్ బ్యాంకులు పెట్టి వాటికి బ్రాంచెస్ ఎక్కువగా పెట్టి రైతులకు కావలసిన సౌకర్యం ఇంకా ఎక్కువగా పెంచాలని ప్రభుత్వ ఉద్దేశం. నాగార్జున సాగర్ ఆయకట్టులో ఈ మార్చి లోపుగానే ఒక రూరల్ బ్యాంకు ఏర్పడబోతోంది, తరువాత వైజాగ్, శ్రీకాకుళం ప్రాంతాల్లో ఒకటి ఏర్పాటు కాబోతోంది. రాయలసీమ ప్రాంతాలలో ఒకటి ఏర్పాటు అవుతుంది. ఇట్లా మన రాష్ట్రంలో 4, 5 రూరల్ బ్యాంక్స్ ఏర్పాటు చేసి వాటికి ఒక 50, 60 బ్రాంచెస్ పెట్టి రైతులకు బాగా పరపతిని కల్పించాలని పెద్ద కార్యక్రమం తీసుకున్నాము. ఈ సంవత్సరం స్మాల్ ఫార్మర్స్ స్కీము క్రింది ఒక్కొక్క జిల్లాలో కోటి, కోటి 50 లక్షల దాకా రుణాలు దొరికినాయి. వైజాగులో ఒక్కరోజునే నేను కోటి 5 లక్షల రూపాయలు పంచి పెట్టాను హైదరాబాదు జిల్లాలో కోటి రూపాయలు పైచిల్లుగా పంచి పెట్టాను. ఖమ్మం జిల్లాలో నల్గొండ జిల్లాలో జరిగింది. ప్రభుత్వ భూములు పంచిన వారికి బావులు త్రవ్వుకోడానికి భూములు అభివృద్ధి చేసుకోడానికి కావలసిన కార్యక్రమం కోసం డబ్బు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా సహాయం తీసుకొని ప్రభుత్వ భూములు పంచి పెట్టబడిన ప్రతివారికి కూడా సహాయం చేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుకు వస్తుంది అనేమాట నేను చెబుతున్నాను కొల్లేటిలో ఇది వరకు భూమి అంతా వృధాగా ఉండేది. కృష్ణాజిల్లావారు ఎవరైనా ఉంటే వారికి తెలుస్తుంది. అగ్రికల్చరల్ రిఫైనాన్స్ కార్పొరేషను నుంచి స్కీములు తీసుకొని గవర్నమెంటు గ్యారంటీ ఇచ్చి కొల్లేటిలో ఉన్న భూమి కుటుంబానికి ఒక దానికి ఒక్కొక్క ఎకరం పట్టా ఇచ్చి అక్కడ 40 ఏసి ఎకరాలతో ఒక చెరువు పోయించి 40 గ్రామాలకి 40 చెరువులకి కోటి రూపాయలు గవర్నమెంటు డబ్బు ఇచ్చి అక్కడ ఫిషర్ మన్‌కి సహాయం చేసేటటువంటి కార్యక్రమం తీసుకున్నాము ఇట్లాంటి కార్యక్రమాలు వివిధ ప్రాంతాలలో తీసుకొని రాయలసీమలో, మహబూబ్‌నగర్ జిల్లాలో గొర్రెలు పెంచుకునేవారికి ఏ ప్రాంతంలో ఏ వృత్తి చేసుకుంటే ఆ ప్రాంతాలలో ఆ వృత్తులు చేసుకునేవారికి ఈ కార్యక్రమాలు తీసుకొని ఆర్థికంగా వారిని బలపరచటం అనేటటువంటిది పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలు చేస్తున్నాము. మీరు పరిశీలన చేయండి. ఈ కార్యక్రమాలు జరుగుతుంటే, ఎమ్. ఎల్. ఏ. లు కొంతమంది నియోజక వర్గాలకు పోనటువంటివారు కూడా నాకు తెలుసు.

ఇక్కడ కూర్చొని మీరు భూములు ఇచ్చారు అవి వారికి అందాయో లేదో అనే కూడా వారన్నారు. ఎక్కడ అందలేదో చెప్పండి. నేను హౌసు కమిటీ వేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఇళ్ళ స్థలాలుగాని భూములుగాని పంపకం సక్రమంగా జరగలేదని రిపోర్టు వస్తే నేను హౌసు కమిటీ వేస్తాను మీరు పోయి ఎంక్వైరీ చేసుకురండి. ఎవరైనా తప్పు చేస్తే శిక్షించడానికి కూడా నేను వెనుకాడను అని మనవి చేస్తున్నాను. సమాచారం తెలియకుండా చెప్పకండి. మీరు వెళ్ళి పెర్సనల్‌గా చూడండి. అవసరమైతే నేను ఈ హౌసునుండి కమిటీ వేసి ఎన్‌క్వైరీ చేస్తాను. అవసరమైతే 20 జిల్లాలకు 20 కమిటీలు వేసి శాసన సభ్యులను పంపించి మేము చేసిన పనులు నిజమా, బోగసా అని మీ దగ్గర సర్టిఫికేటు తీసుకోడానికి కూడా నేను సిద్ధంగా ఉన్నాను. రాష్ట్ర ఆర్థిక వనరుల విషయంలో గవర్నరుగారు చెప్పారు అదృష్టవశాత్తు భగవంతుని దయవల్ల మన ఆర్థిక పరిస్థితి బాగా ఉందని నేను మనవి చేస్తున్నాను. ఆర్థిక పరిస్థితి బాగోక పోతే రాష్ట్రంలో మనం ఏమీ చేయలేము. 1973 వ సంవత్సరంలో డిసెంబరు 10 వ తారీఖున మా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిననాడు ఈ రాష్ట్ర వార్షిక ప్రణాళిక 90 కోట్ల రూపాయలు. 7, 8 కోట్ల రూపాయలు ఓవర్ డ్రాఫ్టుతో వుంది మరుసటి సంవత్సరం ఓవర్ డ్రాఫ్టు తీసివేసి వార్షిక ప్రణాళిక 148 కోట్ల రూపాయలదాకా పెంచడం జరిగింది. అది మనకు కేంద్ర ప్రభుత్వం యిచ్చేటటువంటి 18 కోట్లు కాక. ఈ సంవత్సరం వార్షిక ప్రణాళిక 200 కోట్లు. 18 కోట్లు కాక. మొత్తం 218 కోట్లు ఖర్చు పెట్టుతున్నాం. రేపు వచ్చే సంవత్సరం వార్షిక ప్రణాళిక చర్చించేందుకు నేను 8 వ తారీఖునాడు ఢిల్లీ వెడుతున్నాను. బహుశః దీనికన్నా ఇంకొక 30, 35, 40 కోట్లదాకా ఎక్కువ చేసి మన రాష్ట్రంలో ఈ అభివృద్ధి కార్యక్రమాలను, మనం తలపెట్టినవాటిని పూర్తి చేసుకోవాలి. గౌరవ సభ్యులు చాలామంది మాట్లాడారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు అన్నీ పూర్తిచేయాలి. నాకు పూర్తిచేయాలనే తలంపు వుంది. విశ్వాసం కూడా వుంది. పరిస్థితులుకూడా మనకు అనుకూలంగా వున్నాయి. ప్లానింగు కమిషన్ వైస్-చైర్మన్, ఫైనాన్స్ సెక్రటరి కౌల్ ఈ మధ్య మన రాష్ట్రం వచ్చి నాగార్జునసాగర్ అవీ అన్నీ చూసి ఈ రాష్ట్రానికి న్యాయంగా సహాయం చేయాలి అనేటటువంటి ఒక అభిప్రాయానికి వచ్చారు దానివల్ల మనకు కొంత లాభము కూడా కలుగుతుందని నాకు విశ్వాసమున్నది. మనం తలపెట్టిన ఇర్రిగేషన్ ప్రాజెక్టులు త్వరలో పూర్తి చేయడమే కాకుండా క్రొత్తవాటినికూడా తీసుకోవాలి. మనమీద చాల పెద్ద బాధ్యత ఉన్నది. నిన్న శ్రీరాములుగారు చెప్పారు. మన రాష్ట్రంలో 31 శాతం ఇర్రిగేటెడ్ ఏరియా ఉంది; ముఖ్యమంత్రిగారు 70 శాతం చేస్తామన్నారు ఎట్లా చేస్తారు అని అడిగారు. నా ధ్యేయం అది. ఎందుకంటే పంజాబు మనకన్న చిన్న రాష్ట్రం. మనకన్న నీటివనరులు తక్కువగా ఉన్న రాష్ట్రం. వాళ్ళు గ్రౌండు వాటర్ ఎక్స్‌ప్లాయిట్ చేసి. దీనిని జాగ్రత్తగా వాడుకొని అక్కడ ఉన్నటువంటి ఏరియాలో 79 శాతందాకా ఇర్రిగేటెడ్ ఏరియాగా డెవలప్ చేసి రాష్ట్రాన్ని సిరిసంపదలతో తులతూగేటట్లు చేశారు. [illegible] నేను ఎప్పుడూ ఏ రాష్ట్రంతో పోల్చుకోదలచుకోలేదు. మనకన్న

ఉన్నతమైనటువంటి రాష్ట్రాన్ని తీసుకొని మనకున్న గోదావరి నదీ జలాలను సద్వినియోగం చేసుకొని మనకున్న గ్రౌండు వాటర్ పొటెన్షియాలిటీ మనం ఉపయోగం చేసుకొని ఈ 30 శాతాన్ని రాబోయే 5, 6 సంవత్సరాలలో 70 పర్సెంటుకి తీసుకువెళ్లడానికే మన ప్రణాళిక. దీనిని సాధించడమే ఈ ప్రభుత్వం యొక్క ధ్యేయం. ఆనాడు మన రాష్ట్రంలో దారిద్ర్యాన్ని తీసివేసి నిరుద్యోగ సమస్యను పరిష్కారంచేసి రాష్ట్రాన్ని ఒక ఉన్నత దశకు తీసుకువెళ్ళడానికి అవకాశం ఉంటుంది. **This is my target** అని మాత్రం నేను మనవి చేస్తున్నాను

శ్రీ సి. వి. కె. రావు :—బడ్జెట్ 17 న ప్రవేశపెడతారు కదా ఎట్లా ఇన్‌క్లూడ్ చేస్తారు ?

శ్రీ జె. వెంగళరావు :—చేస్తారు. 8 కి 13 కి 10 రోజులు తేడా ఉంది. గవర్నరుగారి ఉపన్యాసంలో మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మనం త్వరలో పూర్తి చేసుకోవాలి. మనకు అదో పెద్ద whi'e elephant 1973–74 వ సంవత్సరం ఈ ప్రాజెక్టు మీద 5 కోట్ల వరకు మనం ఖర్చు పెట్టాము దాంట్లో సగం పైగా సిబ్బందికే పోయింది. 1974–75 లో దీనిమీద 12 కోట్లు ఖర్చు పెట్టాము. 1975–76 వ సంవత్సరం దీనిమీద 17 కోట్లు ఖర్చు పెడుతున్నాము దీంట్లో మన ప్రణాళిక నుంచి 18½ కోట్లు కేంద్ర ప్రభుత్వంవారు ఈ సంవత్సరం ఈ ప్రాజెక్టు క్రింద అదనంగా మనకు ఇచ్చింది 8½ కోట్లు. వచ్చే సంవత్సరం ఈ ప్రాజెక్టు మీద 28, 38 కోట్లు ఖర్చు పెట్టాలనే ఉద్దేశంతో మెషినరీని గేరప్ చేశాము. రైట్ కెనాల్ కి ఒక చీఫ్ ఇంజనీరుని లెఫ్ట్ కెనాల్ కి ఒక చీఫ్ ఇంజనీరుని అప్పాయింట్ చేశాము. కొన్ని రోజులలోనే చార్జి తీసుకుంటారు. ఇంకా అదనంగా సర్కిల్స్ వేసి 4 సంవత్సరాలలో ఈ ప్రాజెక్టును పూర్తిచేసి తీరాలని గవర్నమెంటు కృత నిశ్చయంతో ఉంది. ప్రపంచ బ్యాంకు ఎయిడ్ కూడా మనకు రాబోతోంది. దగ్గర దగ్గరగా వాళ్లు అంగీకరించారు. ఫైనల్ అగ్రిమెంటు మార్చిలో సైన్ కాబోతోంది. ఈ డబ్బు తీసుకొని ఈ కార్యక్రమాన్ని నాలుగు సంవత్సరములలో పూర్తిచేసి నాగార్జునసాగర్ యొక్క బెడద మనం వదలించుకోవాలి. దాని లాభం మనం పొందాలి ; అనేటటువంటి కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది. అట్లాగే పోచంపాడు ప్రాజెక్టు ఉంది. ఇపుడు శాంక్షన్ అయిన ప్రాజెక్టువరకు ప్రపంచ బ్యాంకు ఎయిడ్ వస్తుంది ఆ కార్యక్రమం మనం అనుకున్నట్లుగా జరుగుతుంది గోదావరి బ్యారేజి కూడా మీకు తెలుసు ఈ సంవత్సరం మనం 10 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. దానికి ప్రత్యేకంగా చీఫ్ ఇంజనీరును వేయడం జరిగింది. దాని మీద వరల్డ్ బ్యాంకు ఎయిడ్ వచ్చింది. వచ్చే సంవత్సరం కూడా ఆ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేసి కూడ 4 సంవత్సరములలో పూర్తి చేయడానికి సుమారు 52 కోట్ల రూపాయలతో కార్యక్రమం చేస్తున్నాము దానిలో 35 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు ఎయిడ్ మనకు దొరికింది. ఈ కార్యక్రమం కూడా పూర్తి అవుతుందనే మాట నేను మనవిచేస్తున్నాను. మీకు తెలుసు. తెలంగాణాలో నిజాము సాగర్ ప్రాజెక్టు రిమోడల్ చేస్తున్నాము. దానికి కూడ

ఈ సంవత్సరం 2 కోట్లు ఇచ్చాము. ఆ కార్యక్రమంకూడా బాగానే జరుగుతున్నది.
12.30 p.m. తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌కి 3 34 కోట్లు యిచ్చాము. మైలారం ప్రాజక్టును, పులివెందల ప్రాజక్టును పూర్తి చేయాలనే కార్యక్రమమును తీసుకొన్నాము. వంశధార ప్రాజక్టు శ్రీకాకుళం జిల్లా ప్రజలకు ప్రాణప్రదమైనది, దీనికోసము వారు ఎంతో కాలముగా ఎదురుచూస్తున్నారు ఈ ప్రాజక్టుకు ఈ సం. రం 3 కోట్లు యిచ్చాము. వచ్చే సం. రం. 4 కోట్లు యిస్తామని చెప్పాను 1977 నాటికి వాటి నీటిని అక్కడి ప్రజలకు యివ్వాలని పట్టుదలగా వుంది. ఇస్తాము. దానికోసము మనము మొదలు పెట్టిన మధ్యతరహా ప్రాజక్టులన్నింటిని ఈ సం రం. పూర్తి చేస్తున్నాము. గత సం రం. 4 ప్రాజక్టులు మొదలు పెట్టాము శ్రీకాకుళం జిల్లాలో 2, విశాఖపట్టణము జిల్లాలో 2. ఖమ్మం జిల్లాలో 1, మొదలుపెట్టాము. సోమశిలను మొదలుపెట్టాము సోమశిల బాగ్చి శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పారు సోమశిల ప్రాజక్టు వచ్చే సం. రం ఎక్కువగా డబ్బు యిస్తున్నాము కావలి కెనాల్‌కి టెండర్స్ పిలిచాము. సోమశిల ప్రాజక్టును మొదటి దశను పూర్తిచేసి రెండవ దశను చేపట్టాలని అన్నారు. నెల్లూరు జిల్లాలోని మెరక తాలూకాలకు కలుగచేయాలనే శ్రద్ధ ప్రభుత్వానికి వుంది. నెల్లూరు జిల్లా ప్రజలు ఎంతోకాలముగా గా ఎదురు చూస్తున్న ప్రాజక్టు ప్లానులో లేకపోయినా నేను ధైర్యముగా శంకుస్థాపనచేసి వచ్చాను వచ్చే సం. రం. డబ్బు ఇచ్చి ఈ కార్యక్రమాన్ని సాగిస్తాము మైనర్ ఇరిగేషను చాలా ముఖ్యమైనది మైనర్ ఇరిగేషనుకు 4 ప్రణాళికలో 10 కోట్లు ఖర్చు పెట్టాము. గత సం. ర 11 కోట్లు ఖర్చు పెట్టాము; వచ్చే సం. రం. 13 కోట్ల వరకు పోతుంది. పెద్ద ప్రాజక్టులవల్ల లాభము కలిగిన ప్రాంతాలకు చిన్ననీటి వనరులద్వారా లాభము కలగాలనే ఉద్దేశ్యముతో మైనరు ఇరిగేషను విషయములో ఎక్కువ శ్రద్ధ తీసుకొంటున్నాము కృష్ణా గోదావరి డెల్టాలలో మోడర్నైజేషను కావాలన్నారు ప్రాజక్టులు కట్టడమే కాదు. ప్రతి నీటి చుక్కను సద్వినియోగము చేసిననాడే ఎక్కువ పంటలు పండించడానికి అవకాశమును కలుగచేసిన వారమవుతామని శ్రీరాములు గారు చెప్పారు మన రాష్ట్రములో సగానికి సగము నీరు వృధా అవుతుంది. ప్రాజక్టులపైన ఎక్కువ ఖర్చు అవుతున్నది. సర్ ఆర్థర్ కాటన్ ఎకరానికి 50 రూ లు ఖర్చు పెట్టినది ఇప్పుడు ఎకరానికి 300 రూ. లు ఖర్చు పెడుతున్నాము ప్రతి నీటి చుక్కను ఉపయోగించుకొని ఇరిగేటెడ్ డ్రై క్రాప్స్‌ని కూడా పండించే ప్రయత్నము చేయ్యాలి. పంజాబులో వాడుకొంటున్నట్లు మాగ్జిమమ్ వాటరును వినియోగించుకోవాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యము దానికోసము కమాండ్ ఏరియా డెవలప్‌మెంటు అథారిటీస్‌ని వేశాము. ప్రతి నీటి చుక్కను సద్వినియోగము చేసుకొని కరువు కాటకాలతో బాధపడే ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలనేదే ప్రభుత్వ పథకము. పోచంపాడుకు ఈ అథారిటీ వుంది తుంగభద్ర హైలెవెల్ కెనాలుకు నాగార్జునసాగర్‌కి, కె. సి. కెనాల్ ప్రాంతాలకు వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ తీసుకొని కమాండ్ ఏరియా డెవలప్‌మెంటు అథారిటీ విస్తరించబడుతుంది. కృష్ణా, గోదావరి డెల్టాలను మోడర్నైజ్ చేస్తే ఎక్కువ పంటను పండించవచ్చు. మేజర్

మిడియమ్ మైనర్ ఇర్రిగేషన్ వల్ల లాభపడిన ఏరియాలకు గ్రౌండ్ వాటర్‌ని ఎక్స్‌ప్లాయిట్ చేసి లాభము కలుగచేయాలని ప్రయత్నం చేస్తున్నాము. గ్రౌండ్ వాటర్ ఎక్స్‌ప్లాయిటేషనుకు కార్పొరేషనును పెట్టాము. కార్యక్రమము ప్రారంభమైనది. ఇక పవర్ ప్రాజక్టులగూర్చి చెప్పారు. రాజారాం గారు నిన్న ప్రశ్నల సందర్భములో చెప్పివున్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు కొంత ఆలస్యమైనా ఈ నెలాఖరు లోపల లోయరు సీలేరు ప్రాజక్టు ఒక సెట్ జనరేషనుకు వస్తుంది. 4 నెలల తరువాత ఇంకొక సెట్ జనరేషనుకు వస్తుంది. వచ్చే ఆర్థిక సం. రం. లో కొత్తగూడెంలో 2 సెట్స్ జనరేషన్‌కి వస్తాయి. నాగార్జునసాగర్ హైడల్ ప్రాజక్టు క్రింద ఒక సెట్ వస్తుంది. శ్రీశైలం, విజయవాడ థర్మల్ స్టేషన్ వస్తుంది ఫేజ్ ప్రోగామ్ క్రింద పెడుతున్నాము. శ్రీశైలం ప్రాజక్టుకు లోను దొరికినా, దొరకకపోయినా ఎక్కువ డబ్బును ఖర్చు పెట్టాలని అను కొన్నాము. సౌది అరేబియానుంచి ఎయిడ్ వస్తుందనుకొంటున్నాము. ఈ మధ్య జర్మన్ కన్సల్టెంట్స్ వచ్చి చూశారు. ఫైనలైజ్ కాలేదు. నాగార్జున సాగర్ హైడల్ ప్రాజక్టుకు ఔట్ సైడ్ ది ప్లాను నుంచి మెషినరీ కోసము ప్రయత్నము చేస్తున్నాము ఈ కార్యక్రమాలద్వారా వచ్చే సం. రం. పవర్ విషయములో కంపర్టబుల్ పొజిషన్ వుంటుంది. సూపర్ థర్మల్ స్టేషన్స్ విషయం చెప్పారు. పార్లమెంటులో కె. సి పంత్‌గారు చెప్పిన జవాబు నిన్న చదివి వినిపించాము ప్రభుత్వము చాలా పట్టుదలగా వుంది మనది చాల స్ట్రాంగ్ కేసు. చివరివరకు ఫైట్ చేసి సాధించాలి. సింగరేణిలో పిట్‌హెడ్ స్టేషన్‌ను పెడితే సదరన్ స్టేట్స్‌కి, మహారాష్ట్రకు సప్లయి చేసే స్థితిలో వుంటాము. రూరల్ ఎలక్ట్రిఫికేషను గురించి చాలా మంది చెప్పారు 20 పెర్సెంటు పెడితే రెమ్యు నరేటివ్ స్కీము కాదని, యిబ్బంది అవుతోందని చాలామంది చెప్పారు. రాజారాం గారు, నేను, చేర్మన్, ఎలక్ట్రిసిటీ బోర్డుతో మాట్లాడి 12 పెర్సెంటుతో ఎలక్ట్రిఫై చేయాలని ఆర్డరు ఇచ్చాము. యిబ్బంది తొలగిపోతుంది. పవర్ టారిఫ్ పెంచక తప్పలేదు ఒక ప్రక్క ఉద్యోగులకు డి. ఏ పెంచుతాము. అన్ని సౌకర్యాలు కలుగచేస్తాము కాస్ట్ ఆఫ్ ది ప్రొడక్షన్ పెరుగుతున్నది కోల్ టన్ను ధర 60 రూ. లు వుండేది కోల్ మైన్స్‌లోని ఉద్యోగులకు వేతనాలు పెంచుట వల్ల టన్ను ధర రు. 90/ లు అయినది. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు డి. ఏ. పెంచినందువల్ల ఆర్. టి. సి వారినుంచి డిమాండ్ వచ్చింది. దీనివల్ల కొన్నికోట్ల రూపాయలు పెరుగుతున్నవి. త్రాగేవాడే తాళ్లపన్ను కట్టాలన్నట్లుగా పన్ను భారమును వహించాల్సివుంటుంది. అగ్రికల్చరల్ సెక్టారులో నష్టము వస్తున్నది రైతుల పైన పన్ను వేయాలంటే నాకు ఎంతో బాధగా వుంటుంది. 40 కోట్ల లాస్‌తో రన్ అవుతున్నది. దానికోసము పవర్ టారిఫ్‌ని పెంచకతప్పలేదు. లేకపోతే కొత్త గ్రామాలకు కరెంటును యివ్వలేము. కాస్ట్ ఆఫ్ ది ప్రొడక్షన్ పెరిగింది ఉద్యోగుల జీతాలు ఎక్కువయినవి. కోల్ ప్రైస్ ఎక్కువయినది. ఫీల్ ఫరేజి ఎక్కువయినది. ట్రాన్స్‌మిషన్ లైన్స్ సరిగా లేకపోవుటవల్ల వేస్టేజి ఎక్కువవవు తోంది. ఇవన్ని ఆలోచించే ఎక్కువ చేయడం జరిగింది. సభ్యులు కూడా ఈ యిబ్బందులన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. గోదావరి నది

జలాల పరిష్కారం విషయంలో ఉభయ సభలలోను గౌరవ సభ్యులు చాలా బాగా మాట్లాడినారు. చాలా సంతోషము. నేను చేసిన దానికి చాలా సంతోషము
12-40 p. m. ఎవ్వరు పరకమైన, మాట అనకుండా అందరూ బలపరిచారు. నాకు కూడ ఎంతో సంతోషముగా వుంది సామాన్యముగా ఏ ముఖ్యమంత్రి ఈ రిస్క్ తీసుకొనలేరు ఇది పొలిటికల్‌గా మీకు దెబ్బ అని చాలామంది భయపెట్టారు ఈ ముఖ్యమంత్రి తెలంగాణాకు అన్యాయము చేశారు ఆంధ్రకు అన్యాయము చేశారు అని అంటారు, మీకు పొలిటికల్‌గా దెబ్బ అని భయపెట్టారు. ఈ రాష్ట్రానికి మేలు చేయడానికి ప్రయత్నము చేస్తున్నపుడు భయపడవలసిన అవసరము లేదని పెర్సనల్ రిస్క్ అనుకొన్నాను. కోర్టుద్వారా అయితే ఏ 20 సం. లకో తేలుతుంది. ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశములో కూర్చొన్నాను పరిస్థితులు మనకు అనుకూలముగా లేవు. మనకు పైనవున్న నలుగురు ముఖ్యమంత్రులు ఒకటి అయినారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక్కరూ ఒక్కటి అయినాడు. పెర్సంటేజ్ ఆఫ్ ఎగ్జిస్టింగ్ యుటిలైజేషను మనది ఎక్కువ అయినది వారంతా అప్పర్ రీచెస్‌లో వున్నారు. కాచ్‌మెంట్ ఏరియా వారికి వుంది. లాభము పొందుతున్నారు మీరు ఎట్లా బ్లాక్ చేస్తారనేది వుంది. కేంద్రప్రభుత్వము, ట్రిబ్యునల్ ప్రిజిడిషియల్ మైండ్‌తో వున్నారు. దీని నుండి మనం బయటపడాలి, నన్ను జగజీవన్‌రాంగారు మీటింగుకు పిలిచి సాయంత్రంలో ఒక ఎగ్రిమెంటుకు రావాలని చెబితే నేను స్టడీ చేయలేదు, కాగితాలు తీసుకురాలేదు, నేనిప్పుడు మాట్లాడలేను, నాకు టైమ్ ఇవ్వండి, ఒక్కొక్క ముఖ్యమంత్రితో మాట్లాడి సెటిల్ చేసుకొని వస్తాను కాని ఇప్పుడే సెటిల్ చేయమంటే చేయలేదు అని చెప్పి బయట పడ్డాను. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌తో, ఎడ్వకేట్ జనరల్‌తో, జాఫర్ అలీ వంటి చీఫ్ ఇంజనీర్స్‌తో ఏమి చేస్తే మన రాష్ట్రానికి మేలు కలుగుతుందో మాట్లాడాను. అందరితో ఒకసారి కలసి మాట్లాడితే లాభం వుండదని ఒక్కొక్క చీఫ్ మినిస్టరుతో మాట్లాడి, బెంగుళూరు వెళ్లి, అక్కడ మాట్లాడి, మహారాష్ట్ర చీఫ్ మినిస్టరుతో మాట్లాడి సెటిల్ చేసుకుని ఆ కాగితాలు తీసుకువచ్చి కేంద్రానికి ఇచ్చాను. వారు చేసింది ఏమీ లేదు. మేము వ్రాసుకున్న ఎగ్రిమెంటును వారు ఏప్రూవ్ చేశారు. దానివల్ల లాభం కల్గిందని చెప్పటానికి నేను సంతోషిస్తున్నాను. లాభం కల్గిందనే మాట ఎక్కడా ప్రెస్‌లో వ్రాయవద్దు. కృష్ణాజలాల సమస్య 15,16 సంవత్సరాలు అలా పడి వుంది. పది శాతం నీటిని వాడుకుని 90 పర్సంటు నీరు సముద్రంలో పడుతుంటే మనం తగాదాలు పెట్టుకొని వుంటే లాభం లేదు, అందు వల్ల జనరేషన్ దెబ్బతింటుంది.

ఇక, పోచంపాడు తెలంగాణా ప్రజలకు ఆశాజ్యోతి వంటి ప్రాజెక్టు. దీనిగురించి ఎంతోకాలం నుండి ఆశలు పెట్టున్నారు వెనుకటి నైజాం గవర్నమెంటే ఫౌండేషన్ స్టోన్ వేసి వుంటే ఇప్పటికి వచ్చి వుండేది. అది ఈనాటికి జరగలేదు. ఎగ్జిస్టింగ్ పోచంపాడు ప్రాజెక్టుకు 66 టి.యం.సి.కి మాత్రమే పర్మిషన్ దొరికింది కాని అంతకంటె ఎక్కువ దొరకలేదు. కరీంనగర్ జిల్లాలో కొంత భాగానికి లాభం కలుగుతుంది, కాని, మిగిలినవారికి లాభం కలగదు. అది సాధించి, [illegible]ట్‌గా నీరు [illegible] వరంగల్లు, ఖమ్మం, నల్గొండ ప్రాంతాలకు నీరు,

సప్లయి చేయగల్గుతాము. తెలంగాణా వారికి ఇంతకన్నా మార్గం లేదని పట్టుదలతో ఎగ్రిమెంటు చేసుకొని ఈ కార్యక్రమం చేపట్టటం జరిగింది. నల్గొండ జిల్లా వారు కొంత అనుమానంగా మాట్లాడారు వారు ఇరిగేటెడ్ డ్రై చేసుకొని అక్కడక్కడ రిజర్వాయర్స్ కట్టుకొని ఈ నీటిని ఎంతవరకూ కావాలో అంతవరకూ తీసుకువెళ్లవచ్చు. ఈనాడు వున్న సమస్య నీరు కాదు. డబ్బుకావాలి, ఇప్పుడు గోదావరి నదీ జలాలలో మనకు వచ్చిన వాటాను ఖర్చు చేసుకోటానికి 2500 కోట్లు కావాలి. ఇప్పుడు పోచంపాడుకు వరల్డ్ బ్యాంకు నుండి 70 వ మైలు వరకూ మాత్రమే సహాయం దొరికింది లోయర్ మానేరుకు దొరకలేదు కాని లోయర్ మానేర్‌ను కూడా మనం ప్రారంభించాము. వరంగల్లులో మంచి నీటి ఇబ్బంది చాలా కాలం నుండి వున్నది. లోయర్ మానేరు వల్ల 12 టి.ఎమ్.సి. వాటర్ దొరుకుతుంది వరంగల్లుకు 1 టి.యం.సి. వాటర్ కావాలి. ఇంతవరకూ లోయర్ మానేరు కట్టుకొనే హక్కు మనకు లేదు ఇప్పుడు గోదావరినదీ జలాల సమస్య పరిష్కారం అయినది కనుక కట్టుకోటానికి ఇప్పుడు మనకు హక్కు వచ్చింది, పోచంపాడు రాకుండానే లక్షా 20 వేల ఎకరాలు ఇరిగేట్ కావటానికి అవకాశం వుంది ఈ కాలువ డిజైన్ చేసి త్రవ్వాలి స్పెషల్ స్టాఫ్ వేసి, ఒక సర్కిల్ వేసి ప్రత్యేకంగా నల్గొండ ప్రాంతం వరకూ సర్వే చేసి ఎస్టిమేట్స్ వేసుకొని ఎంతడబ్బు అవుతుందో తెలుసుకోవటానికి డిటైల్డు సర్వే చేయటానికి ప్రభుత్వం ఇప్పుడే ఆర్డర్ చేస్తున్నది. ఏప్రెల్ నుండి సెపరేట్ సర్కిల్ వేస్తాము. ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ ఈనాడు కావటానికి అవకాశం వుంది నేను ఇచ్చిన వైట్ పేపర్‌లో చెప్పాను మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు- ట్రైబల్స్ నివసించే గోదావరి ఒడ్డున ఆదిలాబాదు నుండి ఈస్ట్ గోదావరి వరకూ మధ్యతరగతి ప్రాజెక్ట్‌లు కట్టటానికి అవకాశం వుంది. తెలంగాణా రాయలసీమ, సర్కారు జిల్లాలలో వచ్చే ఏప్రిల్ కు 14 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు ప్రారంభిస్తాము వాటి వల్ల లాభం కలుగుతుందని మనవిచేస్తున్నాను, డబ్బు ఉంటే పోలవరం వద్ద బ్యారేజ్ కట్టుకోవచ్చు. 18 లక్షల ఎకరాలు విశాఖపట్టణంలో సాగు కావటానికి అవకాశం వుంది. కష్టపడి చేసినందుకు మీరంతా మంచిమాట చెప్పారు. చాలా సంతోషం నేను కృతజ్ఞత తెలియచేస్తున్నాను. లాండ్ రిఫార్మ్స్‌గురించి వంకాసత్యనారాయణగారు కోపంగా మాట్లాడారు లాండ్ రిఫార్మ్స్ తప్పకుండా అమలు చేస్తాము. మా పార్టి గైడ్ లైన్ ఇచ్చింది. జూన్ నెలాఖరువరకూ టైమ్ ఇచ్చారు. అప్పటిలోగా పూర్తి చేస్తాము. శ్రీరాములుగారు చెప్పినట్లు కమ్యూనిజమ్ ప్రొసీజర్ పెట్టారు. షుమారు 5 లక్షల డిక్లరేషన్స్ వస్తే దానిలో సర్‌ప్లస్ లాండ్ హోల్డర్స్ ఎక్కువ మందిలేదు మిగిలింది వేస్ట్. సిబ్బంది మీద సంవత్సరానికి 2 కోట్లు ఖర్చు పెడుతున్నాము. వందమంది డెప్యూటీ తహసిల్దార్లు, 75 ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేశాము. ఏమైనా ఈ విషయంలో వెనక్కు వెళ్ళే మాటేలేదు. కమ్యూనిజమ్ ప్రొసీజర్ వల్ల డిలే అవుతున్నది. దీనికి వెనక్కు వెడితే నేను ముఖ్యమంత్రిగా వుండటానికే వీలులేదు, కాంగ్రెసు మెంబరుగా కూడా వుండటానికి వీలులేదు. మా పార్టీ సైనికుడి మాదిరి, నన్ను యూల్సిందే. ఇందులో వ్యక్తిగత అభిప్రాయానికి తావులేదు. ఇందులో వేషం

వెనక్కు వెడతానని ఎవరూ పొరబాటు పడవద్దు ఈ మధ్య త్రివేదిగారిని అబ్జర్వర్ గా వేస్తే ఆయన వచ్చి చూసి ఏ రాష్ట్రం కూడా ఇంత బాగా చేయలేదు అని చెప్పారు నేను ఒరిస్సా, కర్నాటక వెళ్ళినప్పుడు చూశాను. నేను గర్వంగా చెబుతున్నానని కాదుకాని ఇక్కడ బాగా జరుగుతున్నది మంద గొడిగా జరుగుతున్నదంటే దానికి ప్రొసీజర్ కారణమని చెబుతున్నాను. శాసనం వుంది, రూల్స్ వున్నాయి. వాటి ప్రకారమే తీసుకోవాలి కాని ఎవరైనా నేను భూమి ఇస్తానని ముందుకు వచ్చినా తీసుకోటానికి వీలులేదు ప్రొసీజర్ ప్రకారం డిక్లరేషన్ అయితేకాని తీసుకోటానికి వీలులేదు ఇందులో వెనకాడే ప్రశ్నే లేదని మనవిచేస్తున్నాను. నేను అప్ టు డేట్ ఫిగర్స్ 31-1-76 వరకూ వచ్చిన ఫిగర్స్ చెబుతున్నాను 79907 డిక్లరేషన్స్ క్లియర్ చేయబడ్డాయి. నాన్ సర్ప్లస్ హోల్డర్స్ 76.346 మంది వున్నారు సర్ప్లస్ లాండ్ హోల్డర్స్ 3561 మనకు వచ్చిన సర్ప్లస్ లాండ్ మాగాణి 3410 ఎకరాల 18 సెంట్లు 9778 ఎకరాల 10 సెంట్లు మెరక వచ్చింది. అనుకున్నంత సబ్‌స్టాన్సివ్ లాభం వస్తుందనే విశ్వాసం వుంది. ఈ ఫిగర్స్‌లో విశాఖపట్టణం, వెస్ట్ గోదావరి, నెల్లూరు, కర్నూలువి కలవలేదు. ఇందులో ఎవరు తప్పు చేసినా పనిష్‌మెంట్ పొందుతారు. మంత్రులు కాని, ఇంకెవరైనా కాని ఎక్కడైనా తప్పు చేస్తే ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు ఇవ్వండి. యాక్షన్ తీసుకోకపోతే అడగండి ఎవరైనా కాని లా నుండి తప్పించుకోటానికి వీలులేదు. ఇక్కడ ఉపన్యాసాలు చెబితే లాభంలేదు. హైదరాబాదులో కూర్చుని ఉపన్యాసాలు చెబితే ప్రయోజనంలేదు. గ్రామాలకు వెళ్ళి ఎక్కడైనా దొంగ డిక్లరేషన్స్ వుంటే పిటిషన్ ఇవ్వండి. దానిని విచారించకపోతే అడగండి. పనిష్‌మెంట్ ఇవ్వకపోతే అప్పుడు అడగండి. చాలామంది గౌరవసభ్యులు చెప్పారు తెలంగాణాలో ఇనాం ఎబాలిషన్ యాక్టులో ఇబ్బంది కల్గింది అని. దానిని అమలు చేయటానికి కూడా ప్రభుత్వం ముందుకు వెడుతుంది. బంజర్ల పంపకం విషయంలో మెంబర్స్ కొన్ని అనుమానాలు వెలిబుచ్చారు. పెద్ద పెద్ద భూస్వాములు ఎంక్రోచ్‌మెంట్స్ జరిపారు. స్పెషల్ ఆర్డినెన్స్ ఇస్స్యూచేశాము. అవసరమైతే బై ఫోర్స్ ఎవిక్టు చేయాలని ఆర్డర్ ఇచ్చాము. దానివల్ల ఇబ్బంది లేదని మనవిచేస్తున్నాను. దయచేసి ఎక్కడైనా ఇన్ఫర్మేషన్ వుంటే మాకు అందచేయండి. ప్రభుత్వం తప్పకుండా యాక్షన్ తీసుకుంటుంది తెలంగాణాలో

12-50. p.m. హైదరాబాదు టెనేన్సీ Act ఉన్నది పెద్దపెద్ద భూస్వాములు భూములను స్వాధీనపరచుకొని ఉన్నారు. ఆ Act ప్రకారం 4 లక్షల declarations చేయడం జరిగింది. కొంత మంది ఆంధ్రలో Separate Tenancy Act పెట్టాలని చెప్పారు. కాని Separate Act పెట్టడం సాధ్యపడదని నేను మనవిచేస్తున్నాను. చాలా మంది దగ్గర చాలా విలువైన భూములు ఉన్నాయి. చాలా మంది దేవు డి దేవుని గుడిలో లింగాన్ని కూడా మింగేసే లాగ ఉన్నారు. వీరిని తీసివేయ డానికి ఆ భూములను స్వాధీనపరచుకోడానికి ఒక సమగ్ర శాసనాన్ని ఈ శాసనసభ ముందు ఉంచాలని చూస్తున్నాను. ఇందులో పేదవాళ్ళ భూములు చాలా ఉన్నాయి. వీరందరిని అక్రమంగా స్వాధీనపరచుకొన్న భూముల నుండి తప్పించడానికి

ప్రభుత్వం వెనకాడదు. పల్లెప్రాంతాలలో ఉన్న యీ భూములు ఎకరం ఒకటికి 10,000 రూపాయలు కూడా ఖరీదుచేస్తాయి. దేవుడు కూడా యిటువంటి వారి జోలికి పోడు అనుకుంటాను. బీదలకు కూడా యిళ్ల స్థలాలు యిచ్చాము. వ్యవసాయ భూములు పట్టాలు పంచి పెట్టాము. Land Mortgage Bank అనే పేరు మార్చి ఒక బ్యాంకును పెట్టాను. Small farmers scheme, drought farmers arrears స్కీముల క్రింద సబ్సిడీని యిస్తున్నాము దీనివల్లే వచ్చే డబ్బులో రైతులు Motor Sets పెట్టుకోవచ్చును బావులు త్రవ్వుకొనవచ్చును. 20% subsidy యిస్తున్నాము మిగతా 25% కి Banks ఉన్నాయి. కొన్ని కొన్ని చోట్ల బ్యాంకులు మొండిగా ప్రవర్తిస్తున్నాయి కాని Bank వారు కూడా దారిలో పడ్డారు వాళ్ళ తలకాయలు కూడా nationalise అవుతున్నాయి. ఈ బ్యాంకులు కూడా గ్రామాలలోకి 12 మైళ్ళ Radius లో లోపలికి పోతున్నాయి. ఇంకా interior గా పోతారు ఇక భూసంస్కరణల విషయంలో పట్టాలు యివ్వడానికి పాత కేసులే చూస్తున్నారన్నారు పాత కేసులో, క్రొత్త కేసులో భూమి యిస్తున్నాము తీసుకోండి. హరిజనులకు ఇళ్ళస్థలాలు యివ్వడం కోసము ఖర్చు పెట్టింది. ఒక కోటిన్నర రూపాయలు ఈ సంవత్సరం 10 కోట్ల రూపాయలు ఖర్చు పెడతాము. ఈ 10 కోట్ల రూపాయలు L. I C నుంచి అప్పుగా తీసుకొనవచ్చును, ఈ సంవత్సరం 50 వేల యిళ్లు కట్లాలని చెప్పి అంచనా వేసుకొని 47 వేల యిళ్ళు కట్టాము దీని మీద కొంత మంది యీ ఇళ్ళు సరిపోవడము లేదన్నారు. సరిపోయినా, సరిపోకపోయినా తరువాత విషయం ముందు ఇళ్ళు కట్టి యిచ్చిన వారు లోను instalment కడతారో లేదో తెలియదు. నేను బెజవాడ దగ్గర గుంటుపల్లి అనే గ్రామం వెళ్ళాను. రోడ్డు మీద కారు ఆపారు మా వెంకట్రావుగారి నియోజకవర్గం అది ఆపిన ఆసామీ అన్నదేమిటంటే మా యింటికి సున్నం కొట్టించుకోవాలి లోను యివ్వండి అన్నారు. ఇల్లు instalments యివ్వక సున్నం కొట్టించుకోకపోతే ఎట్లాగండి, గవర్నమెంటు ఈ ఇళ్లు కట్టించడానికి L. I. C వారిదగ్గర నుంచి తీసుకున్న మొత్తం మీద 1,25,000.00 రూపాయలు తీరుస్తున్నాము. నిజంగా వీళ్లు instalments కట్టడం లేదంటే L I C వాళ్ళు వెంటనే డబ్బు కట్టమంటారు వాళ్ళు instalments యివ్వకపోతే పోయే కనీసం స్వంత యింటినయినా బాగు చేసుకోకపోతే ఎట్లాగ ?

ఇల్లుకప్పు క్రింద కూర్చొని పెంకులు పడుతుంటె గవర్నమెంటును తిడుతాడు వాడు దానిని బాగు చేసుకోడు 1800 రూ.లు ఉచితంగా తీసుకొన్నా వాడి ఇల్లయినా బాగు చేసుకోవద్దా మీరు మీ నియోజక వర్గాలలో 2 కాలనీలు కట్టుకోండి. Marginal Money నేను యిస్తాను మిగతా డబ్బు Co-op. Societies నుంచి యిప్పిస్తాను. Election లో మీరు కూడా మరల నిలబడతారు కదా ! మీరు గెలవాలి కదా ? కాబట్టి ప్రతి M L A, తమ నియోజక వర్గంలో 2, కాలనీలు కట్టుకుంటె డబ్బు సహాయం నేను చేస్తాను. ఎవరి డిజైనులలో వాళ్లు ఇళ్లు కట్టుకోవచ్చును Share Capital అంతా గవర్నమెంటు భరిస్తుంది. అంతే కాని గవర్నమెంటు డబ్బు పెట్టుబడి పెట్టి ఇళ్లు

కట్టించడానికి ఏమి వీలు లేదు. ఇంకేమైనా ప్రత్యేకమైన మార్గం ఉంటే చెప్పండి

శ్రీ వి శ్రీకృష్ణ :—100 రూపాయలు Share Capital కట్టిన వాళ్ళ యిళ్లు అట్లాగే పళ్ల తరబడి నిలిచి పోయాయి. 20 మంది లోనుల కోసం అప్లయి చేస్తే 10 మందికి యిస్తున్నారు

శ్రీ జలగం వెంగళరావు :—ఆ స్కీములు యిప్పుడు ఎక్కడ ఉన్నాయండి. ఏనాడో పోయాయి వాళ్లు అప్పులు కట్టకపోతే స్కీములు ఎక్కడ ఉంటాయి. ఇక Land Aquisition లో కొన్ని యిబ్బందులు ఉన్నాయని చెప్పారు. దీనికి సంబంధించిన District gazette ప్రింటు చేయడానికి చాలా దూరం పోవలసి వస్తుంది అన్నారు దీని విషయంలో రెవెన్యూ తహసిల్‌దారు Social Welfare Officer, B.D.O లకు అధికారాలు యిచ్చాము ఈ కార్యక్రమాన్ని త్వరితంగా పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. Finance Corporation లు పెట్టాము. అవి బాగానే పనిచేస్తున్నాయి. విమర్శించే వారికి నేను ఏమీచెప్ప లేను కాని యీ కార్పొరేషనులకు 5 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసాము, Scheduled Casts Scheme క్రింద 3 కోట్లు Sanction చేసినవి. ఈ స్కీములను జయప్రదంగా సాధించడానికి Ground prepare అయింది. ఈ హరిజనులు గిరిజనులకు సహాయం కోసం కాలేజీలు పెట్టాము. వారు చదువుకోవడానికి మంచి అవకాశాలు కల్పిస్తున్నాము, ఇదివరకు 4 వేలమంది విద్యార్థులు Benifit పొందారు ముందు 13 వేల మంది Benifit పొందుతారు. ఒక్కొక్కరికి 50 రూపాయల నుంచి 100 రూపాయలవరకు యిస్తున్నాము. M.B.B.S , B E. లు చదువుతున్నారు. విద్యార్థుల కోసం. ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నాము. A Class Hotel ఉండే వసతులు వారికి ఉన్నాయి వారికొక్కొక్కరికి 300 రూపాయల దాకా కూడా యిస్తున్నాము, ఖమ్మం, వరంగల్, East Godavari, West Godavari లలో వైజాగ్ జిల్లాలలో 7 కోట్ల రూపాయల దాకా ఖర్చు పెడుతున్నాము. కిన్నెరసాని Reservoir Schemes కు సంవత్సరానికి 3000 రూ.లు చొప్పున ఖర్చు పెడుతున్నాము Urban Ceiling Act, Lok Sabah లో ప్రవేశ పెట్టారు, రాజ్యసభలో కూడా యిది పాసవుతుంది. Slum area లను Clear చేయడం జరుగుతుంది, బీదవారికి భూములు యివ్వాలి, ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రిటైర్ అయ్యేసరికి వారికి స్వంత యిండ్లు ఉండాలి, హైదరాబాదులో కూడా వారికి ప్లాట్స్ యిచ్చి లోన్స్ యిప్పించి అవసరమైతే 20 శాతం మార్జినల్ మనీ యిచ్చి, వారు స్వంత యిండ్లు కట్టుకోడానికి, వారు రిటైర్ అయ్యేనాటికి స్వంత యిండ్లు కలిగివుండేట్లు చేయాలని అర్బన్ సీలింగ్ రావడముతోనే ఒక సీనియరు ఆఫీసరును వేసి ఆ భూము లన్నీ స్వాధీనం చేసుకొని కార్యక్రమం చేయాలని ప్రభుత్వం ముందుకు పోతున్నది. స్పెషల్ మెడికల్ ఏడ్ అవసరముంటే మనం చండీఘర్, రాయవెల్లూరు వెళ్ళకుండా హైదరాబాదులో అలాంటి స్పెషలిస్టులు ఉన్నటువంటిది ఒకటి పెట్టాము. జనాభా పెరిగిపోతున్నది. ఫ్యామిలీ ప్లానింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ విషయంలో రాష్ట్రంలో మంచి వాతావరణం

వచ్చింది. పారిశ్రామికంగా మనం ఎక్కువగా ప్రైవేట్ యిన్వెస్ట్‌మెంట్స్‌ను ఎట్రాక్ట్ చేయగలుగుతున్నాము. రామచంద్రారెడ్డి గారు వచ్చే యిండస్ట్రీస్ అన్నీ పటన్‌చెరువులో వస్తున్నాయన్నారు, వంద కోట్ల రూపాయల యిన్వెస్ట్‌మెంటు పటన్‌చెరువులో వచ్చింది. వివిధ పరిశ్రమలను ప్రోత్సహించడానికి రాష్ట్రంలో మంచి వాతావరణం వచ్చింది. శ్రీరాములు గారు చెప్పారు చాలా మందికి ఎంప్లాయిమెంటు కావాలని, ఒక సింగరేణి కాలరీస్‌లోనే పదివేల మందికి ఉద్యోగాలు దొరికినవి, ఉద్యోగాలు బాగా దొరుకుతున్నవి. యిండస్ట్రీస్‌వల్ల ఎంప్లాయిమెంటు పొజిషను యింప్రూవ్ అయిందని మనవిచేస్తున్నాను షుగర్ ఫ్యాక్టరీస్, ఖీమ్‌సింగ్ ఫ్యాక్టరీ, కడప ఫ్యాక్టరీ వచ్చే సంవత్సరం ప్రొడక్షన్‌లోకి రాబోతున్నవి రేణిగుంట, తాండవలలో తరువాత వస్తాయి. ఆరేడు ఫ్యాక్టరీలు రెండు మూడు సంవత్సరాలలో కొత్తవి చేయాలనుకుంటున్నాము. నంద్యాల, హిందూపురం, తెలంగాణాలో మిర్యాలగూడ, పాలేరు, గుంటూరు జిల్లాలో గురజాల, తెనాలి, కృష్ణాజిల్లాలో హనుమాన్ జంక్షన్, వెల్లూరులో కొవ్వూరు యిట్లా ఆరేడు కొత్త ఫ్యాక్టరీలకు సంపత్ కమిటీ రిపోర్టువల్ల అవకాశం ఏర్పడింది. 78 లో ప్రొడక్షన్‌లోకి తీసుకురావాలని ఈ కార్యక్రమం చేస్తున్నాం. పోతే మైనింగ్ కార్పొరేషన్ బాగా పని చేస్తున్నది. 22 నాడు కాపర్ మైన్స్ ఓపెన్ చేసే కార్యక్రమం చేస్తున్నారు. పేదవారి కొరకు లెదరు కార్పొరేషన్ 1-00 P.M. వచ్చింది. చర్మకారులకు బాగా తోడ్పడుతున్నది. అలాగే టైర్సు ఫ్యాక్టరీకి కూడా ఫారిన్ ఎక్స్‌చేంజి, 84 లక్షలు, కొలాబరేషన్‌తో డబ్బు పెట్టడం జరిగింది. కేంద్రప్రభుత్వం కూడా రికమెండు చేసింది. టైర్సు ఫ్యాక్టరీ పోతుందనే భయం లేదు. నాగార్జున ఫర్టిలైజర్స్ ఫ్యాక్టరీ యిన్వెస్టుమెంట్ 250 కోట్లు, కాకినాడలో అనుకున్నది, యింకా ఫైనలైజు కాలేదు, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏరియా, వాటరు సప్లయి, లాండ్ ఎక్విజిషను, పవరు సప్లయి, నీటికొరకు ప్రభుత్వం ఏడు కోట్లు ఖర్చు పెడుతున్నది అవసరమైతే స్టేట్ గవర్నమెంట్ జాయింట్ వెంచరుతో యిన్వెస్టుచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు హామీ యిచ్చాము. ఎట్లా అయినా అది పోకుండా ఉండాలి, పోతే స్టీల్ ప్లాంట్ విషయం అందరికి తెలుసు. దాని కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము, కొంత కార్యక్రమం నడుస్తున్నది. విశాఖపట్నములో పోర్ట్ బేస్డు స్టీల్ ప్లాంట్ ఫారిన్ ఎడ్ తీసుకొని కంప్లీట్ చేయాలి అని ముందుకు పోతున్నాము. అదృష్టవశాత్తు మన రాష్ట్రములో పారిశ్రామిక ప్రశాంతత బాగా ఉంది, కార్మికులు యజమానులు బాగున్నారు, లాకౌట్లు, సమ్మెలు లేఆఫ్‌లు లేకుండా పోయినవి. ఎవరైనా చేస్తే ఆ ఫ్యాక్టరీని ప్రభుత్వం తీసుకొని నడపాలని చూస్తుంది. వనస్పతిలో ఎలక్ట్రిసిటీ దొంగతనం చేస్తే మీసా క్రింద తీసుకుంటే ఆ ఫ్యాక్టరీని మూసివేశారు. ప్రభుత్వం తీసుకొని నడపాలని ఆలోచన చేస్తున్నది. ఏ ఫ్యాక్టరీ మూసివేసినా ప్రభుత్వం తీసుకొని నడపాలనే ఆలోచన ఉంది, వంకా సత్యనారాయణగారు చక్కెర ఫ్యాక్టరీలనన్నింటిని ఎందుకు నేషనలైజు చేయకూడదన్నారు, డబ్బు లేదు. ముందు ఈ 6 ఫ్యాక్టరీలను బాగా నడిపితే పాతవాటి విషయం తరువాత చూస్తాం. ఇకపోతే వ్యవసాయదారుల తరువాత చేనేత పారిశ్రామికులు వస్తారు, చేనేత పరిశ్రమ చాలా ముఖ్య

మైనది, దానికొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేనేత పారిశ్రామికుల వద్ద 4, 5 సంవత్సరాలుగా ఎక్యుములేటెడ్ స్టాక్స్ ఉంటే వాటిని క్లియర్ చేయడానికి రిబేట్ యివ్వడం జరిగింది, ప్రభుత్వం 20 పర్సెంట్ రిబేట్ యిచ్చి చేస్తున్నది. వారికొరకు టెక్స్టాయిల్ కార్పొరేషన్ పెట్టి వారినుండి బట్టను సేకరించి యితర దేశాలకు ఎగుమతి చేసే కార్యక్రమం చేపట్టడం జరిగింది. పేదవారి కొరకు ఈ ప్రభుత్వం ప్రోగ్రెసివ్ ఆర్డినెన్సులను తెచ్చింది. అయితే ఈ ప్రభుత్వం ఏమి చేసిందని ఉపన్యాసాలు చేసే వారు కొంతమంది ఉంటారు, దేశములో మొదటిసారిగా మనము రిక్షా లైసెన్సును రద్దు చేశాము. కొన్ని లక్షల మందికి లాభం కలుగుతుంది. రిక్షాత్రొక్కే ప్రతివాడికి ప్రభుత్వం కొంత మార్జినల్ మనీ యిచ్చి వచ్చే సంవత్సరములో లక్ష మందికి రిక్షాలు కొనిచ్చే స్కీము ఉంది, దానివల్ల లాభం ఉంది. నిజమైన సర్వీసు ప్రభుత్వం చేస్తూంది, రిక్షా త్రొక్కేవాడు రిక్షా యజమాని కావాలనే ఉద్దేశముతో అవసరమైతే డబ్బు సహాయం చేయాలని ఉంది, పోతే అన్నింటికంటే ముఖ్యమైనది కోపరేటివ్ సొసైటీస్ విషయం కోపరేటివ్ సొసైటీస్‌కు సంబంధించి పాత యాక్టును తీసివేసి ప్రోగ్రెసివ్ ఆర్డినెన్సును ఇస్యూ చేశాము, యిప్పటిలాగా ఎవరో తిష్టవేసుకుని కూర్చోడానికి లేదు, 50 శాతం బలహీనవర్గాలకు ఉండాలని చెప్పాము. దీని ప్రకారం ఎవరైన సభ్యుడు అవుతానంటే 15 రోజులలో కావచ్చును. ఆపడానికి లేదు. మరి యింత మంచి ఆర్డినెన్సు యిస్యూ చేసినప్పటికి ఒక మాట దానిగురించి ఎవరు మాట్లాడలేరు, విచారకరము. ఇక విద్యా విధానము గురించి చెప్పాలి. సెంట్రల్ యూనివర్శిటీ ఫంక్షనింగు బిగిన్ అయింది. వరంగల్, గుంటూరులలో యూనివర్శిటీలు జూన్‌లో పెడుతాము. పోతే రంగదాసు గారు తమ ఉపన్యాసములో వైస్ చాన్స్‌లర్స్ తెలంగాణ ఆంధ్రకు చెందినవారు ఉండాలన్నారు ఎమినెంటు ఎడ్యుకేషనిస్టును భారత దేశంలో ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి పెట్టడానికి అభ్యంతరం లేదు, ఇక్కడ సంకుచితభావం అవసరం లేదు. తెలంగాణ ఆంధ్ర అని పోవద్దు. వైస్ చాన్స్‌లర్స్ ఎపాయింట్‌మెంట్ విషయంలో మద్రాసు ప్రభుత్వమును దృష్టిలో పెట్టుకుంటే బాగుంటుంది. మదరాసులో మూడు విశ్వవిద్యాలయాలు ఉన్నవి ముగ్గురు వైస్ చాన్స్‌లర్స్ మన వారు ఉన్నారు వైస్ చాన్స్‌లర్స్ అపాయింటుమెంటు విషయంలో సంకుచితం పనికిరాదు. ఎమినెంటు ఎడ్యుకేషనిస్టు పంజాబులో ఉన్నా తెచ్చి పెడతాము. పోతే, మీకు తెలుసు. ఉర్దూ విషయములో ప్రత్యేక శ్రద్ధ ఉంది. ఎకాడమీ పెట్టారు. డబ్బు లేదు అన్నారు. డబ్బు వస్తుంది. కొందరు దాని గురించి విమర్శ చేశారు. ఎవరినో వేశారన్నారు. అయితే అందరినీ తృప్తిపరచడం కష్టం. అందరికి నచ్చిన వారిని వేయటం భగవంతుడికి కూడా తరం గాదు. పోతే మహిళా సంక్షేమ కార్యక్రమాలు కూడా యింటర్‌నేషనల్ యియర్‌లో మనవద్ద బాగా పనిచేసినవి. వారికి కార్పొరేషను పెట్టాము. భాగ్యలక్ష్మి లాటరీ పెట్టి 11 లక్షలు వస్తే టెక్నికల్ యిన్‌స్టిట్యూషను నడపడానికి యిచ్చాము తిరుపతిలో విద్యార్థినుల పాలిటెక్నిక్ పెట్టాము 7 వ తేదీన ప్రారంభం అవుతుంది. ప్రైమిరీ ఎడ్యుకేషన్ విషయములో శ్రద్ధ తీసుకోవాలని శ్రీరాములు గారు చెప్పారు. దానిని ఒప్పుకుంటాను, దానిలో

కొంత అశ్రద్ధ జరిగింది. వచ్చే బడ్జెట్‌లో ప్రైమరీ ఎడ్యుకేషను కొరకు స్ట్రెంథన్ చేయవలసిన అవసరం ఉంది, వారు చెప్పింది ఒప్పుకుంటాను. ఈ విషయంలో ఈ మధ్యన కొందరితో మాట్లాడాను. ఇక చలనచిత్ర పరిశ్రమను స్టేటుకు తీసుకు రాగలిగాము. రెండు మూడు స్టూడియోస్ వస్తున్నాయి ప్రపంచ తెలుగు మహాసభలు బాగా జరిగినవి. కొంతమంది విమర్శించారు. ఎంత పని చేసినా విమర్శించే వారు ఉంటారు ఎందుకంటే విమర్శకొరకు పెట్టుబడి లేదు. యిన్ వెస్టుమెంటు అవసరం లేదు. భగవంతుడి దయవల్ల బాగా చేశాము. తెలుగు వారి పేరుప్రతిష్టలు పెంపొందించాము.

శ్రీ ఎ. శ్రీరాములు :—విమర్శ అన్నారు. విమర్శ లేకపోతే ప్రోగ్రెస్ లేదు.

శ్రీ జె. వెంగళరావు —దానికి నేను వెల్కం చేస్తాను. 1-10 p.m.
తెలుగు భాషను అభివృద్ధి చేయడానికి కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నాము. నిన్న శ్రీ విజయశిఖామణిగారు చెప్పినట్లు తెలుగు భాషను మనం అభివృద్ధిచేసుకొని ఇతర భాషలను మరచిపోమనే వాడిని కాను. తెలుగు భాషతో ఇతర భాషల అభివృద్ధి రావాలి. ఇంతకుముందు ఇంగ్లీషు చదువుకోకూడదని మన ప్రభుత్వం బాన్ చేస్తే నేను రిమూవ్ చేసాను. తెలివైన పిల్లలు ఇంగ్లీషు చదువుకోవాలి. అందుకని ఇంగ్లీషు సెక్షన్స్ పెట్టడం జరిగింది. నేను ఫెనటిక్‌ను కాను, మన భాషను అభివృద్ధి చేసుకుంటూ త్రి లాంగ్వేజెస్ సిస్టంను అభివృద్ధి చేసుకోవాలి. 6 సూత్రాల పథకం ఇంప్లిమెంటేషను గురించి కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడారు, అందులోని ప్రతి వర్డు ఇంప్లిమెంటు చేసాము-ఎడ్యుకేషను సైడులో, అడ్మిషన్స్ సైడులో ఎక్కడా ఇబ్బంది లేకుండా ఇంప్లిమెంటు చేసాము. సర్వీసెస్‌లో ఆంధ్ర, తెలంగాణా సర్వీసెస్‌లో వారు కాటిస్‌ఫై అయ్యేట్లుగా ఇంప్లిమెంటు చేసామని మనవిచేస్తున్నాను. ఎంతోకాలం నుంచి ఆగిపోయినటువంటి ప్రమోషన్స్ 2, 3 నెలలలో ఇవ్వడం జరిగింది ఎంతోకాలం నుంచి ఆగిపోయిన రిక్రూట్‌మెంటును ఈనాడు పబ్లిక్ సర్వీసు కమీషన్ ద్వారా పిలవడం జరిగింది. ఇది ఎంతో జటిలమైన సమస్య మన రాష్ట్ర సమగ్రతకు దెబ్బ కొట్టడానికి మూల కారణమైన సమస్య. ఈ 6 సూత్రాల పథకాన్ని నిష్పక్షపాతంగా ఇంప్లిమెంటు చేసి ప్రభుత్వోద్యోగులలో అనుమానం లేకుండా విజయవంతంగా అమలు చేసామని మనవి చేస్తున్నాను. ప్రభుత్వోద్యోగులు ఎంతో సంతృప్తిగా ఉన్నారని మనవిచేస్తున్నాను. రెండవది సెంట్రల్ యూనివర్శిటి ఇక్కడ పెట్టడం జరిగింది. ట్రిబ్యునల్‌ను కూడా కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. అఫీషియల్‌గా ఎనౌన్స్ కాలేదు. అఫీషియల్‌గా ఎనౌన్స్ కాకుండా నేను చెప్పను. ఆ జడ్జెస్‌ను కూడా అపాయింట్ చేసారు. రేపో, ఎల్లుండో నోటిఫికేషన్ వస్తుంది. ఆ ట్రిబ్యునల్ వచ్చిన తరువాత హైకోర్టులోని కేసులను ఇటు ట్రాన్స్‌ఫర్ చేస్తారు. కొత్తగా ఎంప్లాయిమెంటు బాగా వచ్చిందని మనవిచేస్తున్నాను. ఈ నాడు రాష్ట్రంలో సివిల్ ఇంజనీరింగు కోర్సు పాసైన వారెవరూ ఖాళీగా లేరు. వేలమంది సివిల్ ఇంజనీర్సుకు ఉద్యోగాలు కల్పించాము. మెడ్యూల్డు కాస్టులో బి. ఇ లు లేక 15 ఖాళీలున్నాయి, వాటితో ఎల్. సి. ఇ. వారిని వేసుకోమని చెప్పాము. అట్లాగే ఎమ్. బి. బి. ఎస్, చదివిన

వారికి ఇచ్చాము వెటర్నరీ డాక్టర్సుకు ఎంతో మందికి ఇచ్చాము ప్రోజెక్టుసను స్పీడ్ అప్ చేయడంవల్ల, మన ఆర్థిక పరిస్థితి బాగు పడడంవల్ల ఎంతోమందికి ప్రమోషన్స్ వచ్చాయని మనవిచేస్తున్నాను అందువల్ల ఈ కార్యక్రమం కూడా బాగా జరిగిందని మనవిచేస్తున్నా శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డిగారు ఒక మాట చెప్పారు. 6 సూత్రాల పథకంలో వచ్చిన స్కీమ్సుకు ప్లానింగు కమిషన్ ఎప్రూవల్ రావడం చాలా ఇబ్బంది అవుతున్నది, డబ్బు ఖర్చు కావడం లేదని చెప్పారు. నేను హాక్సర్ గారితో మాట్లాడాను. ప్రతి సంవత్సరం వారి దగ్గర నుంచి క్లియరెన్స్ అవసరం లేదు, గో ఎహెడ్ విత్ ఆల్ ది స్కీమ్సు అని ఆయన చెప్పారు. అందువల్ల ఇప్పుడు రిలీజు వచ్చింది. శాంక్షన్స్ వచ్చాయి అన్ని స్కీమ్సు అవుతున్నాయి. డబ్బు ఖర్చు అవుతుంది, లాప్సు కాదు. వచ్చే సంవత్సరం నుంచి ప్రతి అయిటమ్ వారికి వ్రాసి పర్మిషన్ తీసుకోవలసిన అవసరం లేదు ఆ ఇబ్బంది కూడా తొలగిపోయింది. షెడ్యూల్డు కాస్టు, షెడ్యూల్డు ట్రయిబ్సు, బ్యాక్‌వర్డు క్లాసెస్ రిజర్వేషన్స్ విషయంలో స్ట్రిక్టుగా ఇంప్లిమెంటు చేస్తున్నాము ఇది చూసేందుకు మెషినరీ కూడా పెట్టాము. గవర్నమెంటులోనే కాకుండా అన్ని కార్పొరేషన్స్ లోను, అన్ని క్వాజీ గవర్నమెంటు ఆఫీసులలోను ఈ రిజర్వేషన్స్‌ను తు.చ తప్పకుండా ఇంప్లిమెంటు చేయాలని గవర్నమెంటు డైరక్షన్స్ ఇవ్వడం జరిగింది హారిజన హెరాస్‌మెంటు గురించి ఒక సెల్ పెట్టాము ఎక్కడైనా హెరాస్‌మెంటు జరిగితే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటుందని మనవిచేస్తున్నాను ఈ నాడు ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వంతో ఎంతో సహకరించి పని చేస్తున్నారు. వారు సంతృప్తికరంగా ఉన్నారు వారు నల్ల బ్యాడ్జిలు ధరించి రోడ్లమీదకు వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేకలు పెట్టకుండా వారి సమస్యలు పరిష్కారం చేయగలిగాము వారు సంతృప్తికరంగా ఉండి ఈ కార్యక్రమం చేస్తున్నారు వారికి గృహ వసతి కూడా కలిగించాలనే నిర్ణయం తీసుకున్నాము. వారికి ప్లాట్లు ఇచ్చి ఇళ్లు కట్టుకోడానికి కొంత లోను హడ్కోనుంచి ఇప్పించాలని ఉంది. ప్రతి ప్రభుత్వోద్యోగికి ఇల్లు కల్పించాలని ఉంది. ఎప్పుడూ లేనంత ప్రభుత్వోద్యోగుల సహకారం ఈనాడు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. శ్రీ శ్రీరాములుగారు కూడా దీనిని ఒప్పుకుంటారనుకుంటున్నాను. అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్నటువంటి లోపాలను సింప్లిఫికేషను, స్ట్రీమ్ లైన్ చేసే కార్యక్రమాలలో కొన్ని లెవెల్సులో కమిటీలు వేసాము నిర్బంధ పదవీ విరమణ గురించి శ్రీ కృష్ణగారు, శ్రీ రాములుగారు చెప్పారు. ముస్లిం, హిందు అనే భేదం ఎక్కడా లేదు నిర్బంధ పదవీ విరమణలో షెడ్యూల్డు కాస్టుకు షెడ్యూల్డు ట్రయిబ్సుకు, బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు రిజర్వేషను లేదు. ఎక్కడ చెడ్డవాళ్లు ఉన్నా వాళ్లు వీడ్ అవుట్ కావాలి.

**Sri Syed Hasan** :—But statistics show that you are differenting.

**Sri J. Vengal Rao** :—There is no difference, Sir. ఇక్కడ కమ్యూనల్‌గా మాట్లాడే అవకాశం లేదు. ఇంపార్షియల్‌గా చేసాము. వేరియస్ లెవెల్సులో కమిటీలు వేసాము. ఎక్కడెక్కడ ఎంతమంది వీడౌట్ అయినదీ

ఫిగర్సు చదువుతాను మొత్తం గెజిటెడ్ ఆఫీసర్సు 229 మంది పోయారు.నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 3,107 మంది పోయారు లోయర్ గ్రేడ్ సర్వెంట్సు 475 మంది పోయారు మొత్తం 3,821 మంది పోయారు. జి.ఎ డి లో గెజిటెడ్ ఆఫీసర్సు 9 మంది పోయారు. వీరు కాకుండా ఐ.ఎ.ఎస్ ఆఫీసరు ఒకరు పోయారు. ఐ పి ఎస్ ముగ్గురు పోయారు మిగిలిన ఐ ఎ.ఎస్, ఐ.పి ఎస్ ఆఫీసర్సు మీద ఎందుకు చర్య తీసుకోలేదని అన్నారు వారి మీద స్పెసిఫిక్ చార్జెస్ ఫ్రేం చేస్తున్నారు. వారే రిటైర్ అవుతామని అప్లికేషన్సు పెడితే మేము ఒప్పుకోలేదు. వారిపై ఛార్జెస్ ఫ్రేం చేసి రిటైర్ చేయాలని ఉంది. జి.ఎ.డి. లో గెజిటెడ్ ఆఫీసర్సు 9 మంది, నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 8 పోయారు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో గెజిటెడ్ ఆఫీసర్సు 15 మంది, నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 172 మంది, లోయర్ గ్రేడ్ వారు 41 మంది పోయారు. ఫైనాన్సు అండ్ ప్లానింగు డిపార్టుమెంటులో గెజిటెడ్ ఆఫీసరు ఒకరు, నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 20 మంది, లోయర్ గ్రేడు వారు 2 పోయారు. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ డిపార్టుమెంటులో గెజిటెడ్ ఆఫీసర్సు 18 మంది, నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 62 మంది, లోయర్ గ్రేడ్ వారు 8 మంది పోయారు ఫారెస్టు అండ్ రూరల్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటులో గెజిటెడ్ ఆఫీసర్సు 21 మంది, నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 371 మంది, లోయర్ గ్రేడ్ వారు 56 మంది పోయారు. హెల్తు హౌసింగ్ అండ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటులో గెజిటెడ్ ఆఫీసర్సు 25 మంది. నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 45 మంది, లోయర్ గ్రేడ్ వారు 148 మంది పోయారు. పోలీసు డిపార్టుమెంటులో గెజిటెడ్ ఆఫీసర్సు 80 మంది, నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 1851 మంది, మినిస్టిరియల్ స్టాఫ్ 7 మంది పోయారు. ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డిపార్టుమెంటులో గెజిటెడ్ ఆఫీసర్సు 7 మంది, నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 20 మంది, లోయర్ గ్రేడు వారు 2 పోయారు. పంచాయతీ రాజ్ డిపార్టుమెంటులో గెజిటెడ్ ఆఫీసర్సు 14 మంది, నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 9 మంది పోయారు. రెవిన్యూ డిపార్టుమెంటులో గెజిటెడ్ ఆఫీసర్సు 39 మంది, నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 495 మంది, లోయర్ గ్రేడ్ వారు 203 మంది పోయారు ఇరిగేషను అండ్ పవర్ డిపార్టుమెంటులో గెజిటెడ్ ఆఫీసర్సు 23 మంది' లోయర్ గ్రేడు వారు 3 పోయారు. ట్రాన్స్‌పోర్టు అండ్ బిల్డింగ్సు డిపార్టుమెంటులో గెజిటెడ్ ఆఫీసర్సు 27 మంది, నాన్ గెజిటెడ్ ఆఫీసర్సు 56 మంది, లోయర్ గ్రేడ్ వారు 12 మంది పోయారు. నేను ఈ సందర్భంగా ఒక మాట చెప్పవలసి ఉంటుంది. వీటి కొరకు వేరియస్ కమిటీలు వేశారు. ప్రిజుడిషియల్‌గా కొంత మందిని తీసివేశారు, అప్పీలుకు అవకాశం ఉండాలని అన్నారు. అంట్లాంటి ఇర్రెగ్యులారిటీసు జరిగితే ఆ కమిటీ మీద యాక్షను తీసు కోమని అన్నాము. అటువంటిది ఒకటి నా దృష్టికి వచ్చింది. వారిని రి ఇన్‌స్టేట్ చేసాము ఎక్కడైనా హార్డ్‌షిప్ ఉంటే నేను పర్సనల్‌గా చూస్తాను. మేము సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాసాము ఏ ప్రొసీజరు ఫాలో అవుతున్నారని. రిటైరైన ఆఫీసర్సు కంపెనీలలో ఉన్నారని అన్నారు. నేను ఎంక్వయిరీ చేస్తే, ఎవరూ కంపెనీలో పని చేయడం లేదు. ఏ ఆఫీసరు అయినా మొదట కమిటీలో

కూర్చోవాలి. అతను మొదట కమిటీలో క్లియర్ కావాలి ఆ ప్రొసీజరు పెట్టాము. ఎక్కడైనా హార్డ్‌షిప్ ఉంటే నా దగ్గర పిటీషను నేను పర్సనల్‌గా చూస్తాను. శ్రీ ఒవైసిగారు హైదరాబాదులోని ఓల్డు సిటీకి వాటర్ సప్లయి గురించి చెప్పారు. అప్పుడే 30 లక్షల రులు దానిమీద ఖర్చు పెట్టాము. 8 వేల మందికి అదనంగా పైపు ఇవ్వడానికి రెడీగా ఉంది. రోడ్సు డెవలప్‌మెంటు గురించి కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా గ్రామాలలోని రోడ్లమీద మనం డబ్బు ఖర్చు పెట్టడం లేదు. ఈ సంవత్సరం అదనంగా ఇచ్చాము. వచ్చే సంవత్సరం కూడా పెంచుతున్నాము. షుగర్ కేన్ శిస్తు కూడా కొంత ఇస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలనుంచి రహదార్ల సౌకర్యం కలుగచేయాలని ఈ కార్యక్రమం చేస్తున్నాము. మునిసిపల్ టాక్సులు బాగా పెరిగాయని అన్నారు. పెరగాలి, ప్రభుత్వోద్యోగుల జీతాలు పెంచడంవల్ల, మన అవసరాలు పెరగడంవల్ల కొంత పెరిగింది. ఆక్ట్రాయ్ పన్ను వేయాలని హైదరాబాద్ కార్పొరేషనువారంటే వేయకూడదనే చెప్పాము. ఫారెస్టు లాండును డీఫారెస్టు చేయాలని కొంత మంది సభ్యులు చెప్పారు. ఫారెస్టులాండు డీఫారెస్టు చేసి సేద్యానికి ఇవ్వాలని అన్నారు. అది సాధ్యము కాదు. కొన్ని చోట్ల-ఇళ్ళ స్థలాలు కావలసిన చోట ఇచ్చేదానికి అవకాశం ఉంది ఫారెస్టులేకుండా ఉండి సేద్యము చేసుకునేదానికి అవకాశం ఉంటె ఇవ్వవచ్చు. 1964 సంవత్సరం పూర్వం నుంచి ఆ భూమిని సేద్యం చేసుకుంటూ ఉంటే వారికి పట్టాలు ఇవ్వాలని ఉంది. 60 వేల ఎకరాలకు పైగా పట్టాలు ఇవ్వడం జరిగింది. జనరల్‌గా ఫారెస్టును డీఫారెస్టు చేసి సేద్యానికి ఇవ్వాలని లేదు. ఎక్కడైనా ప్రత్యేకమైన కేసు ఉంటే క్యాబినెట్ డెసిషను తీసుకోవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని శ్రీ
1-20 p. m. విజయశిఖామణిగారు అన్నారు. క్రొత్త ఏర్పాట్లు చేయమని విజయ శిఖామణిగారు చెప్పారు. మనము డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ప్రాసెస్ పూర్తిచేసుకొన్న తర్వాత అప్పుడు దానిని మాట్లాడుదాము. తొందర పడవద్దు.

నేను చాలా విషయాలకు జవాబు యిచ్చినాని అనుకుంటాను. మన మీద చాలా పెద్ద బాధ్యత ఉంది. చాలా మంది గౌరవ సభ్యులు ఒక మాట చెప్పారు అందరిలో యునానిమస్ ఒపీనియన్ ఉంది, పన్నులు వసూలు చేయద్దు బకాయిలు వసూలు చేయవద్దు అది కట్టండి ఇది కట్టండి అంటే ఎక్కడ నుండి కడతాము? అంటే ఎక్కడయితే రైతులకు యిబ్బంది ఉందో అక్కడ వసూలు చేయము, ఎక్కడయితే పంటలు వున్నాయో అక్కడ పన్నులు వసూలు చేయాలి అక్కడ యిస్తేనే మనప్లాను జరుగుతుంది. అందుచేత మాతో సహకరించండి. ఎందుచేత నంటే పలుకుబడి తగ్గేమాట. పన్నులు యివ్వండి అంటే పలుకుబడి పోతుంది. పన్నులు యివ్వకండి అంటే పలుకుబడి హెచ్చుతుంది. ప్రజలు వారి యిబ్బందులు చెప్పాలి కనుక వారు చెప్పి ఉండవచ్చు. మన ఫైనాన్సియల్ పొజిషన్ బాగుచేసుకోవాలి. మనము గత 2 సంవత్సరముల నుంచి పన్నులు బాగా వసూలు చేయడమువల్లనే, మన ఆర్థిక పరిస్థితి బాగు చేసుకోవడం వల్లనే కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడ కుండా యీ సంవత్సరం మనము 10 కోట్ల రూపాయలు వెల్‌ఫేర్ యాక్టివిటీస్‌కు

ఖర్చు పెట్టాము. ఇంకా యేదో ఖర్చు పెట్టాము అంటే మన దగ్గర ఉండడము వల్లనే కేంద్రప్రభుత్వము వారు ఒక రూపాయి కూడా యివ్వరు మనకు డబ్బు మన రాష్ట్రంలో వెల్ ఫేరు యాక్టివిటీసు బాగాచేసుకోవడానికి, వివిధ కార్యక్రమాలు అన్నీచేసుకోవడానికి పనికి వస్తుంది. మనరాష్ట్రాన్ని ఒక మంచి దశకు తీసుకు రావాలనే మంచి ధ్యేయంతో ప్రభుత్వం ముందుకు వస్తుంది. ఈ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని చురుకుగా జరిగేటట్లుచూడాలి. ఇప్పుడు మన శ్రీకృష్ణ గారు బోనసు గురించి చెప్పారు ఈ బోనసును నేను యిండస్ట్రీసు మినిస్టరుగా ఉన్నప్పుడు డిక్లేర్ చేసాను. నష్టము వచ్చినటువంటి ఇండస్ట్రీసుకు బోనసు యివ్వడం ఎక్కడ న్యాయము. ఎట్లాన్యాయము? ప్రొడక్షన్ బాగా ఉండి దానివల్ల లాభం పొంది బోనసు తీసుకోండి. అందువల్ల యీకార్యక్రమము యీ వేళ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అంటే After careful reconsideration only Prime Minister has taken this decision. ఎందుచేతనంటే కార్మికులు మీద దీనిని ఎక్స్ప్లాయిట్ చేయాలనే చూస్తున్నారు. బాగా ప్రొడక్షన్ చేసి నాలుగున్నర రూపాయలు కాదు 10 రూపాయలు వచ్చి నటువంటి ప్రాఫిట్ లో షేర్ తీసుకోండి, యిబ్బంది లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ —నేను చెబుతున్నాను వినండి. నిజం చెప్పాలి కదా. నిన్న పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు కూడా బోనస్ అనేది ఈ రకంగా యెందుకు పెట్టారంటే ప్రాఫిట్స్ సరిగా తెలియపరచకుండా బాలన్ షీట్స్ యేవీ సరి అయినవి కావు కాబట్టి దగా బాలెన్స్ షీట్స్ ఈ రకంగా పెట్టారు.

శ్రీ జె వెంగళరావు:—అది చాలా కొద్దిమందికి వర్తిస్తుంది. ఇప్పుడు ఇది పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీసుకు ఎట్లా వర్తిస్తుంది ? పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీ బోగస్ బాలన్స్ షీట్ పెట్టలేదు కదా.

శ్రీ వి. శ్రీకృష్ణ —దీని ఒక్కటికే కాదు, మొత్తం అన్నిటికి.... ...

శ్రీ జె వెంగళరావు·—ప్రయివేటు వాడు బోగస్ బాలన్స్ షీటు పెట్టవచ్చు పబ్లిక్ సెక్టార్ వాడు ఎట్లా పెడతాడు. సింగరేణి కోల్ ఎక్కడ పెడుతుంది. ఆల్విన్ మెటల్ వర్క్స్ ఎక్కడ పెడుతుంది? పెట్టలేదే.

శ్రీ వి. శ్రీకృష్ణ:—డిస్క్రిమినేషన్ చూపించారు.

శ్రీ జె. వెంగళరావు:—డిస్క్రిమినేషన్ చూపించలేదు. ప్రైమినిష్టరు గారు దీనిమీద ఒక నిర్ణయం తీసుకున్నారు దీని మీద ఎవరైన సత్యాగ్రహము చేస్తే జైలులో ఎందుకు పెట్టాలి? కమ్యూనిష్టు పార్టీకి ఒక రూలు. కాంగ్రెస్ పార్టీకి ఒక రూలు ఉండదు. ఎవరు చేసినా ఒకటే రూలు. అందువల్ల ఎమర్జన్సీలో ఇటువంటి సత్యాగ్రహాలు అలా చేయకూడదనే ఈ కార్యక్రమం ఉద్దేశం. మా కాంగ్రెసు వాళ్లు సత్యాగ్రహం చేస్తే జేలులో వేస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ.—ప్రయివేటు _ సెక్టార్ కు పబ్లిక్ సెక్టార్ కు ఇట్లాంటి తేడా యెందుకు చూపించాలి?

శ్రీ జె. వెంగళరావు :—అది పార్లమెంటులో మాట్లాడుదాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—రెంటికి తేడా లేదంటే ఎట్లా?

శ్రీ జె. వెంగళరావు :—దొంగ బాలన్స్ షీట్ అంటే ప్రయివేటు సెక్టర్ వాడు దొంగ బాలన్స్ షీట్ ఎక్కడ వేస్తాడనీ అడుగుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—పబ్లిక్ సెక్టార్‌కు ప్రయివేటు సెక్టార్ వాడికి తేడా కమ్యూనిష్టులకు కాంగ్రెసుకు తేడా చూస్తాం అన్నట్లుగా అంత మాట మీరు ముఖ్యమంత్రిగా మాట్లాడితే ప్రయివేటు సెక్టారుకు, పబ్లికు సెకారుకు తేడా...

శ్రీ జె. వెంగళరావు :— నేను ఆ మాట అనలేదు బాలన్స్‌షీట్ గురించి అన్నాను గాని, మిగతా తేడా గురించి అనలేదు. మీరు వేరే అర్థం చేసుకున్నారు. అందువల్ల యీ ఎమర్జన్సీలో మనము కూడా కాస్త సేక్రిఫైస్ చేసి ప్రొడెక్షన్ బాగా పెంచి ఈ యిన్‌డిసిప్లైన్ తీసివేసి బాగా ప్రొడక్షన్ పెరుగుతోంది, అన్ని రంగాలలో అభివృద్ధి ఉంటుంది అనే మాట నేను మనవి చేస్తున్నాను. మీరందరూ మాట్లాడినదానికి అన్నిటికి జవాబు చెప్పినాను అనుకుంటున్నాను. చిన్న చిన్న విషయాలే కాకుండా మీ అందరితో కూడా విశాల దృష్టితో ఆలోచించి యీ ఎమర్జన్సీ వల్ల ఎక్కడా దుర్వినియోగం చేయడం లేదు. ఎవరిని బాధ పెట్టడం లేదు. ఈ ఎమర్జన్సీ వల్ల లాభం పొందాలి. అన్ని రంగాలలో క్రమశిక్షణ బాగా పెరగాలి ఉత్పత్తిని బాగా పెంచాలి. దీని వల్ల పేదవాళ్ళు బాగా లాభం పొందేటట్లు మీరందరూ కూడా ప్రభుత్వంతో సహకరించాలని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :— కంపల్‌సరీ రిటైర్‌మెంట్స్ విషయం చెప్పారు ముందు ఆఫీసర్స్ క్లియరన్స్ అయిన తర్వాత చేస్తామని అన్నారు. బాగానే వుంది. ముఖ్యమంత్రిగారు కొంచెం వినాలి—కంపల్‌సరీ రిటైర్‌మెంటు విషయములో మీరు ఒక ప్రొసీజర్ అడాప్ట్ చేశామని లేక రివ్యూ కూడా చేస్తామని చెప్పారు. బాగానే ఉంది. నేను ఒకటి మాత్రం జనరల్ విషయం చెబుతున్నాను గైడ్ లైన్స్ ఉన్నాయా? లేవా అనే ఒక విషయం అడిగాను. ఎందుచేత అడిగానంటే ఫారెస్టు డిపార్టుమెంటులో 400, 500 రిటైర్‌మెంట్స్ ఉన్నాయి. 1800 ఒకొక్క డిపార్టుమెంటులో రిటైర్ అయిఉండి, ఎక్సైజ్, రెవిన్యూ డిపార్టుమెంట్సు. మాట్లాడితే లంచం తీసుకునేటువంటి రిజిస్ట్రారు ఆఫీసులో రిటైరుమెంట్స్ ఉండవు ఇటువంటి డిపార్టుమెంట్స్ వూరికే ఎందుపోయినాయి నలుగురు, ముగ్గురు గైడు లైన్సు లేవు అనేదానికి అవి మాకు ఆధారము అది ఒకటి చాలు మాకు.

శ్రీ జె. వెంగళరావు — గైడు లైన్స్ యిచ్చాము కాని, పబ్లికు యింట్రెస్టులో అది చెప్పడానికి వీలుకాదు ఇప్పుడు గైడు లైన్స్ యివ్వడం జరిగింది. గైడు లైన్స్ ప్రకారం వెళ్ళారు. కొంతమంది ఎక్కడికి పోతారు? ప్రతి ఆరు మాసాలకు రెవ్యూ జరుగుతూనే వుంటుంది ఎక్కడ తప్పుకొన్నారో చెప్పండి యీసారి పోతారు.

Sri Syed Hasan.—If injustice has been done in weeding out, what is the remedy: The hon. Chief Minister may answer that point.

Sri J Vengal Rao:—I already said: If there is any injustice done, let them apply to me and I will personally review the case.

Mr Speaker :—Now I put the ammendments to vote The question is,

Add the following at the end—

ఆహార పంపిణీ విధానం సక్రమ, సమగ్ర రూపంలో ప్రవేశపెట్టవలసిన అవసరాన్ని, జీవితావసర వస్తువుల టోకు వ్యాపారం ప్రభుత్వమే నిర్వహించ వలసిన అవసరాన్ని.

Add the following at the end—

రైతులు పండించే వస్తువుల ధరలు పడిపోవటం, రైతాంగం ఇతర ప్రజలు వాడే పారిశ్రామిక ఉత్పత్తి వస్తువుల ధరలు తగ్గకపోగా పెరగటం విషయం.

Add the following at the end—

చక్కెర, జౌళి తదితర వినిమయ వస్తువుల పరిశ్రమలు జాతీయం చేసే ప్రస్తావన లేకపోవటం.

Add the following at the end—

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు నిర్ణయించటంలో సలహా సంఘ ఏకగ్రీవ సిఫారసు అంగీకరించకపోవటం

Add the following at the end —

భూగరిష్టపరిమితి చట్టాన్ని అమలుపరచటంలో ప్రజాప్రతినిధులతో గూడిన చట్టబద్ధ సంఘాల నియామకం గురించి.

Add the following at the end—

అవినీతి పరులు, అసమర్థులైన ఉద్యోగులను తొలగించటంలో అనుసరించ వలసిన సూచనలు రూపొందించి సక్రమంగా అమలు చేసే విషయం.

Add the following at the end—

రామగుండం సూపర్ థర్మల్ స్టేషన్ గురించి, కేంద్ర విశ్వవిద్యాలయం నెలకొల్పిన తదుపరి దానికి సమగ్రరూపమిచ్చే విషయం.

Add the following at the end—

కార్మికుల బోనస్ ఆర్డినెన్సును ఉపసంహరించుకోవేందుకు కేంద్రానికి సిఫారసు చేసే విషయం.

The amendments were negatived.

Mr. Speaker :—The question is:

Add the follwing at the end—

Vol. I
No. 5

4th February, 1976
(Wednesday)
15 Magh, 1897, S E

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | 375 |
| Short Notice Questions and Answers | 403 |
| Matters under Rule 341, | |
| re : In adequate godown facilities at Miryalguda and Huzurnagar areas | 405 |
| re : Increase of Power Tariff. | 410 |
| Papers laid on the Table : | |
| (i) Notification issued with G O Ms No 65, Finance and Planning (Planning Wing) . (Plg. V) Dept. dated 3-5-1975 | 416 |
| (ii) Amendments to A. P. Land Reforms (Ceiling on Agricultural Holdings) Rules, 1974 issued with G.O Ms No 459, Rev dated 2-4-1975. | 416 |
| (iii) Notifications issued in following G Os under Section 9 (1) of the A.P Motor Vehicles Act, 1963 | 416 |
| 1, G O. Rt No 1834, Home (Tr II), Dept dated 13-7-75. | |
| 2. G. O Ms No. 1039, Home (Tr. II) Dept dated 22-7-75 | |
| 3. G. O. Rt. No. 1950, Home (Tr II) Dept dated 25-7-75. | |

[ Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD
1977